ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

16-7-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 167 పేజీలు: 10+4 వెల: 6.50


నేపాల్ ప్రధానిగా నాలుగోసారి కెపి శర్మ ఓలి ప్రమాణం 5లో

మళ్లీ మరుగుతున్న 'కావేరి': నేడు అఖిలపక్షం

# కబ్జా భూములు ఇక స్వాధీనం

## ఆ స్థలాలను సొంతదారులకు ఇప్పిస్తాం

## భూములు, సహజవనరుల దోపిడిపై శ్వేతపత్రం విడుదలచేసిన సిఎం చంద్రబాబు

## భూమిహక్కు సర్వేను రద్దుచేశాం

## గుజరాత్ తరహాలో లాండ్ గ్రాబింగ్ చట్టం తెస్తాం: ముఖ్యమంత్రి



సోమవారం భూములు,సహజవనరుల దోపిడిపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ, జులై15, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాన్ని దోపిడి చేసిన పెత్తందారుల పనిపడతామని సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు.గత ఐదేళ్లలో అవకాశం ఉన్నంతవరకు సహజవనరులను దోచుకుని తిన్నారన్నారు. చెరువులు, స్మశానాలు ఏవీ వదిలిపెట్టలేదన్నారు.రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన ఏ ఒక్కరిని వదిలిపెట్టమన్నారు. మేము అధికారంలోకి వచ్చేనాటికి రాష్ట్రం దుస్థితి ఎలా ఉందో తెలియడానికే శ్వేత పత్రాలను విడుదల చేస్తున్నామన్నారు.జరిగిన అంశాలను జనంలోకి తీసుకుని వెళ్తున్నాం,వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని దొంగలపైన, అక్రమార్కులపైన చర్యలుంటాయన్నారు.ఏ ఒక్కరిని వదిలిపెట్టమన్నారు.తప్పు చేసిన వారిపై కఠిన చర్యలుటాయని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేసారు.అడవులను కూడా గత ప్రభుత్వం ధ్వంసం చేసిందని అన్నారు. భూముల పరిరక్షణ కోసం గుజరాత్ గ్రాబింగ్ చట్టం-2020 తరహా ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్‌ను అమలులోకి తీసుకుని వస్తామన్నారు.

గత ప్రభుత్వంలో సహజవనరుల దోపిడీపై సచివాలయంలో చంద్రబాబు శ్వేతపత్రం విడుదల చేశారు. గనులు, ఇసుక, కొండలు, ఇతర అంశాల్లో గత అయిదేళ్లలో చోటుచేసుకున్న పరిస్థితులను ఆయన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.గత ప్రభుత్వంలో జరిగిన వినాశనం గురించి చెప్పాలంటే ఉద్వేగం ఆగడం లేదన్నారు. భూములు, ఖనిజాలు, అటవీ సంపదను దోచేశారని విమర్శించారు. 'కొత్త విధానం ఏర్పాటు చేసుకొని మరీ దోపిడీ చేశారు. విశాఖ, ఒంగోలు, చిత్తూరులో భూకబ్జాలకు పాల్పడ్డారు. ఇళ్ల నిర్మాణం పేరుతో దందాచేశారు. 23 పార్టీ >>2


డాక్టర్ కేఎల్‌రావు విగ్రహానికి నివాళులర్పిస్తున్న రామానాయుడు

## నదుల అనుసంధానానికి ఆద్యుడు కెఎల్ రావు

### 120వ జయంతి సభలో మంత్రి నిమ్మల

**విజయవాడ, జులై15,ప్రభాతవార్తప్రతినిధి:** నదుల అనుసంధానం ద్వారా దేశాన్ని సశ్యశ్యామలం చేయ వచ్చని చెప్పిన మహానీయుడు డాక్టర్ కెఎల్‌రావు అని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు శ్లాఘించారు. ఆయన మన తెలుగువారు కావడం గర్వకారణమన్నారు. విజయవాడలో కెఎల్‌రావు 120వ జయంతిని జలవనరులశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి నిమ్మల రామానాయుడు పూలదండను వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ నిమ్మల మాట్లాడుతూ కెఎల్‌రావు స్ఫూర్తితో రాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టులన్నింటిని వేగవంతంగా పూర్తి చేస్తామన్నారు. ఉమ్మడి ఎపికి మంచినీరు, సాగు >>2

## కోడి కత్తి కేసు: శ్రీనివాసరావు బెయిలు రద్దుకు సుప్రీం తిరస్కృతి

**విజయవాడ,జులై15,ప్రభాతవార్తప్రతినిధి:** కోడికత్తి కేసులో నిందితుడు శ్రీనివాసరావు బెయిల్ రద్దు చేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఎపి హైకోర్టు మంజూరు చేసిన బెయిల్ ఉత్తర్వులపై జోక్యానికి అత్యున్నత న్యాయస్థానం అంగీకరించలేదు. 2019 ఎన్నికలకు ముందు విశాఖ విమానాశ్రయంలో అప్పటి ప్రతిపక్ష నేత జగన్‌పై శ్రీనివాసరావు కోడికత్తితో దాడి చేశాడు. ఈ కేసును దర్యాప్తు చేసిన ఎన్ఐఎ నిందితుడిని అరెస్ట్ చేసింది. సుమారు ఐదేళ్లు జైల్లో ఉన్న శ్రీనివాసరావుకు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. దీన్ని రద్దు చేయాలంటూ ఎన్ఐఎ సుప్రీంకోర్టు ఆశ్రయించింది. దీనిపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు ధర్మాసనం బెయిల్ రద్దుకు నిరాకరించింది.

## ఇసుక అక్రమ తవ్వకాలపై సుప్రీం విచారణ

### ఆగస్టు 2కు వాయిదా

**విజయవాడ, జూన్15,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఇసుక అక్రమ తవ్వకాల వ్యవహారంపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. అక్రమ తవ్వకాల వ్యవహారంపై రాష్ట్ర అఫిడవిట్ దాఖలు చేసింది. మరిన్ని వివరాలు కోర్టు ముందుంచేందుకు కొంత సమయం కోరింది. గతంలో అధికారులు దాఖలు చేసిన నివేదికలపై అనుమానాలున్నాయని పేర్కొంది. వాస్తవాలు దాఖలు చేయలేదంటూ మీడియాలోనూ కథనాలు వచ్చాయని గుర్తుచేసింది. నివేదికలన్నీ పున:పరిశీలించి ఆధారాలతో వివరాలు సేకరిస్తామని తెలిపింది. పూర్తి వివరాలను కోర్టు ముందుంచుతామని ప్రభుత్వం తరపు న్యాయవాదులు చెప్పారు. మరోవైపు పూర్తిస్థాయి నివేదిక సమర్పణకు తమకూ సమయం కావాలని కేంద్రం కోరింది. 6వారాల సమయం కావాలని కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ తెలిపింది. >>2

## ప్రధాని మోడీతో హేమంత్‌సోరెన్ భేటీ

**న్యూఢిల్లీ, జులై 15:** జైలు నుంచి విడుదయ్యాక జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ సోమవారం ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీని తొలిసారి కలిశారు. సిఎం పదవి చేపట్టాక ప్రధానితో జరిగిన తొలి సమావేశం ఇది. ఈ యేడాది చివర్లో జార్ఖండ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా మోడీని కలవడం చర్చనీయాంశం అయింది. అయితే మోడీతో సమావేశానికి సంబంధించిన ఫొటోలను సోరెన్ ఎక్స్‌లో షేర్ చేస్తూ మర్యాదపూర్వక భేటీ అని తెలిపారు. ఎఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీని కూడా సోరెన్ కలిశారు. భూ కుంభకోణం కేసులో మనీలాండరింగ్ ఆరోపణలతో సోరెన్‌ను ఇడి అరెస్ట్ చేయగా జూన్ 29న జార్ఖండ్ హైకోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. అరెస్ట్ అయినప్పటి నుంచి ఆయన బిర్సా ముండా జైల్లో ఉన్నారు. ఈ కేసులో బెయిల్ కోసం సోరెన్ పలు న్యాయ స్థానాలను ఆశ్రయించారు. >>2

## కూటమి ఘనవిజయంలో జనసేన గెలుపే వెన్నెముక

- ప్రజలిచ్చిన విజయాన్ని దుర్వినియోగం చేయొద్దు
- అధికారిక కార్యక్రమాల్లో కుటుంబ సభ్యులను దూరంగా ఉంచండి
- వారంలో ఒక రోజు పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, కేంద్ర కార్యాలయంలో వినతులు స్వీకరించాలి
- జనసేన ప్రజాప్రతినిధుల ఆత్మీయ సత్కారంలో అధ్యక్షుడు, డిప్యూటీ సిఎం పవన్


సోమవారం జనసేన పార్టీ కార్యాలయంలో డిప్యూటీ సిఎం పవన్‌ను సత్కరించిన పార్టీ ప్రజాప్రతినిధులు

**అమరావతి, జులై 15, ప్రభాతవార్త ప్రతినిధి:** భారతదేశ రాజకీయ చరిత్రలో 'జనసేన'సాధించిన విజయం, రాజకీయ నిపుణులకు, రాజనీతి శాస్త్ర విభాగంలో ఒక కేస్ స్టడీ అయ్యిందని జనసేన పార్టీ అధ్యక్షుడు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ అన్నారు. జాతీయస్థాయిలో తాను ఎక్కడికి వెళ్లినా నన్ను అమితితంగా గౌరవించటానికి జనసేన విజయం ఎంతోదోహదపడిందని అన్నారు. ఇటీవల ముఖేష్ అంబానీ కుమారుడి వివాహానికి వెళ్లిన సమయంలోనూ అక్కడి అతిథులు జనసేన 100 శాతం స్ట్రయిక్ రేట్ విజయాన్ని ప్రస్తావిస్తూ ఇది ఎలా సాధ్యమని అడగటం గొప్పగా అన్పించిందని పవన్ పేర్కొన్నారు. ప్రజలు ఇచ్చిన ఈ విజయం ఓ గురుతర బాధ్యత అని మరువద్దని పేర్కొన్నారు. సోమవారం జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన పార్టీ తరపున ఎన్నికయిన లోక్‌సభ సభ్యులకు, శాసన సభ, శాసన మండలి సభ్యులకు పార్టీ అధ్యక్షుడు పవన్ ఆత్మీయ సత్కారం చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ సిఎం పవన్ మాట్లాడారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్ కోసం జనసేన పార్టీ సీట్లను పరిమితం చేసుకుని ఎన్నికల బరిలో దిగినపుడు చాలా మంది చాలా రకాలుగా మాట్లాడారని అన్నారు. మనంతీసుకున్న 21సీట్లు 175లో తక్కువే కావచ్చుని, కానీకూటమి 164 చోట్ల విజయ దుందుభి మోగించటంలో ఆ 21 సీట్లే వెన్నెముక అయ్యాయని అన్నారు. క్షేత్ర >>2

## రాష్ట్ర ఆర్థిక శక్తిని మరింతగా పెంచాలి

### గత ప్రభుత్వ విధానాలతో ఐదేళ్లు నరకం

### విధ్వంసకర పాలన ఓ పీడకల: సిఎం చంద్రబాబు

**విజయవాడ, జులై15,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాన్ని ఆర్థికంగా పరిపుష్టంగా చేసుకోవడం తక్షణ బాధ్యతగా పరిశ్రమిద్దామని సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు. సిఎం చంద్రబాబు అధికారం చేపట్టిన దగ్గర నుంచి వివిధ అభివృద్ధి పనులపై దాదాపు ప్రతి రోజు సంబంధిత అధికార యంత్రాంగంతో సమీక్షిస్తున్నారు.మూడు నుంచి నాలుగుశాఖలపై ఆయన కీలకంగా సమీక్షలు నిర్వహిస్తున్నారు.ఒక్కో సమీక్షా సమావేశాన్ని ఆయన సుమారు గంటపాటు నిర్వహిస్తున్నారు యందు ఆయా శాఖల పని తీరు తెలుసుకుని,ఆ తరువాత తాను మార్గదర్శనం చేస్తున్నారు.మొత్తం ఏడు శాఖలపై ఆయన శ్వేత పత్రాలు విడుదల చేస్తానని ప్రకటించారు. పోలవరం, అమరావతి, ఇంధనశాఖలపై ఆయన శ్వేతపత్రాలు ప్రకటించారు. మరో నాలుగు శ్వేత పత్రాలు ప్రకటించాల్సి ఉంది. అందుకే ఆయన రెవెన్యూ, ఆర్థిక శాఖ,ఆబ్కారీ,భూహక్కుల చట్టం,ఇతరంశాలపై సమీక్షలు కొనసాగిస్తున్నారు.రహదారి వ్యవస్థపై దృష్టి పెట్టారు.సోమవారం ఆయన గత ప్రభుత్వహయంలో జరిగిన భూదందాలు, ఇతర అంశాలపై శ్వేత పత్రం విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆయన గత ప్రభుత్వ విధానాలను తప్పుపడుతున్నారు. ప్రజలు గత ప్రభుత్వ విధానాలతో అయిదేళ్ల పాటు నరకం అనుభవించారు. అనేక ఇబ్బందులు పడ్డారు. దాదాపు విధ్వంసకర పాలన గత ప్రభుత్వం సాగించింది, మనం చేపట్టిన అభివృద్ధిని ఉద్దేశపూర్వకంగా రాక్షసత్వంతో నిర్వీర్యం చేసారు.ప్రజారాజధాని అమరావతిని శిథిలం చేసేందుకు ప్రయత్నించారు. పోలవరాన్ని ఒక్క అడుగుకు మందుకు నడపలేదు. ప్రాజెక్ట్ నిర్మాణంపై ఒక అనిశ్చితితో కూడిన వాతావరణం సృష్టించారు.వాళ్ళ చేతగాని తనాన్ని మన ప్రభుత్వంపై వేసి తప్పించుకోవాలని ప్రయత్నించారు. ఇప్పుడు మనం రాజధానిని నిర్మించుకోవాలి. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేయాలన్నారు. అన్నింటికన్న ముఖ్యం విధ్వంసమైన రాష్ట్రాన్ని మళ్లీ దారిలో పెట్టాలి. ప్రజలు మనల్ని నమ్మి మంచి ఎమ్మెల్యేలను ఎనుకున్నారు.వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాలన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రావాలన్నారు.యువతకు ఉద్యోగాలు రావాలన్నారు. బడుగులకు న్యాయం చేయాలన్నా పుర, నగరపాలక సంస్థల కమిషనర్లతో పాటు ప్రజారోగ్యం, పట్టణ ప్రణాళికా >>2

## ఉద్యోగుల నగదురహిత వైద్యానికి రూ. 5లక్షల సీలింగ్‌కు అడ్డంకులెందుకు?

### ఇహెచ్‌ఎఫ్‌లో ప్రముఖ ఆస్పత్రులు చేర్చండి!

**తిరుమల,జులై 15ప్రభాతవార్తప్రతినిధి:** దాదాపు 7వేలమందివరకు శాశ్వత ఉద్యోగులు వివిధ విభాగాల్లో, వివిధ హోదాల్లో సేవలందిస్తున్నారు. రోజువారీగా 1.30లక్షల మంది వరకు వస్తున్న భక్తులకు సకల సౌకర్యాలు కల్పించి, సంతృప్తికర సేవలందిస్తున్న ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానమ్‌లో ఉద్యోగులు ఏదేని అనారోగ్యం బారిన పడితే నగదు రహిత వైద్యసేవలందడం గగనంగా మారిందని ఉద్యోగ సంఘాలనేతలు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికే వయసుమీరిన ఉద్యోగులు, పలురకాలుగా అనారోగ్యంతో బాధపడుతున్న వాళ్ళు చిన్నచిన్న జబ్బులు బారిన పడితే వారికి తిరుపతిలోని కేంద్రీయ ఆస్పత్రి, స్విమ్స్,బర్డ్ ఆస్పత్రుల్లో వైద్యం అందుతుంది. ఆపై ఏదేని తీవ్రమైన వ్యాధుల బారినపడితే ఈ ఆస్పత్రుల్లో మెరుగైన నాణ్యమైన వైద్యం అందకపోగా తెలుగురాష్ట్రాల్లోని కార్పొరేటర్ ఆస్పత్రులు, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల్లోని కార్పొరేట్ ప్రముఖ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకోవాలంటే ఉద్యోగులు సొంత డబ్బులు వెచ్చించుకోవాల్సిన పరిస్థితి వస్తోందని చెబుతున్నారు. పైగా ప్రస్తుతం టిటిడిలో నగదు రహిత వైద్యసేవలకోసం 3లక్షల రూపాయలు మాత్రమే పరిమితం ఉన్న సీలింగ్‌ను 5లక్షల రూపాయల వరకు పెంచాలని ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ విజ్ఞప్తి చేస్తోంది. ఇహెచ్ఎప్‌లో ఉన్న ఆస్పత్రుల సంఖ్యను పెంచాలని, నగదు రహిత వైద్యసేవలకు తిరుపతిలోని అమర ఆస్పత్రి, అంకుర, డిబిఆర్, మదర్ ఆస్పత్రి, సంకల్ప, రష్, కెఆర్ ,రమాదేవి తదితక ఆస్పత్రులను ఇహెచ్‌ఎఫ్‌లోకి అందుబాటులోకితీసుకురావాలని ఉద్యోగులు కోరుతున్నారు. అంతేగాక స్విమ్స్,బర్డ్ ఆస్పత్రుల్లో నగదు రహిత వైద్యసేవలనుండి మినహాయించి గతంలోలాగా ఉచిత వైద్యసేవంలదించాలని విజ్ఞప్తిచేస్తున్నారు. ఇప్పటికే టిటిడి నూతన ఇఒగా వచ్చి ,తిరుమల తిరుపతి దేవస్థానమ్‌లో పట్టుసాధించుకుంటున్న శ్యామలరావు ఉద్యోగుల సంక్షేమంపై దృష్టిపెటాలని ఇటీవల ఉద్యోగుల సంఘాలనాయకులు కలసి విజ్ఞప్తిచేశారు. శాశ్వత ఉద్యోగులతోబాటు మరో 12వేలమంది వరకు ఔట్‌సోర్సింగ్,సొసైటీ క్రింద సేవలందిస్తున్న ఉద్యోగులకు వైద్యసేవలను స్విమ్స్,బర్డ్‌లో నగదు రహితంగా అందించాలని కూడా తెరపైకి తీసుకువస్తున్నారు.

లక్షలమంది భక్తుల సంఖ్యకు తగ్గట్లు అంకిత భావంతో, సేవాభావ సేవలందిస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానంలో ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యతనివ్వడం లేదని ఆవేదన వెలిబుస్తున్నారు. సుమారు 10వేలమంది వరకు శాశ్వత ఉద్యోగులు ఎవరైనా అనారోగ్యంబారిన పడితే మెరుగైన వైద్యంకోసం అత్యాధునిక వైద్య చికిత్సలకు తిరుపతి స్విమ్స్ ఆస్పత్రితోబాటు బర్డ్ ఆస్పత్రి, ఇంకా బెంగుళూరు. హైదరాబాద్, చెన్నై నగరాల్లో కార్పొరేట్ ఆస్పత్రులను రెఫరెల్ ఆస్పత్రులుగా గుర్తించారన్నారు.

## క్వారీలో ఘోర ప్రమాదం

### ముగ్గురు కార్మికుల మృతి

**కంచికచర్ల, జులై 15, ప్రభాతవార్త:** కంచికచర్ల మండలం పరిటాల సమీపంలోని దొనబండ కొండల్లోని క్రషర్ క్వారీలో సోమవారం ఉదయం పెను ప్రమాదం సంభవించింది. దోనబండ కొండపై క్వారీలో బండరాళ్లకు డ్రిల్లింగ్ చేస్తుండగా పెద్ద మొత్తంలో బండరాళ్లు జారీ పడటంతో, ముగ్గురు క్వారీ కార్మికులు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. ప్రోయిక్లెన్లు, పెద్ద పెద్ద మిషన్ల సహాయంతో బండరాళ్లను తొలగించి మృతదేహాలను వెలికి తీసే పనిలో క్వారీ యాజమాన్యం పోలీసులు అధికారులు నిమగ్నమయ్యారు. పొట్ట చేత పట్టుకొని వేరే రాష్ట్రాల నుంచి బతుకుతెరువు కోసం వచ్చిన కార్మికుల బతుకులు కొండల్లోని క్వారీ బండరాళ్లకింద ఛిద్రమయ్యాయి. అత్యతం విషాదకర ఈ దుర్ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. కంచికచర్ల మండలం పరిటాల సమీపంలో దొనబండ పవన్ క్రషర్‌కి చెందిన క్వారీలో బ్లాస్టింగ్ పూర్తయింది. బ్లాస్టింగ్ అనంతరం ఏర్పడిన పెద్ద బండల స్లాబులను చిన్నవిగా బ్లాస్ట్ చేసేందుకు సోమవారం క్వారీకి చేరుకున్న నలుగురు కార్మికుల హోల్స్ పెడుతున్నారు. జి కొండూరు >>2

## గురుకులంలో గుబులు

### అర్ధరాత్రి విద్యార్థుల ఆర్తనాదాలు

### కలుషిత ఆహారంతో 136 మంది పిల్లలకు అస్వస్థత

### ఐదుగురి పరిస్థితి విషమం; అధికారులు, డాక్టర్ల నిర్లక్ష్యం

### గురుకుల ప్రిన్సిపాల్, వార్డెన్‌పై కలెక్టర్ వేటు


నాయుడుపేట గురుకుల పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్వర్

**నాయుడుపేట, జులై 15 ప్రభాతవార్త:** సూళ్లూరుపేట నియోజకవర్గం పరిధిలోని గురుకులాలు తరచూ వివాదాలకు కేంద్ర బిందువుగా మారుతున్నాయి. నిత్యం ఏదో ఒక సమస్యతో నాయుడుపేటలోని బాలుర గురుకులం వార్తల్లోకెక్కుతోంది. వివరాల్లోకి వెళితే.. నాయుడుపేట పట్టణం ఎల్ఎసాగరంలోని డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో ఆదివారం అర్ధరాత్రి పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురై అరుపులు కేకలతో అలమటించిన ఘటన సంచలనం రేకెత్తించింది. ఆదివారం రాత్రి 90 మందికిపైగా అస్వస్థతకు గురికాగా, ప్రస్తుతం ఆ సంఖ్య 136కి చేరుకుంది. వీరిలో ఐదుగురు పరిస్థితి విషమంగా మారింది. తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీహరి హుటాహుటిన నాయుడుపేట ప్రభుత్వాసుపత్రికి చేరుకుని విద్యార్థులకు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం నెల్లూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

**కలుషిత ఆహారమే కారణం**

నాయుడుపేటలోని గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారం తిని విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. శనివారం రాత్రి తయారు చేసిన పూరీలను ఆదివారం ఉదయం పెట్టడమే కాకుండా, మధ్యాహ్నం వండిన చికెన్ కర్రీ రాత్రి కూడా పెట్టారని విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు సైతం వాపోయారు. దీంతో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్‌అయి రాత్రినుంచి వాంతులు, విరేచనాలు అయ్యాయని తెలిపారు. కొంతమంది విద్యార్థులు మధ్యాహ్నం నుంచి అస్వస్థతకు గురవుతున్నా గురుకులం ప్రిన్సిపాల్ దాదాపీర్‌తో పాటు వార్డెన్ విజయభాస్కర్ విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేయకుండా గోప్యంగా ఉంచారు. కానీ, విద్యార్థుల పరిస్థితివిషమంగా మారడంతో చేసేది లేక నాయుడుపేట లోని అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులకు సమాచారం అందించి గురుకులంలోనే >>2



సోమవారం సిఎం చంద్రబాబుతో పారిశ్రామికవేత్త జిందాల్ భేటీ అయిన దృశ్యం

# సిఎం చంద్రబాబుతో జిందాల్ భేటీ

విజయవాడ,జులై15,ప్రభాతవార్తప్రతినిధి: సిఎం నారా చంద్రబాబు నాయుడితో జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ చైర్మన్ సజ్జన్ జిందాల్ సోమవారం భేటీ అయ్యారు.ఈ సందర్భంగా ఏపీలో పారిశ్రామిక రంగ విస్తరణకు ముందుకు వచ్చేందుకు ఆసక్తి చూపే సంస్థలకు ప్రభుత్వం సహకరిస్తుందని జిందాల్‌తో సిఎం చంద్రబాబు తెలిపారు. పెట్టుబడులకు రాష్ట్రంలో మంచి అవకాశాలు ఉన్నాయన్నారు.ఆ దిశగా ప్రతిపాదనలతో వస్తే సహకరిస్తామని వివరించారు. సజ్జన్‌కు అనుసరణగా పలువురు వివిధరంగాలకు చెందిన ప్రముఖులు సిఎం చంద్రబాబును కలుసు కున్నారు.

**నేడు ఢిల్లీకి చంద్రబాబు!**

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంగళవారం ఢిల్లీ వెళ్తున్నారు.ఆయన ఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను కలిసి,రాష్ట్రానికి చెందిన పలు అంశాలపై కీలకంగా చర్చించే అవకాశం ఉందంటున్నారు.ఇటీవలే ఢిల్లీ వెళ్లిన చంద్రబాబు రాష్ట్ర సమస్యలపై ప్రధాని నరేంద్రమోడీ,ఆర్థిక మంత్రినిర్మలా సీతారామన్, హోంమంత్రి అమిత్‌షాను కలుసుకుని పలు అంశాలపై చర్చించారు.తాజాగా ఇవే అంశాలపై సీఎం చంద్రబాబు అమిత్‌షాతో చర్చించే వీలుంది.

# ఆద్యుడు కెఎల్ రావు

>> నీరు అందించిన వ్యక్తి కెఎల్‌రావు అన్నారు.నాగార్జునసాగర్ వంటి అతిపెద్ద ప్రాజెక్ట్‌ను రాతితో కట్టారన్నారు. కెఎల్‌రావు ఆలోచనతో పోలవరం ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు.పోలవరాన్ని వైఎస్సార్సీ నాయకులు నాశనం చేసారన్నారు.కేవలం గత ప్రభుత్వ అలసత్వం కారణంగానే డయాఫ్రంవాల్ నాశనం అయిందన్నారు.జగన్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ఐదేళ్ళలో పూర్తి చేస్తామని చెప్పిందన్నారు.తీరా చూస్తే 20 ఏళ్లు వెనక్కునెట్టిందన్నారు.పోలవరంపై ఇప్పటికే సిఎం చంద్రబాబునాయుడు శ్వేత పత్రం విడుదల చేసారన్నారు.విదేశీ నిపుణులు అక్కడ పరిశీలించారన్నారు. వారు ప్రాథమిక నివేదికను కేంద్ర జలశక్తి సంఘానికి పంపారన్నారు. విదేశీ నిపుణలు సైతం కొత్తగా ఢయాఫ్రమ్‌వాల్ నిర్మించడం మంచిదంటున్నారన్నారు. ప్రాజెక్టుపై సమగ్ర నివేదికను అనుసరించి తదుపరి నిర్మాణాలు జరుగుతాయన్నారు.కెఎల్‌రావు జయంతిని తెలుగుదేశం ప్రభుత్వం గతంలో అధికారికంగా నిర్వహించిందన్నారు. ఆయన జయంతి ఇక మీదట అధికారికంగా జరుగుతుందన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ కెఎల్‌రావు ఉమ్మడి కృష్ణాజిల్లా ముద్దుబిడ్డ అన్నారు.ఆయన విజయవాడ నియోజకవర్గం ఎంపీగా, కేంద్రమంత్రిగా రాష్ట్ర అభివృద్ధికి, ముఖ్యంగా ఇరిగేషన్ రంగంలో ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు.

# కబ్జా భూములు ఇక స్వాధీనం

>> కార్యాలయాల పేరుతో అక్రమాలకు పాల్పడ్డారు. వైఎస్సార్సీ నేతలు, కార్యకర్తలకు అసైన్డ్ భూములు అప్పగించారు. ల్యాండ్ టైటలింగ్ చట్టం పేరుతో భూ దోపిడీకి కుట్రపన్నారు." అని చంద్రబాబు మండిపడ్డారు. విశాఖలోని రామానాయుడు స్టూడియో భూములు కొట్టేసేందుకు విఫలయత్నం చేశారు. వృద్ధాశ్రమానికి ఇచ్చిన హయగ్రీవ ల్యాండ్స్‌ను కూడా కొట్టేశారు. దస్పల్లా భూములను కాజేసి ఇళ్లు కట్టారు. మాజీ ఎంపీ ఎంవీవీ అనేక భూ అక్రమాలకు పాల్పడ్డారు. ఒంగోలులో నకిలీ పత్రాలతో రూ.101 కోట్ల ఆస్తి కాజేసేందుకు యత్నించారు. ఒంగోలు భూ కబ్జాలపై కేసులు నమోదు చేసి విచారణ చేపట్టాం. తిరుపతి, రేణిగుంటలోని మఠం భూములను కొట్టేశారు. తిరుపతి జిల్లాలో భూ అక్రమాలకు లెక్కేలేదు. 22-ఏ పెట్టి భూ అక్రమాలు చేశారు. చిత్తూరులో 782 ఎకరాలు కాజేసేందుకు ప్రయత్నించారు. పుంగనూరులో 982 ఎకరాలను పట్టా చేయించుకున్నారు. పేదవారి అసైన్డ్ భూములను లాక్కున్నారు. హౌసింగ్ కాలనీ ఎక్కడ రావాలో వైఎస్సార్సీ నేతలే నిర్ణయించేవారు. ముందే స్థలం కొనేవారు. అనేక రెట్ల పరిహారం కొట్టేసేవారు. గ్రామాల్లో ఉండే ఖాళీ భూములను ఆక్రమించారు. నివాసయోగ్యం కాని ఆ భూములను ఇళ్లకు కేటాయించారు. అక్రమంగా భవనాలు కట్టేశారు. ప్రశ్నించే వారిపై దాడులు చేశారు. 13,800 ఎకరాలను వైఎస్సార్సీ ప్రభుత్వం ఆ పార్టీ నేతలకు ధారదత్తం చేసింది. వైఎస్సార్సీ నేతలు తక్కువ ధరకు 40 వేల ఎకరాలు కొన్నారు. అధికారులను బెదిరించి భూములకు పట్టాలు తెచ్చుకునేవారు. అని చంద్రబాబు ఆరోపించారు."భూహక్కు పత్రం పేరుతో ప్రచారానికి రూ.13 కోట్లు ఖర్చు చేశారు. భూముల రీసర్వే పేరుతో జగన్ చిత్రం ముద్రించుకున్నారు. ల్యాంగ్ టైటిలింగ్ చట్టం మేరకు ప్రైవేటు వ్యక్తులను నియమించవచ్చు. ఎంతో అహం భావంతో ల్యాండ్ టైటిలింగ్ చట్టం తెచ్చారు. ఆ చట్టం దురుద్ధేశాలను ప్రజలు గ్రహించారు. ఒకసారి భూములను చెక్ చేసుకోవాలని ప్రజలను కోరుతున్నా. భవిష్యత్‌లో భూ కబ్జా చేయాలంటే భయపడేలా చేస్తాం. భూములు, ఆస్తులు కబ్జాకు గురైతే ప్రభుత్వానికి ఫిర్యాదు చేయాలి. గుజరాత్‌లో ఉన్న ల్యాండ్ గ్రాబింగ్ చట్టాన్ని ఇక్కడా తీసుకొస్తాం. తాము భూమి యజమానులమని కబ్జాదారులే నిరూపించుకోవాలి." అని చంద్రబాబు అన్నారు.మైనింగ్ క్వారీ లీజుల్లో అనేక అక్రమాలకు పాల్పడ్డారు. బెదిరింపులు, భారీ జరిమానాలతో అనేక గనులు కొల్లగొట్టారు. ఫస్ట్ కమ్ ఫస్ట్ నిబంధనలకు తూట్లు పొడిచారు. నిబంధనలు ఉల్లంఘించి గనులు తవ్వేశారు. అధికారులను డిప్యుటేషన్ పై తెచ్చుకొని అక్రమాలకు పాల్పడ్డారు.

ఇసుక తవ్వకాల్లో ప్రైవేట్ ఏజెన్సీలను తెచ్చారు. అక్రమంగా భారీ యంత్రాలు వాడారు. తవ్వకాల కోసం నదులు, కాలువలపై రోడ్లు వేశారు. ఇసుక దందాను ప్రశ్నించే వారిపై అట్రాసిటీ కేసులు పెట్టారు. కృష్ణా, గుంటూరు, గోదావరి జిల్లాల్లో భారీ ఇసుక దందాలు జరిగాయి. వైఎస్సార్సీ నేతలకు కప్పం కట్టలేక అనేక మంది ఆత్మహత్యలు చేసుకున్నాలు. ఇసుక దందాలో రూ.9750 కోట్లు కొట్టేశారు. కుప్పంలోనూ వదల్లేదు ఏ ప్రభుత్వంలోనైనా అటవీ, గనులశాఖను సాధారణంగా ఒక వ్యక్తికి ఇవ్వరు. కానీ, వైఎస్సార్సీ హయాంలో మాత్రం ఆరెండు శాఖలను ఒకే వ్యక్తికి అప్పగించారు. తూర్పుగోదావరి జిల్లాలో లేటరైట్ గనులను బలవంతంగా లాక్కున్నారు. ప్రకాశం జిల్లాలో 250 క్వారీలపై దాడులుచేశారు. కుప్పం నియోజకవర్గంలోనే అక్రమంగా గనులుతవ్వేశారు. దౌర్జన్యం, బెదిరింపులు, జరిమానాల పేరుతో గనులను దోపిడీ చేశారు. ఆఖరికి ద్రవిడ యూనివర్సిటీలో అక్రమంగా మైనింగ్ చేశారు.

చిత్తూరు జిల్లాలో టార్గెటెడ్ ఇన్‌స్పెక్షన్ల పేరుతో వేధించారు. గనుల కేటాయింపులో పారదర్శకత తీసుకువస్తామని చంద్రబాబుఅన్నారు. గనుల బాధితులు ముందుకు రావాలి. ప్రభుత్వానికి ఫిర్యాదు చేయాలి. అమరావతి రోడ్డుపై ఉన్న మట్టిని తవ్వుకొని పోయారు. ఎర్రచందనం దొంగ రవాణా కోసం అక్రమాలకు పాల్పడ్డారు. ఎర్రచందనాన్ని అక్రమంగా చైనాకు పంపారు. ఎర్రచందనం టాస్క్‌ఫోర్స్ సిబ్బందిని తగ్గించారు. స్మగ్లర్లను ప్రోత్సహించారు. రుషికొండలో రూ.500 కోట్లతో ప్యాలెస్ కట్టారు. రుషికొండ కట్టడాలు, ప్రజధనాన్ని, దుర్వినియోగం చేయడమే. భీమిలి ఎర్రమట్టి దిబ్బల్ని పూర్తిగా మింగేశారు. ప్రభుత్వ ప్రైవేటు భూముల పరిరక్షణకు ప్రజలంగా కలిసి రావాలి. భూగర్భ ఖనిజ సంపద సమాజహితానికి వినియోగించాలి. అడవులను మింగేసిన అనకొండలను శిక్షిస్తాం అని చంద్రబాబు అన్నారు. విశాఖ రుషికొండ ప్రస్తుత స్థితి తనకు తీవ్ర బాధను కలిగిస్తుందన్నారు.ఈ ప్రాంతాన్ని టూరిజం స్పాట్ చేయాలనుకున్నా,చివరికి దారుణంగా మార్చేసారు. ఇక్కడ ప్యాలెస్‌లు రూ.500కోట్లుపైగా ఖర్చు పెట్టి కట్టారు,వాటిని ఏం చేయాలో పాలుపోనీ పరిస్థితి అన్నారు. రాష్ట్రంలో ఏఒక్కరి భూమి ఎక్కడిపోదు, ఎవ్వరు అక్రమించుకోలేరు.గత ప్రభుత్వంలో భూములు కొల్పోయిన వారంతా ధైర్యంగా ఉండాలన్నారు.వారు తమను జరిగిన అన్యాయం ఫిర్యాదు చేస్తే భూములు తిరిగి ఇప్పిస్తామన్నారు.నన్ను ఎవ్వరు బెదిరించలేరన్నారు.తాను ఎవ్వరికి భయపడనన్నారు. రాష్ట్రమంత్రులు అనగాని సత్యప్రసాద్, కొల్లు రవీంద్ర తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,



సోమవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన హేమంత్ సోరెన్

## హేమంత్‌సోరెన్ భేటీ

>> ఎన్నికల వేళ ప్రచార నిమిత్తం బెయిల్ ఇవ్వాలని సుప్రీంకోర్టును కోరినప్పటికీ ఉపశమనం లభించలేదు. బెయిల్ పిటిషన్‌పై విచారణ జరిపిన జార్ఖండ్ హైకోర్టు జూన్ 13న తీర్పు రిజర్వ్ చేసింది. జూన్ 29న బెయిల్ మంజూరు చేస్తూ జస్టిస్ రొంగొన్ ముఖోపాధ్యాయ తీర్పు ఇచ్చారు. రూ.50వేల చొప్పున రెండుపూచీకత్తులు సమర్పించాలని ఆదేశించారు. ప్రాథమిక ఆధారాలను పరిశీలిస్తే ఆయన ఏనేరానికి పాల్పడలేదు. బెయిల్‌పై ఉన్నప్పుడు నేరంచేసే అవకాశాలు కూడా లేవు. అందుకే ఆయనకు బెయిల్ మంజూరు చేస్తున్నాం అని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. జైలు నుంచి విడుదలైన పక్షం రోజుల్లోనే ఆయన ప్రధాని మోడీని కలవడం చర్చలకు దారి తీసింది. జార్ఖండ్‌లో అసెంబ్లీ ఎన్నికలు షెడ్యూల్‌కి రెండు నెలల ముందే అక్టోబర్‌లో జరిగే అవకాశం ఉంది. హర్యానా, మహారాష్ట్రకు అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరగనున్నాయి. ఈ రెండు రాష్ట్రాల్లో ఎన్నికలకు ముందు ఓటరు జాబితా నవీకరణ, సవరణ ప్రక్రియ ఒకే షెడ్యూల్‌లో కొనసాగుతుండగా, జార్ఖండ్‌లో కూడా అదే షెడ్యూల్‌ను అనుసరిస్తున్నారు.

## మరింతగా పెంచాలి

>> విభాగం అధికారులను ఇందులో భాగస్వాములను చేశారు. 2019లో ప్రారంభించిన క్యాంటీన్ల ప్రస్తుత పరిస్థితిని పరిశీలించి, వాటిని వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్లను ప్రభుత్వం ఆదేశించింది. క్యాంటీన్ల పునరుద్ధరణకు పాత డిజైన్ ప్రకారం భవన నిర్మాణ పనులకు మున్సిపల్ ఇంజినీర్లు, పట్టణ ప్రణాళికా విభాగం అధికారులతో కలిసి కమిషనర్లు అంచనాలు సిద్ధం చేయాలి.ఇప్పటికే భవన నిర్మాణాలు జరగని క్యాంటీన్లకు కొత్తగా పనులు చేపట్టేందుకు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి కమిషనర్లు స్థలాలను ఎంపికచేయాలి. కాంటీన్ భవన నిర్మాణ పనులు, కొత్త పరికరాలు, సాఫ్ట్‌వేర్ సమీకరణ, ఇతర మౌలిక సదుపాయాలకు ఏజెన్సీలతో చేసుకున్న ఒప్పందాలకు ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకోవాలి. మిగిలిన క్యాంటీన్ భవనాల నిర్మాణ పనుల కోసం టెండర్లు పిలిచి గుత్తేదారు సంస్థలతో అగ్రిమెంట్ చేయాలి. త్వరలో 100 అన్న క్యాంటీన్లు అందుబాటులోకి తీసుకుని వచ్చే దిశలో కార్యచరణ జరుగుతుందన్నారు.రాష్ట్రానికి అన్ని రంగాల్లోను పెట్టుబడులు రావాల్సి ఉందన్నారు.ఇందుకు అనుగుణంగా పలు పరిశ్రమల సమాచారం,మన పోరుగు రాష్ట్రాల్లో పెట్టుబడులను ఆకర్షించడానికి అనుసరిస్తున్న విధానాలపై దృష్టి పెట్టాలన్నారు.ఈ సమాచారాన్ని విధిగా తనకు తెలియజేయాలన్నారు. భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరుస్తున్న విదేశీ విద్యాసంస్థలు, కార్పొరేట్, బిజినెస్ రంగాల్లో పరిణామలన్నింటినీ తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ముంబై, ఢిల్లీ కేంద్రంగా వెలువడే ఆర్థిక, వ్యాపార, పెట్టుబడుల వ్యవహారాల వార్తలను రిపోర్ట్ చేసే జాతీయస్థాయి వార్తాపత్రికలను రోజూ ఉదయం తన డ్యాష్‌బోర్డులో పెట్టాలని నిర్దేశించారు. రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలను చంద్రబాబు సిద్ధం చేస్తున్న క్రమంలో ప్రతి అంశాన్ని కీలకంగా తీసుకుంటున్నారు.ఈ లక్ష్యాల సాధన కోసం సభను సజావుగా నడిపించుకోవాలన్నారు. పోలవరం పూర్తయితే రాష్ట్రం మొత్తానికి నీరు వస్తుందనే ఉద్దేశంతో దానిని పూర్తి చేసేందుకు ప్రాధాన్యతను ఇచ్చామన్నారు.పోలవరం పూర్తయితే రాయలసీమ రతనాల సీమగా మారుతుందన్నారు. అందు కోసం విభజన చట్టం తోడ్పాటు తీసుకున్నామన్నారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 15/07/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 306641
2nd Prize Rs.7000/- 78685
3rd Prize Rs.3500/-
19471 21035 22430 35017 39698
56491 63995 87574 94250 97162
4th Prize Rs.200/-
0060 1273 2012 2325 3381
3936 4364 4870 7516 8351
5th Prize Rs.100/-
1887 3288 3656 4190 5249
5319 6643 7198 8799 9255
6th Prize Rs.50/-
0105 1305 2608 4647 6594 8248
0239 1311 2628 4727 6666 8282
0243 1369 2798 4756 6729 8338
0310 1456 2970 4761 6746 8448
0344 1595 3077 4968 6780 8472
0412 1749 3250 5064 7146 8742
0498 1792 3317 5144 7270 8766
0621 1863 3814 5414 7337 8883
0654 1929 4047 5625 7369 9429
0687 1946 4147 5643 7378 9484
0839 2025 4263 5761 7568 9796
0841 2118 4293 5837 7613 9831
0962 2193 4302 5949 7709 9865
0968 2337 4319 5968 7719 9932
1000 2340 4379 6039 7735 9961
1040 2357 4389 6142 7882
1103 2510 4404 6466 8083

KUIL SERIES Dr No:3
1st Prize Rs.100000/- 407652
2nd Prize Rs.7000/- 43852
3rd Prize Rs.3500/-
01839 02545 26584 34851 35078
39267 46606 56450 76673 98013
4th Prize Rs.200/-
0834 1784 2137 2471 6651
7579 8076 8837 9589 9825
5th Prize Rs.100/-
1580 2996 6601 6649 6656
6812 6830 7016 9604 9890
6th Prize Rs.50/-
0136 2738 3686 5440 6412 8801
0230 2751 3698 5461 6560 8986
0379 2765 3706 5562 6596 9055
0388 2872 3999 5583 6686 9195
0855 2925 4019 5592 6733 9205
0897 2954 4260 5726 7059 9213
1677 2997 4280 5730 7424 9310
2018 3029 4376 5753 7677 9311
2239 3030 4378 5802 7765 9322
2264 3038 4634 5911 7848 9398
2301 3338 4904 5936 8014 9415
2395 3346 4946 5990 8069 9519
2421 3439 5012 6113 8247 9753
2438 3443 5072 6180 8305 9841
2474 3485 5343 6201 8336 9871
2476 3620 5388 6274 8478
2685 3633 5412 6353 8717

ROSA SERIES Dr No:3
1st Prize Rs.100000/- 128613
2nd Prize Rs.7000/- 34877
3rd Prize Rs.3500/-
01539 15139 17892 18182 31202
32513 38526 79600 94024 95490
4th Prize Rs.200/-
0847 0972 2894 4081 5974
6213 7456 7606 7759 9009
5th Prize Rs.100/-
0290 2017 2344 3554 4916
6131 6167 6690 7207 8700
6th Prize Rs.50/-
0019 2149 3882 5037 7064 8649
0214 2232 3921 5197 7071 8903
0352 2404 4036 5492 7126 8928
0546 2418 4132 5666 7173 8944
0576 2430 4155 5765 7306 8996
0680 2518 4247 5807 7374 9086
0848 2551 4251 5875 7435 9278
0870 2755 4270 5958 7447 9293
0879 2837 4309 5968 7469 9340
0938 3102 4351 6035 7542 9395
0997 3204 4438 6223 7802 9625
1184 3214 4476 6235 7864 9778
1371 3256 4488 6348 7881 9890
1817 3413 4775 6478 8241 9955
1839 3563 4789 6528 8269 9965
1924 3786 4962 6542 8365
1978 3832 4969 6941 8452

DEAR SERIES Dr No:3
1st Prize Rs.100000/- 916975
2nd Prize Rs.7000/- 81561
3rd Prize Rs.3500/-
04856 09735 57470 70202 83392
88404 90183 92837 96198 99979
4th Prize Rs.200/-
1004 1294 1439 3366 3919
5687 6106 9340 9584 9927
5th Prize Rs.100/-
0074 0144 0220 0901 0935
1594 3821 3976 5244 8636
6th Prize Rs.50/-
0008 2476 4189 5239 7291 8785
0285 2520 4266 5283 7433 8831
0560 2792 4268 5286 7496 8871
0678 2800 4359 5366 7826 8875
0728 2824 4377 5437 7842 8903
0760 2861 4505 5456 7861 8921
0812 3079 4609 5469 7961 8989
0921 3138 4643 6126 7980 9091
0929 3181 4684 6203 7989 9492
1029 3236 4709 6271 8002 9515
1456 3426 4783 6399 8117 9525
1616 3431 4995 6400 8129 9672
1866 3632 5001 6401 8146 9683
2128 3667 5005 6443 8340 9736
2190 3724 5027 6531 8452 9767
2272 4020 5089 6546 8458
2346 4127 5118 6727 8521

THE GOVERNMENT OF BODOLAND
Results of 15/07/2024
M.R.P. ₹.2/-

THANGAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 872744
2nd Prize Rs.7000/- 65675
3rd Prize Rs.3500/-
10360 36259 39898 55005 59669
76250 79956 88303 90882 95891
4th Prize Rs.200/-
1409 2611 3135 4844 5605
6890 7000 8241 9156 9640
5th Prize Rs.100/-
0525 1486 1589 2635 3283
4501 7092 7300 8009 8207
6th Prize Rs.50/-
0125 2475 4387 5976 7414 9073
0135 2513 4390 6019 7590 9082
0423 2810 4572 6150 7639 9273
0649 2831 4600 6193 7641 9280
1045 2986 4602 6265 7732 9317
1237 3023 4787 6295 7836 9328
1255 3144 4934 6518 7950 9493
1295 3151 5016 6791 8158 9497
1571 3294 5050 6835 8233 9560
1580 3351 5184 6850 8279 9703
1637 3389 5284 6872 8484 9902
1777 3551 5333 6963 8635 9903
1815 3675 5476 7053 8655 9938
2030 3747 5567 7083 8746 9989
2129 3899 5715 7250 8751 9998
2434 4321 5752 7274 8785
2441 4347 5965 7363 8816

NALLANERAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 994862
2nd Prize Rs.7000/- 30155
3rd Prize Rs.3500/-
05531 12014 19035 31872 38088
47375 50621 61151 72620 81518
4th Prize Rs.200/-
0135 1946 2141 2355 3065
3107 4831 5449 7071 7195
5th Prize Rs.100/-
0993 1594 3303 4803 4875
5678 6179 6493 7362 8134
6th Prize Rs.50/-
0014 1042 2629 3914 5918 8108
0054 1216 2661 3925 5957 8299
0058 1242 2673 4075 6241 8503
0143 1526 2679 4436 6365 8570
0157 1636 2745 4467 6477 8770
0162 1732 2758 4510 6783 8850
0329 1745 2883 4513 7111 8991
0468 1826 2946 4636 7492 9068
0497 1830 2950 4838 7538 9469
0579 2017 2974 5182 7663 9504
0599 2026 3058 5234 7716 9506
0779 2203 3069 5361 7759 9541
0792 2292 3311 5582 7880 9629
0874 2399 3466 5589 7925 9731
0931 2438 3765 5618 7955 9988
0947 2440 3899 5731 8034
1011 2556 3904 5747 8068

KUMARAN SERIES Dr No:3
1st Prize Rs.100000/- 849497
2nd Prize Rs.7000/- 39706
3rd Prize Rs.3500/-
03017 03897 10051 17480 24200
30597 41624 44175 72630 78246
4th Prize Rs.200/-
0762 2681 3081 3307 3912
4622 5271 7625 9698 9790
5th Prize Rs.100/-
1228 3464 4799 4808 4995
5954 7403 7710 7782 8748
6th Prize Rs.50/-
0070 1580 2970 4456 6024 8399
0152 1680 3088 4473 6209 8466
0242 1695 3111 4484 6223 8673
0368 1883 3112 4704 6344 8741
0372 1940 3113 4756 6754 8760
0415 2004 3197 4871 6818 8923
0506 2037 3320 5029 6935 9073
0578 2389 3363 5038 7076 9083
0741 2433 3381 5096 7088 9294
0743 2451 3423 5164 7163 9318
0759 2487 3557 5426 7195 9434
0798 2496 3563 5579 7199 9617
0914 2605 3603 5628 7526 9645
1071 2706 3845 5666 7596 9895
1237 2807 3960 5738 7786 9999
1518 2857 4030 5790 8054
1531 2898 4151 5865 8334

VISHNU SERIES Dr No:3
1st Prize Rs.100000/- 256638
2nd Prize Rs.7000/- 48849
3rd Prize Rs.3500/-
03118 06828 19564 25650 32810
42750 76143 86945 96374 98933
4th Prize Rs.200/-
3053 4132 4222 4229 4373
6107 6624 6899 6965 8435
5th Prize Rs.100/-
0120 0917 0978 1487 1984
2219 5991 6272 7987 8319
6th Prize Rs.50/-
0075 2124 3503 5432 6696 8414
0117 2206 3610 5607 6716 8445
0119 2278 3856 5804 6721 8645
0206 2335 4021 5879 6731 8859
0426 2337 4084 5886 6890 8861
0600 2405 4097 5891 7044 8956
0650 2493 4118 5949 7047 9047
0779 2512 4158 6071 7174 9079
1256 2513 4637 6113 7224 9248
1309 2517 4826 6115 7248 9370
1433 2585 4949 6117 7287 9415
1502 2648 5119 6153 7314 9661
1545 2837 5165 6204 7697 9790
1553 2936 5204 6296 7773 9844
1611 2995 5323 6334 7789 9852
1860 3321 5333 6490 8079
1894 3402 5374 6623 8163

THE GOVERNMENT OF BODOLAND
Results of 15/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:15/07/24

NAGARAJA SERIES Dr No:3
1st Prize Rs.5000/- NC 164139
2nd Prize Rs.1000000/- 788357
3rd Prize Rs.7000/- 64130
4th Prize Rs.3500/-
00876 04081 33512 36674 46573
58167 62041 66716 81756 90048
5th Prize Rs.200/-
0494 3596 3897 4195 4226
5279 5480 5733 7594 9953
6th Prize Rs.100/-
0381 0739 1000 2517 4004
4672 5247 5557 8166 8344
7th Prize Rs.50/-
018 031 228 286 388
505 611 742 832 962
8st Prize Rs.100000/- 164139
9st Prize Rs. 50000/- 64139
10st Prize Rs. 30000/- 4139
11st Prize Rs. 1000/- 139
12st Prize Rs. 100/- 39
13st Prize Rs. 10/- 9

FUTURE SERIES Dr No:3
1st Prize Rs.5000/- FH 745596
2nd Prize Rs.1000000/- 955745
3rd Prize Rs.7000/- 39906
4th Prize Rs.3500/-
02626 09754 14829 32266 36632
59350 69275 73191 83928 98229
5th Prize Rs.200/-
1264 1904 4787 5662 5678
6404 7360 7470 8579 9135
6th Prize Rs.100/-
0260 1212 2079 3489 3829
6644 7207 7678 8544 9842
7th Prize Rs.50/-
060 132 234 349 513
552 603 613 853 890
8st Prize Rs.100000/- 745596
9st Prize Rs. 50000/- 45596
10st Prize Rs. 30000/- 5596
11st Prize Rs. 1000/- 596
12st Prize Rs. 100/- 96
13st Prize Rs. 10/- 6

SWARNALAXMI SERIES Dr No:3
1st Prize Rs.100000/- 761534
2nd Prize Rs.7000/- 94778
3rd Prize Rs.3500/-
15884 26638 37142 48532 48843
59674 59924 61733 72612 83210
4th Prize Rs.200/-
0941 1116 1369 2684 3972
3989 6186 6962 7168 9335
5th Prize Rs.100/-
0566 1052 2225 3259 3315
3773 4340 8141 8241 9576
6th Prize Rs.50/-
0083 1553 3739 5243 6927 8614
0138 1555 3757 5337 7056 8767
0173 1573 3759 5488 7191 8780
0179 2134 3817 5597 7303 8863
0227 2251 3937 5612 7318 9002
0426 2358 3951 5614 7342 9083
0643 2548 3957 5703 7417 9165
0673 2667 4155 5872 7650 9262
0677 2713 4392 5940 7652 9427
0760 2755 4445 5948 7774 9653
0799 3021 4450 6002 7801 9672
0905 3252 4461 6265 7953 9681
0946 3332 4467 6441 7982 9693
0962 3441 4659 6690 8126 9822
1087 3601 4800 6785 8313 9828
1330 3602 5156 6874 8400
1535 3730 5208 6906 8593

LION SERIES Dr No:3
1st Prize Rs.100000/- 647105
2nd Prize Rs.7000/- 58186
3rd Prize Rs.3500/-
14272 25560 25956 36507 47816
58713 69998 71911 82594 93221
4th Prize Rs.200/-
0782 0958 2177 3006 5320
5406 5700 6634 7900 9125
5th Prize Rs.100/-
0148 3613 4047 5094 5184
6457 6924 7106 9740 9972
6th Prize Rs.50/-
0037 1857 4019 4986 6580 8568
0125 1964 4100 5049 6725 8689
0158 2632 4118 5308 6901 8743
0175 2653 4141 5337 6965 8901
0325 2665 4267 5402 7020 8950
0382 2830 4289 5417 7286 8991
0444 2876 4332 5498 7421 9162
0544 3199 4349 5599 7478 9445
0753 3219 4352 5728 7527 9487
0995 3338 4448 5730 7717 9492
1023 3439 4477 5907 7834 9607
1076 3453 4610 5957 8072 9699
1299 3474 4679 6061 8107 9701
1323 3563 4758 6250 8128 9824
1704 3601 4839 6277 8245 9987
1714 3815 4847 6476 8273
1767 3831 4868 6561 8335

# జనసేన గెలుపే వెన్నెముక

>>స్థాయిలో ప్రజలు జనసేన తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతించారని తెలిపారు. ప్రజలు కూటమి ప్రభుత్వంపై ఎంతో విశ్వాసంతో పాటు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని అన్నారు. వాటిని మనమంతా సమష్టిగా పనిచేసి ప్రజలకు ఉజ్వల భవిష్యత్ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

**మన బలం 20శాతానికి పెరిగింది:**

పొట్టి శ్రీరాములు, డొక్కా సీతమ్మ వంటి మహనీయుల సేవలు మనం మర్చిపోతే కృతఘ్నులుగా మిగిలిపోతామన్నారు. అలాంటి మహనీయుల ప్రేరణతోనే ఏ పదవీ ఆశించకుండానే రాజకీయ ప్రయాణం మొదలుపెట్టానని అన్నారు. ఈ ప్రయాణంలో ఇప్పటివరకు అధికారం చూడలేదని, ఇపుడు కూటమి ప్రభుత్వంలో కీలకమైన శాఖలను తీసుకున్నామని అన్నారు. ఈ శాఖల్లో తగిన విధి, విధానాలు నిర్ణయించి శాఖలను పటిష్టంగా తీర్చిదిద్దిన తర్వాత ఈబాధ్యతలు కూడా తగిన విధంగా అప్పగిస్తానని అన్నారు. ప్రధాని మోడీతో ఏంమాట్లాడాలని ఇటీవల పార్టీ ఎంపిలు అడిగారని, 140 కోట్ల మంది భారతీయుల బరువు మోసే ఆయనకు మన తరపున బరువు దించే అంశాలే మాట్లాడిరావాలని సూచించానని అన్నారు. ప్రధాని మోదీతో అవసరం అయిన సందర్భంలో కచ్చితంగా 5 కోట్ల ఆంధ్రుల కోసం మాట్లాడతామని అన్నారు.

**అధికార కార్యక్రమాల్లో కుటుంబ సభ్యులను దూరంగా ఉంచండి**

పార్టీని పటిష్టం చేయడానికి ఎవరి స్థాయిలో వారు బలంగా పనిచేయాలన్నారు,. నియోజకవర్గస్థాయి నాయకులు కూడా ఆయా నియోజకవర్గాల్లో జనవాణి నిర్వహించాలని అన్నారు. జనసేన పార్టీ నుంచి ఎన్నికయిన ప్రజాప్రతినిధులు అధికార దుర్వినియోగం చేస్తే సహించేది లేదన్నారు. ఇంట్లో కుటుంబ సభ్యులను అధికారిక కార్యక్రమాల్లో జోక్యం చేయనీయొద్దని అన్నారు.

**రెండు అనాథ శరణాలయాలకు కూరగాయలు, రూ.లక్ష చొప్పున విరాళం:**

ఆత్మీయ సత్కారంలో ప్రజా ప్రతినిధులకు పవన్ కూరగాయలతో చేసిన గుచ్ఛాలను అందజేశారు. ఈసందర్భంగా వారు అందజేసిన కూరగాయల గుచ్ఛాలను రెండు అనాథ శరణాలయాలకు విరాళంగా అందించారు. ఈసందర్భంగా కూరగాయల గుచ్ఛాలను ఇచ్చి మిమ్మల్ని పంపలేనని, అనాథ శరణాలయాల నిర్వాహకులకు ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పు విరాళం అందజేశారు. కార్యక్రమంలో జనసేనపార్టీ మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, ఎంపీలు తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్, వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యేలు నిమ్మక జయకృష్ణ, లోకం నాగమాధవి, కొణతాల రామకృష్ణ, పంచర్ల రమేష్‌బాబు, సుందరపు విజయ్‌కుమార్, వంశీకృష్ణ యాదవ్, పంతం నానాజీ, బత్తుల బలరామకృష్ణ, దేవ వరప్రసాద్, గిడ్డి సత్యనారాయణ, బొలిశెట్టి శ్రీనివాస్, పులపర్తి రామాంజనేయులు, బొమ్మిడి నాయకర్, పత్సమట్ల ధర్మరాజు, చిర్రి బాలరాజు, మండలి బుద్ధప్రసాద్, ఆరణి శ్రీనివాసులు, ఆరవ శ్రీధర్, ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ సత్కారం అందుకున్నారు.

## ఘోర ప్రమాదం

>>మండలం చెరువు మాధవరానికి చెందిన డ్రిల్లింగ్‌యజమాని బత్తుల దుర్గారాజ్, జికొండూరు మండలం చెవుటూరు గ్రామంలో నివసిస్తున్న ఒడిషా డ్రిల్లర్ బిబి నాయక్, చెవుటూరు లోనే నివసిస్తున్న ఛత్తీస్‌గఢ్ కార్మికుడు రామ్‌దేవ్ భాగేల్‌లు పెద్దపెద్ద బండరాళ్లకు హోల్స్ పెడుతున్నారు. బ్లాస్టింగ్ కు కదిలిలూజుగా మారిన పెద్ద పెద్ద బండ రాళ్లన్నీ ఒక్కసారిగా జారి కొండ నుంచి దిగువ భాగంలో పడిపోయాయి. ముగ్గురు కార్మికులు కిందకు జారి పడిపోయారు. దీంతో దుర్గారాజ్, బీబీ నాయక్, రామ్ దేవ్ భాహేల్ పెద్ద పెద్ద బండరాళ్ల కింద పడి అక్కడికక్కడే మృతి చెందారు.

అయితే వీరితో పాటుగా పని చేస్తున్న మరో వ్యక్తి ఈ ప్రాంతానికి దూరంగా ఉండటంతో అతను క్షేమంగా బయటపడ్డాడు.

# గురుకులంలో గుబులు

>> విద్యార్థులకు రహస్యంగా చికిత్స అందించారు. అయితే పరిస్థితి మరింత తీవ్రం కావడంతో నాయుడుపేట పట్టణంలోని ప్రభుత్వాసుపత్రికి తీసుకురాగా, అక్కడ సేవలు అందించాల్సిన వైద్యులు అందుబాటులో లేకపోవడం, ఉన్న అరకొర డాక్టర్ల వైద్యంతోనే సరిపెట్టారు. ఇదిలావుంటే విద్యార్థులు వాంతులు, విరేచనాలతో తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రికి వస్తే ప్రభుత్వ వైద్య సిబ్బందిని అప్రమత్తం చేసి ఇక్కడికి వచ్చే రోగుల ఆరోగ్య భద్రతకు అవసరమైన చర్యలు తీసుకోవాల్సిన సూపరింటెంట్ డాక్టర్ చంద్రకళ ఆసుపత్రికి రాకపోగా ఉన్న డాక్టర్లకు సైతం సమాచారం ఇచ్చి వైద్యసేవలు అందించడంలో తీవ్ర నిర్లక్ష్యాన్ని చూపారు.

**కలెక్టర్, ఎమ్మెల్యే రాక**

నాయుడుపేట గురుకుల పాఠశాల విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురైన సమాచారం అందుకున్న జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ సోమవారం ఉదయం హుటాహుటిన గురుకుల పాఠశాలకు చేరుకుని అక్కడి పరిస్థితులను పరిశీలించారు. గురుకులంలోని భోజనశాలతో పాటు పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అక్కడ అపరిశుభ్రతను చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. గురుకులంలో చికిత్స పొందుతున్న విద్యార్థుల వద్దకు వెళ్లి ఆరోగ్యం వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ దాదాపీర్‌తో పాటు వార్డెన్ విజయభాస్కర్‌ను విధుల నుంచి సస్పెండ్ చేశారు. అలాగే శానిటరీ ఇన్‌స్పెక్టర్‌పై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## సుప్రీం విచారణ

>> ఇప్పటికే తాము 7 జిల్లాల్లో తనిఖీలు జరిపి నివేదికను కోర్టు ముందుంచినట్లు చెప్పింది. మిగిలిన జిల్లాల్లోనూ తనిఖీలు జరిపేందుకు 6 వారాల సమయం కావాలని కోరింది. తమ ఆధారాలు పరిగణనలోకి తీసుకోవాలని పిటిషనర్ దండా నాగేంద్రకుమార్ విజ్ఞప్తి చేశారు. వాదనలు విన్న జస్టిస్ అభయ్ ఎస్ వోకా ధర్మాసనం విచారణను ఆగస్టు 2కు వాయిదా వేసింది. వాయిదా నాటికే అన్ని వివరాలను న్యాయస్థానానికి ప్రభుత్వం అందజేయాల్సి ఉంటుంది.

### వారం - వర్జ్యం

తేది : 16-07-2024, మంగళవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
దశమి రా.8.34
విశాఖ రా.2.13
వర్జ్యం ఉ.6.29-8.12
దు.ఉ.8.26-9.18 2) రా.12.07-12.59
శుభసమయం : ఉ.9.30-10.05,
సా.5.30-6.15
రాహుకాలం - మ.3.00-4.30

### వార్తాఫలం

**మేషం** : బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**వృషభం** : మిత్రులతో కలిసి ఆనందంగా గడుపుతారు. విలువైన వస్తు ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**మిథునం**: ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి. విలువైన ఆభరణాలు, వాహనాలు కొనుగోలు చేస్తారు.

**కర్కాటకం** : కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి.

**సింహం**: రుణాలు తీరి ఊరట చెందుతారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**కన్య** : కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు.

**తుల** : దూరపు బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. పరపతి పెరుగుతుంది.

**వృశ్చికం**: పనులు చకచకా సాగుతాయి. ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంటారు.

**ధనుస్సు**: ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు. ఇంటాబయటా ప్రోత్సాహం.

**మకరం**: రుణ వత్తిడుల నుండి బయటపడతారు. ముఖ్య వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**కుంభం**: కుటుంబ సమస్యల నుండి బయటపడతారు. వస్తు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

**మీనం** : ఆశ్చర్యకరమైన విషయాలు తెలుసుకుంటారు. మీలోని ప్రతిభాపాటవాలు వెలుగులోకి వస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# మహిళలపై తప్పుగా ప్రవర్తిస్తే కఠినశిక్షలు: హోంమంత్రి అనిత



**సచివాలయం,జూలై 15,ప్రభాతవార్త :** మహిళలతో తప్పుగా ప్రవర్తించాలంటే భయపడేలా శిక్షలు అమలుచేస్తామని హోంమం త్రి వంగలపూడి అనిత తెలిపారు.సోమవారం ఏపి సచివాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ మధ్యకాలం బాలికలపై జరిగిన అత్యాచారాలకు సంబంధించి సమీక్ష నిర్వహించి పైవిధంగా సూచించారన్నారు. మచ్చుమర్రి సంఘటనలో నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపామని తెలిపారు.బాధితురాలు కుటుంబానికి రూ.10లక్షలు ఆర్థికసాయం ప్రభుత్వం అందజేస్తున్నట్లు తెలిపారు.ప్రధానంగా ఇలాంటి సంఘటనలు జరగడానికి కారణాలపై ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో డిజిపితో సమీక్ష నిర్వహించారని వివరించారు.గంజాయి, నకిలీ మధ్యం అమ్మకాలకు సంబంధించి ప్రభుత్వం పూర్తిగా నియంత్రించే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు.మహిళలపై దాడులు చేసేవారిపై తక్షణమే శిక్షపడేలా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.మరి ముఖ్యంగా విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించి తల్లిదండ్రులు కూడా బాధ్యతగా మెలగాలని సూచించారు. కంప్యూటర్లు, ట్యాబ్‌లు పిల్లలకు అందజేసేటప్పుడు తల్లిదండ్రులు గమనించాల్సిన అవసరం ఉందన్నారు.యూట్యూబ్‌లో ఫోర్న్ వీడియోలు చూటడం ద్వారా యువత పక్కదారిన పడుతున్నారని తెలిపారు.అందువలన సమాజం పట్ల మహిళల పట్ల గౌరవంగా ఆలోచించేలా పిల్లలను పెంచాల్సిన అవసరం ఉందని సూచించారు.నేరస్తుల విషయంలో పార్టీలకు గాని కులాలకు గాని సంబంధం లేకుండా నిష్పక్షపాతంగా విచారణ జరిపేలా చర్యలు తీసుకుంటామని వివరించారు.



## 1912కు ఫోన్ చేసి వ్యవసాయ కనెక్షన్ పొందండి

### ఎపిఇపిడిసిఎల్ సిఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి

**విశాఖపట్నం, జూలై 15, ప్రభాతవార్త:** కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ కావలసినవారు టోల్ ఫ్రీ నంబర్ 1912కు ఫోన్ చేసి సర్వీస్ పొందవచ్చని ఏపీఈపీడీసీఎల్ సీఎండి ఇమ్మడి పృథ్వీ తేజ్ ఒక ప్రటకనలో పేర్కొన్నారు. సంస్థ పరిధిలోని శ్రీకాకుళం విజయనగరం విశాఖపట్నం రాజమహేంద్రవరం ఏలూరు సర్కిళ్ల పరిధిలోని వినియోగదారులు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ కోసం కాల్ సెంటర్ 1912కు ఫోన్ చేయడం ద్వారా పొందవచ్చని తెలిపారు. ప్రస్తుతం వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ కోసం ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని వివిధ మీ సేవా కేంద్రాలు గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగుతోందన్నారు. ఈకార్యక్రమంలో కొత్త వ్యవసాయ కనెక్షన్ల నమోదు సమయంలో పత్రాలను అప్లోడ్ చేసేటప్పుడు రైతులు ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలను దృష్టిలో పెట్టుకొని రైతులు నేరుగా ఏపీఈపీడీసీఎల్ కాల్ సెంటర్ నంబర్ 1912కు ఫోన్ చేసే సమయంలో రైతులు తమ ఆధార్ నంబర్, రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ వాల్టా సర్టిఫికేట్ నంబర్ కులధృవీకరణ పత్రం ఎస్సీ, ఎస్టీ, వినియోగదారులకు వర్తిస్తుందనివంటి వివరాలను తెలియజేయాలన్నారు.

# జౌళి పరిశ్రమ ప్రోత్సాహకాలను పరిశీలిస్తాం

## రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత



**సచివాలయం. జూలై 15, ప్రభాతవార్త:** రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని పెండింగ్‌లో ఉన్న జౌళి పరిశ్రమ ప్రోత్సాహకాల చెల్లింపు విషయాన్ని పరిశీలిస్తామని రాష్ట్ర చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత అన్నారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో జౌళి పరిశ్రమల ప్రతినిధులతో మంత్రి సవిత కీలక సమావేశాన్ని నిర్వహించి మాట్లాడుతూ జౌళి పరిశ్రమల సమస్యలను లోతుగా సమీక్షించి వాటి పరిష్కారానికి సూక్ష్మ స్థాయి నుండి చర్యలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పెండింగ్‌లో ఉన్న ప్రోత్సహాకాలను కూడా చెల్లించే అంశంపై దృష్టి సారిస్తామన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను మరింత మెరుగు పరిచే అంశంపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో నిబద్ధతతో ఉన్నారని, జౌళి పరిశ్రమ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించేందుకు పరిశ్రమల ప్రతినిదులతో కలిసి పనిచేస్తామన్నారు. జిన్నింగ్ మిల్లులకు లూజ్ కండిషన్‌లో తీసుకువచ్చే పత్తిని మాత్రమే కొనుగోలు చేసేందుకు కాటన్ అసోషియేషన్ అంగీకరించిందని, ప్లాస్టిక్ సంచులలో తీసుకువచ్చే పత్తిని కొనుగోలు చేస్తే పెనాల్టీ విధించేందుకు సిద్దంగా ఉన్నామన్నారు. పత్తి ఉత్పత్తి నాణ్యత, కాలుష్య సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు వ్యవసాయ శాఖ మంత్రి, జిన్నర్లు, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధులతో త్వరలో సమావేశం నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ టెక్స్ టైల్స్ మిల్స్ అసోషియేషన్, స్పిన్నింగ్ మిల్స్, జిన్నింగ్ మరియు కాటన్ అసోషియేషన్ ప్రతినిధులు మాట్లాడతూ జౌళి పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న ప్రోత్సహకాల వల్ల అనేక యూనిట్లు నాన్ పెర్ఫార్మింగ్ అసెట్స్‌గా మారిపోయాయని, స్పిన్నింగ్ మిలుల్ల కార్యకలాపాలు నిలిచిపోయినట్లు తెలిపారు. రాష్ట్రంలో నాణ్యమైన పత్తి అందుబాటులో లేకపోవడం కూడా ఒక కారణమన్నారు. ప్రత్యేక టెక్స్ టైల్స్ అండ్ అపెరల్ పాలసీని రూపొం దించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. పత్తి కాలుష్యాన్ని పరిష్కరిం చడంతో పాటు దిగుమతి సుంకాలను కూడా సమీక్షించాలని మంత్రిని కోరారు. రాష్ట్ర చేనేత మరియు జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కె.సునీత మాట్లాడుతూ చేనేత మరియు జౌళి పరిశ్రమలు రాష్ట్రంలో రెండవ అతి పెద్ద ఉపాధి కల్పన పరిశ్రమల న్నారు. పత్తి మరియు పట్టు వంటి ముడి పదార్థాల నుండి స్పిన్నింగ్, నేత మరియు వస్త్ర ఉత్పత్తి వరకు అవసరమైన అన్ని వనరులు రాష్ట్రంలో పుష్కలంగా ఉన్నాయన్నారు. ఈ సమా వేశంలో చేనేత, హస్తకళలు మరియు జౌళిశాఖకు చెందిన సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## జిపిఎస్ గెజిట్ తాత్కాలికంగా నిలిపివేత

**విజయవాడ,జూలై15,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో గ్యారెంటీ పెన్షన్ స్కీమ్(జీపీఎస్)పై ఇటీవల జారీ చేసిన గెజిట్‌ను ప్రభుత్వం నిలిపివేసింది.గత ప్రభుత్వం కంట్రీబ్యూటరీ పెన్షన్‌కు బదులుగా జీపీఎస్‌ను అమలులోకి తెస్తున్నట్లు ప్రకటించింది.ఆ మేరకు జీవోను తెస్తున్నట్లు ప్రకటించింది.,ఎన్నికల కోడ్ అడ్డురావడంతో ఆ ఉత్తర్వులు జారీ కాకుండా నిలిచిపోయాయి.సార్వత్రిక ఎన్నికల్లో సీపీఎస్‌ను రద్దు చేసి,పాత పెన్షన్ విధానం(ఓపిఎసన)ను అమలు చేస్తామని ఎన్డీఏ కూటమి వాగ్దానం చేసింది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లు ఈ అంశాన్ని తమ ఎన్నికల ప్రచారంలో కీలకంగా ప్రస్తావించారు.ఈ నేపథ్యంలో గత ప్రభుత్వ అమలులోకి తెస్తామన్న జీపీఎస్‌పై తాజాగా గెజిట్ విడుదలయ్యింది.దాంతో ఉద్యోగస్తులు ఈ అంశంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు,వారంతా సమావేశమై గతప్రభుత్వంలో రూపొందిన గెజిట్‌ను ఎలా ఇప్పుడు విడుదల చేసారని ప్రశ్నించారు.గెజిట్‌ను నిలిపివేయాలని వారు డిమాండ్ చేసారు.ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు జోక్యం చేసుకునిగ్యారెంటీ పెన్షన్ స్కీమ్(జీపీఎస్)పై జీవోను తాత్కాలికంగా నిలిపి వేయాలని ఆదేశాలు జారీచేసారు.ఈ జీవోను ఎలా బయటకు వచ్చింది,ఎందుకు విడుదల చేసారనే అంశంపై చంద్రబాబు ఆరా తీయడంతో పాటు,అసహ నం వ్యక్తం చేసారం టున్నారు. ప్రభుత్వ విధాన నిర్ణయాలతో నిమిత్తం లేకుండా ఇప్పుడు ఎందుకు ఈజీవోను జారీచేసారో,ఎవ్వరు బాధ్యులో తెలిపాలని ఆయన ఆదేశించారు.

# విద్యుత్ ఘాతానికి మహిళ బలి



మృతి చెందిన ఆసిఫా

## మామిడి తోటకు వేసిన కంచెలో విద్యుత్ మహిళతో పాటు రెండు శునకాలు మృతి

**వి.కోట,జూలై 15,ప్రభాతవార్త:** ఓ రైతు నిర్లక్ష్యం ఓ మహిళ మృతికి కారణమైన ఘటన చిత్తూరు జిల్లా వి.కోట మండలంలో సోమవారం చోటు చేసుకుంది. ఓ రైతు తన పొలం చూట్టు ఏర్పాటు చేసిన కంచెకు విద్యుత్ తీగలు అమర్చిన విషయం తెలియని ఓ మహిళ ఆ కంచెకు ముట్టుకొగా విద్యుత్ షాక్‌కు బలైంది.స్థానికుల కథనం మేరకు మండలంలోని యాలకల్లు గ్రామ పంచాయితీ కే.పి.బండ గ్రామానికి చెందిన ఆయాజాన్ భార్య ఆసిఫా(35)పాడి పోషణ, కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వి.కోట పట్టణానికి చెందిన ఓ టిడిపి నాయకులు అదే గ్రామంలో ఆయన మామిడి తోటకు ఇనుప కంచె వేయడం జరిగింది.ఆయన తోటను వన్యప్రాణులు నుండి రక్షించుకోవటానికై కంచెకు విద్యుత్ సరఫరా చేయించారు.ఈ విషయం తెలియని ఆసిఫా ఎప్పటిలా ఉదయం ఇంటి వద్ద కంచెకు సమీపంలో వంట సామాగ్రి శుభ్రపరచుకోవడం చేస్తున్న క్రమంలో ఒక్కసారిగా తన శరీరం కంచెకు తాకడంతో తీవ్ర విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది.ఈ విషయం గమనించిన కుటుంబ సభ్యులు గ్రామస్తులకు సమాచారం అందించడంతో గ్రామస్తులు విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించి విద్యుత్ సరఫరాను నిలుపుదల చేశారు.అయితే అప్పటికే ఆమె మృతి చెందడం జరిగింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పంచనామా నిమిత్తం పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి రైతుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.మృతురాలికి సల్మా(11),అల్ఫి(7) ఇద్దరు పిల్లలు ఉన్నారు.మృతదేహం వద్ద ఆ చిన్నారులు రోధించడంతో గ్రామస్తులు చలించి పోయారు.తోట చుట్టూ కంచెకు విద్యుత్ సరఫరా చేసి ఓ మహిళ,రెండు శునకాల మృతికి కారణమైన చక్రపాణి నాయుడుపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.



# 60కిలోల గంజాయితో ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

## సిఐ, ఎస్సైలను అభినందించిన జిల్లా ఎస్పీ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూలై 15, ప్రభాతవార్త :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరంలో మూడు లక్షల రూపాయలు విలువ చేసే 60 కిలోల గంజాయి ఇద్దరు వ్యక్తులను, రెండు సెల్ ఫోన్లతో ప్రత్తిపాడు పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు పెదా్దపురం డిఎస్పి లతా కుమారి తెలిపారు. సోమవారం ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సం దర్భంగా ఆమె మీడియాతో మాట్లా్లడుతూ ముం దస్తు సమాచారం మేరకు ధర్మవరం గ్రామ శివారు తమ్మయ్య చెరువు, మామిడితోట రేకులషెడ్‌లో అక్రమంగా నిల్వ ఉంచిన మూడు లక్షలు విలువ చేసే 60 కిలోల గంజాయితో ఇద్దరు వ్యక్తులు రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని అలాగే మరొకరు పరారిలో ఉన్నట్లు తెలియజేశారు. ముదా్దయిలు కిర్లంపూడి మండలం సింహాద్రి పురం గ్రామానికి చెందిన కందా సూర్యనారాయణ, ధర్మవరం గ్రామానికి చెందిన వనం ఏసుబాబులను అదుపులోకి తీసుకన్నామని అలాగే సింహాద్రిపురం గ్రామానికి చెందిన మొగలి మణికంఠ పరారీలో ఉన్నారని ఆమె తెలిపారు. పాడేరు ఏజన్సీ ప్రాంతం నుండి గంజాయి తీసుకొచ్చి విక్రయాలు చేసు్తన్నట్లు తెలియజేశారు. యువత చెడు వ్యసనాలకు బానిసలై అక్రమ ధనార్జనే ధ్యేయంగా ఇటువంటి అసాంఘిక కార్యకలా పాలకు పాల్పడుతున్నట్లు యువత, ప్రజలు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉండాలని ఆమె కోరారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన సిఐ శేఖర్‌బాబును, ఎస్సై పవన్‌కుమార్లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో సిఐ, ఎస్సై, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




సీఎం చంద్రబాబుకు క్రిటికల్ కేర్ అంబులెన్స్ అప్పగిస్తున్న పర్వతనేని ఫౌండేషన్

# ఆరోగ్యసేవా రంగాల్లో స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములు కావాలి: సీఎం చంద్రబాబు

## ప్రభుత్వానికి క్రిటికల్ కేర్ అంబులెన్స్‌ను అందజేసిన పర్వతనేని ఫౌండేషన్

**విజయవాడ,జూలై15,ప్రభాతవార్తప్రతినిధి:** వైద్య ఆరోగ్య సేవా రంగాల్లో ప్రభుత్వం అంకిత భావంతో చేస్తున్న కృషిలో స్వచ్ఛంద సంఘాలు భాగస్వామ్యం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు.పేద ప్రజలకు అత్యవసర సేవలు అందించే దిశలో తమ ప్రభు త్వం కీలకంగా వ్యవహరిస్తోందన్నారు.తమ ప్రయత్నానికి ప్రజలనుంచి సహకారం అవస రమన్నారు. కేంద్రమాజీ మంత్రిదివంగత పర్వతనేని ఉపేంద్ర 88వ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి పర్వతనేని ఫౌండేషప్ తరపున అత్యాధునిక అంబులెన్స్‌ను అందజేసారు. ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో పర్వతనేని ఫౌండేషన్-లుగాంగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రతనిధులు ఈ వాహనాన్ని సీఎం చంద్రబాబు సమక్షంలో ప్రభుత్వానికి అప్పగించారు.ఈ సందర్భంగా సీఎం మా ట్లాడుతూ క్రిటికల్ కేర్ వైద్యంలో కీలకంగా పనిచేసే అంబులెన్స్‌ను ప్రభుత్వానికి అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. పర్వతనేని ఉపేంద్ర ఉత్తమ వ్యక్తిత్వం కలిగిన వారన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ సమయంలో పార్టీ ప్రధానకార్యదర్శిగా పనిచేసిన ఉపేంద్రతో తనకున్న అనుబంధాన్ని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు.పర్వతనేని ఉపేంద్ర తనయుడు, టీడీపీ నాయకుడు వివేక్ ఆనంద్ ఈ విషయాన్ని మీడియాకు వివరించారు.

# ఆ కాల్స్ నమ్మారో,మీ కొంప కొల్లేరే!

## రాజధాని ప్రాంతంలో సైబర్‌నేరగాళ్ల మోసాలు

**విజయవాడ,జూలై15,ప్రభాతవార్తప్రతినిధి:** "మీకో కొరియర్ వచ్చింది.అందులో మాదక ద్రవ్యాలున్నాయి.మీ మీద కేసు నమోదు చేస్తున్నాం, కేసులేకుండా ఉండాలంటే మీరు మాకు ఇంత డబ్బు చెల్లించాల్సిందే" నంటూ ఫోన్ కాల్స్ వస్తాయి,వాటి విని బెదిరిపోయారో సరి,మీ ఖాతాలో డబ్బు సున్నా అవుతుంది.ఇటువంటి పరిస్థితులు ఇప్పుడు రాష్ట్రమంతటా ఉన్నాయి. ఈ కాల్స్‌వస్తున్న సందర్భంలో అధికారిక లోగొలు డిస్‌ప్లే కావడంతో వాటిని స్వీకరించిన వారు ఇబ్బంది పడుతున్నారు.రాష్ట్రమంతటా ఇదే తరహాలో సైబరు నేరగాళ్ళు విజృంభిస్తున్నారు. ఏపీ రాజధాని విజయవాడ(అమరావతి) పోలీసు కమీషనరేట్ పరిధిలో గత 10రోజుల వ్యవధిలో సైబర్ నేరగాళ్ళ బారిన పడి రూ.లక్షల్లో డబ్బులు పోగొట్టుకుని పోలీసులను ఆశ్రయించారు.విజయవాడ భవానిపురం ప్రాంతానికి చెందిన మహిళను కొరియర్ పేరుతో సైబర్ నేరగాళ్ళు మోసగించారు. మీకు వచ్చిన పార్శిల్‌లో మత్తు పదార్థాలు ఉన్నాయని భయపెట్టారు. ముంబై క్రైం పోలీసుల పేరుతో ప్రశ్నలతో భయపెట్టారు.దాంతో భయపడిన బాధితురాలు రెండు ధఫాలుగా రూ.32లక్షలు సమర్పించుకుంది. నందిగామకు చెందిన మహిళలను మోసం చేసారు.బ్యాంక్ నుంచి లింక్‌పంపుతున్నామని చెప్పగా, ఆ లింక్‌ను క్లిక్ చేసి వెంటనే రూ.5లక్షలు పోగొట్టుకుంది.సీఎం చంద్రబాబు వ్యక్తిగత కార్యదర్శినంటూ పలువురు ఉన్నతాధికారులకు గత వారంలో ఫోన్లు వెళ్ళాయి, వాట్సాప్ డీపీగా సీఎం చంద్రబాబుతో దిగిన ఫోటో పెట్టి కాల్స్ చేసారు. ఈ విషయం గతంలో సీఎం చంద్రబాబుకు కార్యదర్శిగా పనిచేసిన పెండ్యాల శ్రీనివాసరావు దృష్టికి తీసుకుని వెళ్ళడంతో ఆయన సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేసారు.ఎప్పటికప్పుడు నేర విధానాలు మార్చేసుకుంటూ జనం మీద వల విసురుతున్నారు. అందమైన అమ్మాయిలతో వీడియో కాల్స్ చేయించి, సామాజిక మాధ్యమాల్లో నకిలీ ఫ్రెండ్ రిక్వెస్ట్‌లు పెట్టించి యువతను ఉచ్చులోకి లాగి, అందినకాడికి దోచేస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోను ఈ సైబర్ మోసాలతో వేల మంది నష్టపోతున్నారు.

ఇలాటి నేరాలపై అవగా హన, వాటి బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవడమే దీనికి నివారణ మార్గమని..సైబర్ నిపుణులు, పోలీసు అధికారులు సూచిస్తున్నారు. పంజాబ్,చతీష్‌గడ్, హైదరాబాద్ వంటి ప్రాంతాల్లో నర్సింగ్ విద్యార్థినిలుగా ఉన్నట్లు కొందరు ఫెస్‌బుక్‌లో రిక్వెష్టులు పెడతారు.తరువాత వారు నగ్నకాల్స్ చేస్తారు.వీటిని చూసి నమ్మితే గోవిందే,మిమ్మల్ని ట్రాఫ్‌లో వేసి ముంచేస్తారు.

మరో విషయం బ్యాంకులు ఏవీ కుడా లావాదేవీల కోసం ఫోన్ మేసేజ్‌లు ఇవ్వడం,లింక్‌లు పంపడం చేయవు. సైబర్‌నేరగాళ్ళ విషయంలో అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

# తిరుమల సమాచారం

## కేసుల నుండి విముక్తి కల్పించండి!



### అవకాశమిస్తే రుణపడి ఉంటా

### టిటిడి మాజీ ప్రధాన అర్చకుడు రమణదీక్షితులు సర్కార్‌కు విన్నపం

**తిరుమల,జులై 15ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానమ్ గత పాలన అధికారులు (పూర్వ ఇఒలు)తనపై పెట్టిన అక్రమ కేసుల నుండి విముక్తికల్పించాలని తిరుమల శ్రీవారిఆలయ మాజీ ప్రధాన అర్చకుడు డాక్టర్ ఏవి రమణదీక్షితులు రాష్ట్రంలోని టిడిపి సారధ్యంలో ఉన్న కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దేవునికి కైంకర్యాలుచేసుకునే అవకాశం కల్పించాలని వేడుకున్నారు. ఈఅవకాశం ఇస్తే ప్రభుత్వానికి రుణపడి ఉంటానని పేర్కొన్నారు. ఎక్స్‌వేదికగా రమణదీక్షితులు రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి చంద్రబాబుకు విన్నవించుకున్నారు. తనపై గతంలో పెట్టిన కేసులను నూతన ప్రభుత్వం తొలగించి ఉపశమనం కల్పించాలని వేడుకున్నారు. గతప్రభుత్వ హయాంలో కొందరిపై పెట్టినకేసులు నుండి విముక్తి కల్పించనున్నట్లు టిడిపి సారధ్యంలోని కూటమి ప్రభుత్వం ప్రకటించిన నేపధ్యంలో రమణదీక్షితులు ఎక్స్‌వేదికగా విన్నవించారు. ప్రభుత్వం అలా ప్రకటించడం గొప్ప విషయమన్నారు. కాగా 2018లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వంలోని టిటిడి ధర్మకర్తలమండలి, టిటిడి ఇఒ ఆలయ ప్రధాన అర్చకుడు రమణదీక్షితులును 60ఏళ్ళ పదవీవిరమణ పేరుతో ఇంటికి పంపిన విషయం విదితమే. దీనిపై అప్పట్లో ఆయన టిడిపి ప్రభుత్వం, టిటిడిపై పెద్ద దుమారం రేపాడు. ఏకంగా తిరుమల ఆలయంలో గుప్త నిధులకు తవ్వకాలు చేపట్టారని, ఆలయంలో గులాబీ రంగు వజ్రం మాయమైందని, స్వామివారి నిధులు పక్కదారి పట్టించారని, కైంకర్యాలు సరిగా చేయడం లేదని ఇతర రాష్ట్రాల్లోకెళ్ళి ప్రెస్‌మీట్లు పెట్టి మరీ ఆరోపణలు గుప్పించారు.గత వైసిపి ప్రభుత్వంలోని పెద్దలతో చట్టపట్టాలు వేసుకుని ఏకంగా మాజీ సిఎం వైఎస్ జగన్‌తో కూడా అంటకాగారు. ఇప్పుడు గత ప్రభుత్వం దీక్షితులు వ్యవహారాన్ని పట్టించుకోకపోగా గౌరవ ప్రధాన అర్చకుడిగా నియమించింది. అయినా ఆ తరువాత పూర్తిగా విస్మరించింది. ఈ నేపథ్యంలో తాజాగా రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం రమణ దీక్షితులు విషయంపై ఎలా స్పందిస్తుందో చూడాల్సిందే.

## స్వామివారి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలి

### భారత్ బయోటెక్ ఎండి సుచిత్ర ఎల్లా



**తిరుమల,జులై 15ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని స్వామివారిని వేడుకున్నట్లు భారత్ బయోటెక్ ఎండి సుచిత్ర,ఎల్లా కృష్ణ తెలిపారు. సోమవారం ఉదయం కుటుంబంతో కలసి వీళ్ళ ఆలయంలోనికి చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అంద జేశారు.

## వెంకన్న ఆశీస్సులతో తెలుగుప్రజలకు మంచిజరగాలి: కొప్పుల



**తిరుమల,జులై 15ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలు ఆనందంగా ఉండాలని, అందరికీ మంచిజరగాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలంగాణ మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్‌లో కుటుంబంతో కలసి స్వామివారిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తిరుమలలో ఎఫ్ఎస్ఎస్ఎఐ పరిశోధనశాల

### ముడిసరుకుల నాణ్యత ప్రత్యేక పరిశీలన: టిటిడి ఇఒశ్యామలరావు



**తిరుమల,జులై 15ప్రభాతవార్తప్రతినిధి:** అన్నప్రసాదాల తయారీ ముడిసరుకులు నాణ్యత పరిశీలనకు తిరుమలలో ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్స్ ఆఫ్ ఇండియా సహకారంతో అత్యాధునిక పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు టిటిడి ఇఒ జె.శ్యామలరావు తెలిపారు. ఇందుకు ఆ సంస్థ అధికారులు సుముఖత తెలిపారన్నారు. ప్రతి రోజూ తిరుమలకు లక్షన్నరమంది భక్తులు వస్తున్నారని, వారికి రుచిగా శుచిగా నాణ్యతతో అన్నప్రసాదాల తయారీకి వినియోగించే ముడిసరుకులు నాణ్యతవి ఉండేలా చూస్తామన్నారు. వీటిని పరిశీలించేందుకు ప్రత్యేక పరిశోధనశాల ఏర్పాటు అవసరమన్నారు. సోమవారం సాయంత్రం టిటిడి పరిపాలన భవనంలో టిటిడి జెఇఒలు గౌతమి,వీరబ్రహ్మం, న్యూఢిల్లీకి చెందిన ఎఫ్ఎస్ఎస్ఎఐ సిఇఒ కమలవర్ధన్‌రావు, రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ పూర్ణచంద్రరావు, ఫుడ్‌సేఫ్టీ అధికారి రవీంద్రారెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ బాలునాయక్,టిటిడి సిఇ నాగేశ్వరరావుతో కలసి సమీక్షించారు. తిరుమలలో అన్నప్ర సాదాలు, జలప్రసాదం అంశాలపై జాగ్రత్తలు, నాణ్యత పెంచడానికి దోహదపడు తుందన్నారు. అన్నప్రసాదంలో పనిచేసే సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. తిరుమలలో ప్రత్యేకంగా ల్యాబ్ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని జెఇఒ గౌతమిని ఆదేశించారు.



## వెంకన్న సేవలో నేతలు

**తిరుమల,జులై 15ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని సోమవారం ఉదయం మాజీ మంత్రి నక్క ఆనందబాబు, ఏలూరు ఎమ్మెల్యే సాంబశివరావు దర్శించుకున్నారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందుకున్నారు.

## సింగపూర్‌లో ఘనంగా ఎన్టీఆర్ జయంతి

**అమరావతి, జూలై 15, ప్రభాతవార్త ప్రతినిధి:** సింగపూర్‌లో 'టిడిపి ఫోరం సింగపూర్' ఆధ్వర్యంలో టిడిపి వ్యవస్థాపకుడు, మాజీ సిఎం ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర, తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు హాజరయ్యారు. గోరంట్ల మాట్లాడుతూ, సామాజిక రాజకీయ, ఆర్థిక సంస్కరణలకు నాంది పలికిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. ఆయనతో తనకు అనుభవాలను పంచుకున్నారు. పేదలకు కూడు, గుడ్డ, నీడ ఇలా దేశానికే సంక్షేమం పరిచయం చేసిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. అందరూ చంద్రబాబు సారధ్యంలో రాష్ట్ర పునర్నిర్మాణంలో పాల్పంచుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి 800 మందికి పైగా ఎన్టీఆర్ అభిమానులు హాజరయ్యారు.



వార్త

ఒకదేశం నిజమైన సంపద, ఆ దేశపు స్త్రీ పురుషులలోనే ఉంది. వారు అల్పులు, అనారోగ్యవంతులు, అసంతృప్తులు అయితే అది బీద దేశంగానే ఉంటుంది. వారిది బీదజాతి.

-రిచర్డ్ ఆల్డింగ్టన్

# హిమాలయదేశంలో తప్పని 'అనిశ్చితి'!

హిమాలయ దేశంలో మరోసారి రాజకీయ అనిశ్చితి పెరిగిపోయింది. ఈవారాంతంలోనే జరిగిన విశ్వాసపరీక్షలో ప్రస్తుతప్రధాని పుష్పకమాల్ దహల్ ప్రచండ ఓటమి పాలయ్యారు. అధికార కూటమి గట్టెక్కుతుందని భావిస్తే ఘోరంగా ఆయనకు అనుకూలంగా ఓట్లు వచ్చాయి. 239 ఏళ్ల రాజరిక వ్యవస్థను దించేసి 2008లో కెపిశర్మ ఓలి ప్రభుత్వం ఏర్పాటు అయింది. అప్పటినుంచి 14సార్లు ప్రభుత్వాలు మారాయి. 275 మంది సభ్యులున్న పార్లమెంటులో విశ్వాసపరీక్షలో నెగ్గాలంటే 138 ఓట్లు కనీసం రావాలి. అయితే కేవలం 63 ఓట్లు మాత్రమే ప్రచండకు లభించడంతో ఆయన తన ఓటమిని అంగీకరించక తప్పలేదు. ఆయనకు వ్యతిరేకంగా 194 ఓట్లు పోల్ అయ్యాయని ఎంతమేర వ్యతిరేకత ఆయనపై పెరిగిందో ఇట్టే అర్థంఅవుతుంది. దీనికి తోడు చైనాతో అంటకాగడం నేపాల్ స్వయంప్రతిపత్తిని అగ్రరాజ్యాలకు తాకట్టుపెడుతున్నారన్న ఆరోపణలు ఆయనపై పెరిగిపోయాయి. పర్యాటక వనరులే ప్రధాన ఆదాయంగా ఉన్ననేపాల్‌లో గత ఏడాదినుంచి రాజకీయ అనిశ్చితి, అస్థిరత పెరిగిపోయింది. ఫలితంగా ప్రభుత్వాలు మారుతున్నాయి. సంకీర్ణ కూటమిగా ఏర్పడిన పుష్పకమాల్ ప్రభుత్వానికి కెపిశర్మ ఓలి ఆధ్వర్యంలోని కమ్యూనిస్టు యూనిఫైడ్ మార్క్సిస్టు లెనినిస్ట్ పార్టీ గతవారంలోనే మద్దతును ఉపసంహరించింది. అధికార మార్పిడికి అంగీకరించకపోవడంవల్లనే యుఎంఎల్ తన మద్దతును ఉపసంహరించిందని అంచనా. గతంలో రెండుసార్లు ప్రధానిగా కొనసాగిన ఓలి ఈసారి నేపాల్ కాంగ్రెస్‌తో అధికార మార్పిడి ఒప్పందం చేసుకున్నారు. మాజీ మావోయిస్టు రెబెల్‌గా పేరున్న పుష్పకమాల్ అధికారంలోకి వచ్చినప్పటినుంచి రాజకీయ అనిశ్చితినే ఎదుర్కొంటున్నారు. స్థూల ఆర్థికవ్యవస్థ పతనం దిశగా అడుగులు వేసింది. చైనాతో ప్రాజెక్టులకు సంబంధించి ఒప్పందాలు కేబినెట్‌తో నిమిత్తం లేకుండా ప్రచండ అన్నీ తానేఅయి ఆమోదించారన్న అపవాదులు ఆయన్ను చుట్టుముట్టాయి. దీనికితోడు ఉపాధి వనరులు కరవై నిరుద్యోగ యువత ఇతర దేశాలకు ఉపాధికోసం తరలిపోతున్నారు. అలాగే దేశంలో మతపరమైన వివాదాలు కూడాపెరిగాయి. పర్యాటకరంగ పరంగా ఎంతో ప్రాముఖ్యత కలిగిన నేపాల్‌కు గణనీయంగా విదేశీ పర్యాటకులు వస్తుంటారు. ప్రత్యేకించి హిమాలయ పర్వ తారోహణకు ఎక్కువమంది ఎంతో ఆసక్తితో వస్తుంటారు. దేశంలోని రాజకీయ అనిశ్చితి, ప్రభుత్వ అస్థిరత కారణంగా పర్యాటకుల రాకకూడా గణనీయంగా తగ్గడంతో జాతీయాదాయం తగ్గుతున్న సంకేతాలు వెలువడ్డాయి. వీటన్నింటి నేపథ్యంలో అధికార మార్పిడి ఒప్పందాన్ని ఉల్లం ఘించారన్న ఆరోపణలతో ప్రధాని పుష్పకమాల్‌పై అవి శ్వాస తీర్మానానికి బలమైన పునాదులు పడ్డాయి. అనుకున్నదే తడవుగా అమలుకావడంతో ప్రచండ తన ఓటమిని అంగీకరించకతప్పలేదు. వాస్తవానికి 2022 డిసెంబరులో ప్రధానిగా మూడోసారి పగ్గాలు చేపట్టినప్పటి నుంచి దహల్ తన సంకీర్ణ భాగస్వాములను మూడుసార్లు మార్చారు. ఐదుసార్లు అవిశ్వాసం ఎదుర్కొన్నారు. చివరకూ ఈ వారంలో జరిగిన అవిశ్వాస తీర్మానంపై జరిగిన ఓటింగ్‌లో పదవినుంచి దిగిపోవాల్సి వచ్చింది. ప్రజాస్వామ్య సూత్రాలకు వ్యతిరేకంగా తనపై అవిశ్వాసం ప్రవేశపెట్టారని 2027లో జరిగే ఎన్నికల్లో ప్రజలు మళ్లీ తనకే పట్టం కడతారని ప్రచండ ధీమావ్యక్తంచేసినా ప్రస్తుతం అధికార మార్పిడిలో ఇపుడు కెపిశర్మ ఓలి, నేపాలి కాంగ్రెస్ అధినేత షేర్‌బహాదూర్ దేవ్‌బా కూటములే అధికారం చేపట్టనున్నాయి. ఓలి పార్టీకి 78 మంది, ఎన్సీకి 89 మందిసభ్యుల బలంఉంది. దీనితో అధికార మార్పిడికి ముందే తమమద్దతును కూడగట్టుకున్న ఓలి ప్రధాని పదవి చేపడుతున్నట్లు ప్రకటించేసుకున్నారు. దేశ అధ్యక్షుడు రామచంద్ర ఫౌడెల్ 48గంటల్లోపు తమ బలం నిరూపించుకోవాలని కొత్తకూటమికి గడువు విధించారు. దీనితో ముందుగా కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం ముందు18 నెలలపాటు కెపిశర్మ ఓలి, తర్వాత పార్లమెంటు గడువు ముగిసేంతవరకూ షేర్‌బహాదూర్‌లు ప్రధానులుగా కొనసాగాలన్న ఒప్పందం తెరపైకి తెచ్చారు. అందువల్లనే ప్రభుత్వం ఏర్పాటుపై ధీమా వ్యక్తం అవుతోంది. నేపాల్‌లో తరచూ ఎదురవుతున్న ఈ అవిశ్వాసాలు దేశ అభివృద్ధిపై ప్రభావం చూపిస్తున్నాయనడంలో సందేహంలేదు. ఒకవైపు యుఎంఎల్ అధినేత ఓలి, ఎన్సీ అధినేత దేవ్‌బాలు కేవలంగ్రాంట్లు మాత్రమే అంగీకరించాలని, రుణాలు ఎట్టిపరిస్థితుల్లోను చైనా నుంచి తీసుకోకూడదని దీనివల్ల దేశ భూభాగంలోనికి చొరబడి విస్తృతంగా చైనా విస్తరణవాదం అమలుచేస్తుం దని హెచ్చరికలు చేస్తూనేవచ్చాయి. అయినా కూడాప్రచండ తన దారిలో తను ఏకపక్షంగా పోవడంతో ఆయనకు ఓటమి అనివార్యమైంది. ఓపక్క చైనా ఫోకస్, మరోపక్క మతపరమైన వివాదాలు, గోవధలు పెరగడం ఇంకా అనుకోని ప్రకృతి వైపరీత్యాలు కూడా వరుసగా ఎదుర్కొన్న నేపాల్ ప్రస్తుత అధికార కూటమికి తమకు ప్రతికూలత ఎదురవుతున్నదని గుర్తించినా అధిగమించడంలో ప్రచండ విఫలం అయ్యారు. దీనికితోడు పొరుగుననే ఉన్న చైనా, భారత్‌లతోపాటు అమెరికానుంచి కూడా భౌగోళికంగా సవాళ్లు ఎదురవుతున్నాయి. వీటన్నింటినీ సర్దుబాటు చేసుకుంటూ ప్రస్తుతం అధికారపగ్గాలు చేపట్టే యుఎంఎల్, ఎన్సీ కూటమి నేపాల్‌ను ప్రగతిపథంలోకి తీసుకెళ్లగలదా లేక మళ్లీ అస్థిరత తప్పదా అన్న సందేహాలు నేపాల్ పౌరుల్లో గూడుకట్టుకుంటున్నదనడంలో ఎలాంటి సందేహంలేదు.

క్రమ శిక్షణ నుంచే జీవితం తన విలువను పొందుతుంది. కాబట్టి జీవితపు క్రమశిక్షణ అన్నది జీవితం కంటే చాలా అమూల్యమైనది.



తిరువల్లువర్

పొగిడేవారు లేనప్పుడు కష్టాలు చుట్టుముట్టినప్పుడు మనల్ని మనం బాగా తెలుసుకోగలం.



శామ్యూల్ జాన్సన్

## ప్రజావాక్కు



### ఆకాశాన్ని అంటిన టమోట ధర

ఎవ్వరూ ఊహించనిరీతిలో ఈమధ్యకాలంలో ఉల్లిని తల దెన్నేరీతిలో టమోటాధరలు ఒక్కసారిగాఆకాశాన్ని అంటాయి. దాంతోసామాన్య, మధ్యతరగతి ప్రజానీకం భగ్గుమంటున్న టమోట ధరను చూసి బెంబేలు ఎత్తిపోతున్నారు. ముఖ్యంగా ఈ టమోట ధరలు కనివినీ ఎరుగని రీతిలో గతంలో ఎన్నడూ లేని విధంగా నిన్న మొన్నటివరకు కిలో టమోట ధర ఏకంగా 160 రూపాయలకు చేరుకొని దేశవ్యాప్తంగా ఆల్‌టైమ్ రికార్డు సృష్టించింది అనే మాట సత్యదూరం కాదు. ఇప్పుడు అంటే ప్రస్తుతం పరిస్థితుల్లో కూడా టమోటా ధర 80రూపాయల నుంచి 100 మధ్యలో ఉంది అనేమాట అక్షరసత్యం. కొంత మంది ఏమో ఈ టమోట ధర ధాటికి తట్టుకోలేక టమో టను వాడటం సైతం మానివేస్తున్నారు.

-బుగ్గున మధుసూదనరెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

### హాస్టళ్లను సంస్కరించాలి

నిరుపేద విద్యార్థులకు ఉత్తమవిద్యతోపాటు వసతి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం సంక్షేమహాస్టళ్లను ఏర్పాటు చేసింది. పాలకులనిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణలోపంతో సంక్షేమ హాస్టళ్లు సమస్యలకు నిలయాలుగా మారాయి. దశాబ్దాల క్రితం నిర్మించిన భవనాల్లోనే నేటికీ వసతి గృహాలను కొనసాగిస్తున్నారు. ఎప్పుడు కూలుతాయోనని భయం గుప్పిట్లో విద్యార్థులు కాలం వెళ్లదీస్తున్నారు. మరి కొన్ని చోట్లఅద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా గదులు, మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా భావిభారత పౌరులను తీర్చిదిద్దే సంక్షేమ హాస్టళ్లను చక్కదిద్దాలి.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

### చెరువు భూముల రీసర్వే జరగాలి!

రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో గత అయిదు సంవత్సరాలుగా చెరువులు, కుంటలు ప్రభుత్వ పెద్దల సహకారంతో ఆక్రమణలకు గురైనా రెవెన్యూ అధికారులు పట్టించుకోలేదు. కొన్ని చోట్ల వారి సహకారంతో కూడా ఆక్రమణలు చోటుచేసుకున్నాయి. చెరువులు ఆక్రమణలకుగురైతే పర్యావరణ సమతుల్యం దెబ్బతినడమే కాకుండా నీటి వనరులు లేకుండాపోయే ప్రమాదం ఉంది. భూగర్భజలాలు అడుగంటి తీవ్ర నీటికొరత ఎదుర్కోవలసిన దుస్థితి.

-జి. రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### సిపిఎస్‌ను రద్దు చేయాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ ఉద్యోగులకు జిపిఎస్ అమలు చేస్తూ రాజపత్రం విడుదల పట్ల సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. సిపిఎస్ రద్దు చేసి పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఉద్యోగ, ఉపాధ్యాయులు కోరుతుంటే దానికి విరుద్ధంగా గత ప్రభుత్వం జిపిఎస్ అమలు చేస్తాననిచెప్పింది. దీంతో తరువాత ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు చేసిన వివిధ పోరాటాలు ఫలితంగా తాత్కాలికంగా జిపిఎస్ జీవోను విడుదల చేయకుండా నిలిపివేసింది. కానీ ఇప్పుడు పాతతేదీతో ప్రస్తుత ప్రభుత్వం జిపిఎస్ అమలు చేస్తూ రాజపత్రాన్ని విడుదల చేయడం దుర్మార్గమైన చర్య. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి. 2023 అక్టోబరు నుంచి సిపిఎస్ ఉద్యోగులందరినీ జిపిఎస్‌లోకి తెస్తూ రాజపత్రాన్ని ఇప్పుడు విడుదల చేయడం ఉపాధ్యాయులను మోసం చేయడమే.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

### అతి వద్దు

ఇటీవల కాలంలో సోషల్ మీడియా మానవ జీవితంలో ఎంతో ప్రభావాన్నిచూపిస్తుంది. అది రెండువిధాలుగాఉంటుంది. మంచి విషయాలువిజ్ఞానం వినోదంకోసం ఒక విధానం. సొల్లు కబుర్లు పనికిరాని మాటలుచేతలు గాసిప్స్ అశ్లీల ఫొటోలు వీడియోలు వగైరా. మొన్న చిన్నారిపై యూటబర్ చేసిన అసభ్య కామెంట్స్ ఎంతగానో అందరినీ బాధించాయి. ఇలా యూట్యూబ్‌లో కామెంట్స్‌కి హద్దులు లేకుండా పోతుంది. ఎవరు ఏమనుకున్నా నాకేం అని కొందరు హద్దులు దాటి వ్యక్తిగతంగా అసభ్య పదజాలంతో కామెంట్స్ చేస్తున్నారు పేరున్న వారిపై ఇష్టానుసారంగాఇలాకామెంట్స్ ట్రోల్స్‌చేయడంవల్ల ఉపయోగం ఏమిటి? ఇలాంటి వారిపై కేంద్రం కఠినంగా వ్యవహరించాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలి

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్ పోస్టులను భర్తీచేయకపోవడం వల్లఆయా పాఠశాలల ఉపాధ్యాయులే వంతులవారీగా గదులు శుభ్రం చేసుకునే పరిస్థితి వచ్చింది. గత సంవత్సరం మాత్రం ఆయా గ్రామపంచాయతీ సిబ్బందిని పాఠశాలల శుభ్రత కోసం కేటాయించారు. ఈసారి అయిన రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తక్షణమే స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలి.

-కె. సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# తిరుమల ఆన్‌లైన్ కష్టాలు తీరేదెన్నడు?

**దర్శనం గదుల టికెట్లను నెల మొత్తానికి ఒకేరోజు విడుదల చేయకుండా ఇంతకు ముందు లా రోజువారీగా 60రోజుల ముందుగా దర్శనం, వసతి బుక్ చేసుకునే విధానాన్ని తిరిగి ప్రవేశపెట్టాలి. దర్శనం టికెట్టుతోపాటే వసతి కూడా పొందే సౌకర్యాన్ని కలిగించాలి. కోవిడ్ సమయంలో లక్కీడిప్లో కేటాయించబడిన సేవలను లాక్‌డౌన్ వలన ఏ ఒక్క భక్తుడు ఉపయోగించలేకపోయారు. వారికి మరలా అవకాశం ఇవ్వాలని చాలామంది కోరుతున్నారు. కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. సాక్షాత్తు ముఖ్యమంత్రి స్వామివారిని దర్శించుకున్న సందర్భంలో తిరుమల నుండే ప్రక్షాళన చేస్తామని ప్రకటించారు. కొత్త కార్యనిర్వహణాధికారి తీసుకుంటున్న నిర్ణయాలను భక్తులు స్వాగతిస్తున్నారు.**

డి.జయరామ్

కలియుగ వైకుంఠంగా పిలువబడుతున్న తిరుమలలో కొలువై ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని జీవితంలో ఒక్కసారైనా దర్శించుకోవాలని భక్తులు భావిస్తారు. కానీ గత నాలుగు సంవత్సరాలుగా తిరుమల తిరుపతి దేవస్థానం తీసుకున్న నిర్ణయాలు భక్తుల మనోభావాలు దెబ్బతినేలా చేశాయి. కొత్త ప్రభుత్వం ఈ సమస్యలను పరిష్కరిస్తుందని భక్తులు గంపెడాశలతో ఎదురు చూస్తున్నారు. పరకామణి అంటే స్వామి వారికి భక్తులు ఎంతో భక్తిపూర్వకంగా సమర్పించిన కానుకలను లెక్కించేస్థలం. స్వామి వారి హుండీలో కానుకలను లెక్కించి ఆ వివరాలను శ్రీనివాసునికి నివేదించడం అనాదిగా వస్తున్న ఆచారం. గతంలో పరకామణి స్వామివారి ఆలయం లోపలనే ఉండేది. గత ఫిబ్రవరి నుండి లెక్కింపుని ఆలయం వెలుపల పరకామణి భవనంలో లెక్కిస్తున్నారు. బయట లెక్కించడానికి తిరుమల తిరుపతి దేవస్థానం చెప్తున్న ప్రధాన కారణం లోపల స్థలాభావం అని. ఇది సహేతుకమైనదే కావచ్చు. కానీ ఎన్నో యేళ్ల నుండి పరకామణి స్వామివారి సన్నిధిలోనే ఉండేది. దీనిపై పండితుల సలహా తీసుకొని మొదట ఉన్న ప్రదేశంలో ఉంచాలని చాలా మంది భక్తుల మనోగతం. ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లను నెల మొత్తానికి సుమారు డెబ్భై రోజుల ముందు ఒకే రోజు ఒకేసారి ఆన్‌లైన్‌లో విడుదల చేస్తున్నారు. రోజుకు కనీసం ఇరవైవేలు చెప్పున తీసుకున్నా నెల రోజులకు ఆరు లక్షల టిక్కెట్లు ఒకేసారి విడుదల చేయడం వలన సర్వరుపై భారం పడి హైస్పీడ్ అంతర్జాలం గల వారికి మాత్రమే ఈ టిక్కెట్లు దొరుకుతున్నాయి. టికెట్స్ బుక్ చేసే సమయంలో ఏ సైటులో లేని విధంగా ఐదు నుండి ఆరు నిమిషాల కౌంట్‌డౌన్ తరువాత టిటిడే సైట్ ప్రత్యక్షం అవుతుంది. తీరా టికెట్స్ పొందడానికి ప్రయత్నించేటప్పుడు అందుబాటులో ఉన్న టికెట్స్ ఆకుపచ్చ రంగులో కనిపిస్తున్నాయి. టికెట్స్ బుక్ చేద్దామంటే 'మీరు బుక్ చేయడానికి ప్రయత్నిస్తున్న స్లాట్స్ వేరేవారు ప్రయత్నిస్తున్నారు' అని సందేశం చూపెడుతుంది. మళ్లీ మొదటికే రావాలి. ఇవన్నీ దాటినా కూడా ఒక్కోసారి పేమెంట్ ఫెయిల్ అవుతుంది. చివరకు టికెట్స్ దొరకడం చాలా కష్టంగా మారింది. దీనికి కారణం నెల మొత్తానికి ఒకేసారి టికెట్స్ విడుదల చేయడం. గత ఐదు సంవత్సరాల ముందర పరిస్థితులు ఇలా ఉండేవి కాదు. టికెట్లను ఏ రోజుకారోజు యాభై రోజుల ముందు ప్రతీరోజు విడుదల అయ్యేవి. అందరికీ దొరికేవి. ఒకరోజు దొరకకపోతే మరుసటి రోజు ప్రయత్నం చేసేవారు. ఆన్‌లైన్‌లో దొరకని వారుజిల్లా కేంద్రంలో తితిదే కౌంటర్లో పొందేవారు. ఇక వసతి విషయానికి వస్తే చుక్కలు చూపిస్తున్నారు. తిరుమల తిరుపతి రెండు ప్రదేశాల వసతి కూడా నెల మొత్తానికి ఒకేరోజు ఒకేసారి ఏకకాలంలో విడుదల చేస్తున్నారు. ఇక్కడ కూడా పరిస్థితి సేమ్ టు సేమ్. కనీసం తిరుమలలో వసతికి ఒక రోజు, తిరుపతిలో వసతికి ఒక రోజు విడుదల చేయాలనే కనీస అవగాహన తితిదికి లేదా? ముందస్తు వసతి కోసం అడ్వాన్స్‌ను ముందుగానే వసూలు చేస్తున్నారు. వంద రూపాయల గది కోసం ఐదు వందల అడ్వాన్సుతో మొత్తం



ఆరు వందల రూపాయలు ముందుగానే చెల్లించాలి. గతంలో గది తీసుకునే ముందు ఆన్‌లైన్‌లో అడ్వాన్స్ చెల్లించేవాళ్లం. గది ఖాళీ చేసిన తరువాత ఆ అడ్వాన్సు అక్కడే తిరిగి ఇచ్చేసేవారు. ఇప్పుడు అలాకాకుండా బ్యాంకు ఖాతాకు పంపిస్తున్నారు. ఎంత మంది పేదవారు ఆన్‌లైన్‌లో అకౌంట్ నంబర్ ఉపయోగించి వసతి బుక్ చేసుకోగలుగుతారో వారికే తెలియాలి. ఎంతో దూరం నుండి వ్యయప్రయాసలకు ఓర్చుకొని వచ్చే భక్తులు ఆ శ్రీనివాసుని దివ్య మంగళ రూపాన్ని దర్శించుకుంటారు. గతంలో రెండుసార్లు దర్శన భాగ్యం చేసుకునే వీలుండేది. గత నాలుగు సంవత్సరాల నుండి ఒకసారి మాత్రమే దర్శనం ఇస్తున్నారు. గతంలోలా దీనిని పునరుద్ధరించాలి. నడకదారిలో వెళ్తున్న వారు చాలా అగచాట్లు పడుతున్నారు. ఎన్నడూ లేని విధంగా పులిదాడి జరిగింది. అడపాదడపా క్రూరమృగాలు కనిపిస్తూనే ఉన్నాయి. దీనికి శాశ్వత పరిష్కారం ఆలోచించాలి. ఇక నడకదారిలో ఆహార పదార్థాలు ముద్రిత ధర కంటే అధిక ధరకు విక్రయిస్తున్నారు. వీటిని నియంత్రించాలి. వసతి గదుల రేటులు పెంచారు. కానీ సౌకర్యాలు కల్పించడం లేదు. ముందరి భక్తులు వసతిగది ఖాళీ చేసిన తరువాత బ్లాంకెట్లు మార్చడం లేదు. బదులుగా వాడిన వాటినే పరుస్తున్నారు. గదులలో పరిశుభ్రత లేదు. అడిగితే ఎవరూ స్పందించడం లేదు. ఆన్‌లైన్ వసతి గదుల కేటాయింపునకు క్యూఆర్ కోడ్ స్కానింగ్ కొరకు సి.ఆర్.ఓ ఆఫీసుకి వెళ్లాలి. అక్కడ నుండి దూరంలో ఉన్న కాటేజీలకు చేరాలంటే కష్టంగా ఉంటుంది. అలా కాకుండా వివిధప్రాంతాలలో స్కానింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తే బాగుంటుంది. కొండమీద కార్లు, జీపులలో ప్రయాణానికి అధిక ధరలు వసూలు చేస్తున్నారు. వీటిని నియంత్రించాలి. పోనీ ఉచిత బస్సుల్లో పోదామంటే కిక్కిరిసి ఉంటున్నాయి. బస్సుల సంఖ్య పెంచాలి. వెండి వాకిలి నుండి స్వామివారిని దర్శనం చేసేవరకూ తోపులాట జరుగుతుంది. కనీసం రెండు సెకనులు కూడా స్వామివారిని కళ్లారా చూడనివ్వడం లేదు. ఈడ్చేస్తున్నారు. తోపులాట జరగకుండా స్వామివారిని కనులారా దర్శించుకునే ఏర్పాటు కొత్త ప్రభుత్వం చేయాలి. భక్తులు అమృత సమానంగా భావించే స్వామివారి లడ్డూ బరువుతోపాటు నాణ్యత కూడా తగ్గింది. అన్న ప్రసాదంలో నాణ్యమైన భోజనం దొరకడం లేదు. ఈ విషయాలు ఆ మధ్య సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవడం అందరికీ తెలుసు. ఇక కొండ మీద ప్లాస్టిక్ నిషేధం ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ నిషేధించారు. ఇది మంచి నిర్ణయం. కానీ పేరు ఊరూ లేని 750 మిల్లీ లీటర్ల గాజు బాటిల్ ధర 70రూపాయలు. దీనిని ఎంత మంది కొనుక్కోగలరు? తిరుమల హోటళ్లలో రేట్లు చూస్తే ఒక దోస డెబ్భై రూపాయలు. టీ ఇరవై రూపాయలు. భోజనం మూడు వందల రూపాయలు. ఈ ధరలు తగ్గించే ఏర్పాటు చేయాలి. ఇంతకు ముందులా ప్రతీ జిల్లా కేంద్రాలలో తితిదే కౌంటర్స్ ప్రారంభించాలి. అక్కడ ప్రతీరోజూ దర్శనం, వసతి బుక్ చేసుకునే సౌకర్యం కల్పించాలి. దర్శనం గదుల టికెట్లను నెల మొత్తానికి ఒకేరోజు విడుదల చేయకుండా ఇంతకు ముందు లా రోజువారీగా 60రోజుల ముందుగా దర్శనం, వసతి బుక్ చేసుకునే విధానాన్ని తిరిగి ప్రవేశపెట్టాలి. దర్శనంటికెట్టుతో పాటే వసతి కూడా పొందే సౌకర్యాన్ని కలిగించాలి. కోవిడ్ సమయంలో లక్కీడిప్లో కేటాయించబడిన సేవలనులాక్‌డౌన్ వలన ఏఒక్క భక్తుడు ఉపయోగించలేకపోయారు. వారికి మరలా అవకాశం ఇవ్వాలని చాలామంది కోరుతున్నారు. కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. సాక్షాత్తు ముఖ్యమంత్రి స్వామివారిని దర్శించుకున్న సందర్భంలో తిరుమల నుండే ప్రక్షాళన చేస్తామని ప్రకటించారు. కొత్త కార్యనిర్వహణాధికారి తీసుకుంటున్న నిర్ణయాలను భక్తులు స్వాగతిస్తున్నారు. ●

# నాణ్యతలేని నిర్మాణాలతో నవ భారతం సాధ్యమా?

ఐ.ప్రసాదరావు

ఇటీవల బీహార్‌లో పేకమేడల్లా వివిధ వంతెనలు, బ్రిడ్జిలు కూలిపోతున్నాయి. మరోవైపు ఢిల్లీ, జబల్‌పూర్, రాజ్‌కోట్ విమానాశ్రయాల్లో వాలు నిర్మాణాలు పడిపోవడం వంటి సంఘటనలు దేశప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. 'నాణ్యత'పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అసలు పూర్వకాలంలో ఏ రకమైన సౌకర్యాలు, టెక్నాలజీ అందుబాటులో లేని కాలంలో నిర్మించిన అనేక వంతెనలు బ్రిడ్జిలు ఆనకట్టలు దేవాలయాలు పలు నిర్మాణాలు నేటికీ వందల సంవత్సరాలుగా ప్రజలకు సేవలు అందిస్తున్నాయి. మరి నేడు అన్ని రకాల సౌకర్యాలున్నా నిర్మాణాలు పూర్తి అయిన కొన్ని రోజుల్లోనే కూలిపోవడం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. దీనికి ప్రధానకారణం నాణ్యత లేకపోవడం, ప్రతీ విషయంలోనూ అవినీతినాట్యం చేస్తున్నాయి. రాజకీయ ప్రమేయం పెరగడం, అవినీతి అధికారులు బంధుప్రీతి తప్పు చేసిన వారిపై చర్యలు లేకపోవడం, మైనింగ్ వంటివి కారణాలుగా చెప్పుకోవచ్చు. పుట్టిన రోజున మొక్కలు నాటండి, త్వరలో మూడొవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్' మారుతుంది వంటి ప్రజాకర్షక మాటలతో పాలకులు కాలం గడుపుతున్నారు. కానీ అసలు దేశవ్యాప్తంగా ఇటీవల కాలంలో నిర్మించిన కట్టడాలు కూలిపోవడంపై ఏమి చర్యలు తీసుకుంటున్నారో తెలియడం లేదు. రెండు సంవత్సరాల క్రితం గుజరాత్‌లో 'మోర్బీ' బ్రిడ్జి కూలిపోయిన సందర్భంగా 141 మంది మరణించారు. అప్పుడు హడావుడి చేసిన ప్రభుత్వం, అధికారులు ఈ దుర్ఘటనకు కారణమైన వారిపై తీసుకున్న చర్యలుఏవి? అంతా మిథ్యలా కనపడుతుంది. అలాగే బీహార్‌లో రోహ్‌తాస్ జిల్లాలో ఇనుప బ్రిడ్జిని కోసం, ఇనుమును దోచేసిన దుండగులను పట్టుకున్నారా వారిపై చర్యలు ఏవి? ఇటువంటివి అన్ని వ్యవస్థల విఫలమే కదా. ఇకనైనా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. ది నేషనల్ క్రైమ్ రికార్డ్సు బ్యూరో గణాంకాల ప్రకారం గత దశాబ్దకాలంలో దేశవ్యాప్తంగా 250 బ్రిడ్జిలు, గత నలభై యేళ్లలో సుమారు 2000 బ్రిడ్జిలు కూలిపోయాయి అని తెలిపింది. చిన్న చితక వంతెనలు, బ్రిడ్జిలు, ఫుట్‌పాత్ బ్రిడ్జిలు వంటివి కలపకుండా పై దుర్ఘటనలు జరిగాయి. ఇంకా విచిత్రమేమిటంటే 'బక్రా' నదిపై నిర్మించిన బ్రిడ్జి ఓపెనింగ్‌కు ముందేకూలిపోవడం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. నాణ్యత, పర్యవేక్షణ, పర్యావరణం వంటివిపై ఆందోళన కలిగిస్తోంది. ఏదైనా బ్రిడ్జి నిర్మాణం జరిగేటప్పుడు అనేక దశల్లో అనేక మంది అధికారులు, నిపుణులు పర్యావేక్షణ ఉంటుంది. మరి ఇంత పర్యవేక్షణ జరిగినా, కూలిపోవడం ఏమిటి? ఇదే మిలియన్ డాలర్ల ప్రశ్న. అవినీతా.. రాజకీయ జోక్యమా, పర్యావరణ సమస్యలా, పర్యవేక్షణ లోపమా? ప్రభుత్వాలు ప్రజలకు వాస్తవాలు తెలపాలి కదా! కమిటీలు ఏర్పాటు చేసి నివేదికలు ఆధారంగా చర్యలు తీసుకోవాలి. బీహార్‌లోని కగారియామ వద్ద 1717 కోట్లతో నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణదశలోనే కూలిపోవడంఎంత దారుణం? ఎంత మందిపై ఇప్పటివరకూ చర్యలు తీసుకున్నారు. ఇక దేశంలో వివిధ రాష్ట్రాల్లో, ప్రాంతాల్లో వివిధ రకాల రోడ్లు వేస్తున్నారు. గడువు లోపే వేసిన రోడ్డు నుంచి రాళ్లు, కంకర బయటకు వస్తుంది. పగుళ్లు ఏర్పడుతుంటాయి. వీటిపై చర్యలు ఏవి? ఒక్క ముంబయిలోనే ప్రతీ సంవత్సరం కోట్ల రూపాయలు రోడ్లుపై ఏర్పడుతున్న గుంతలు పూడ్చడానికి ఖర్చు చేస్తున్నారు. ఇక ఇటీవలే దేశ ప్రధాన మంత్రిచే ప్రారంభించిన 'అటల్ సేతు' కూడా భారీ పగుళ్ల వస్తున్నాయి అని పలువురుఅంటున్నారు. ఇటువంటి నాణ్యత లేని నిర్మాణాలతో నవభారతం సాధ్యమా? ఇకనైనాపాలకులు ఆలోచించాలి. పారదర్శకతకు పెద్దపీట వేయాలి. అవినీతిపై కొరడా ఝుళిపించాలి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రతి యేటా శాసనసభ్యులకు యమ్.పి.లకు అభివృద్ధి పేరుతో నిధులు మంజూరు చేస్తారు. ఆ నిధులతో చేపట్టిన పనులను పర్యవేక్షించాలి. లోపాలుంటే చర్యలు చేపట్టాలి. ముఖ్యంగా నాణ్యతపై దృష్టి పెట్టాలి. ఆడిటింగ్ పకడ్బందీగా చేయాలి. అక్రమ మైనింగ్ మాఫియాపై కఠినచర్యలుతీసుకోవాలి. పర్యావరణ చట్టాలనుసక్రమంగా అమలు చేయాలి. ప్రభుత్వాధినేతలు, అధికారులు పారదర్శకంగా పనిచేయాలి. నిర్మాణాలు చేపడుతున్న సమయంలో నేడుఅందుబాటులో ఉన్న శాస్త్రసాంకేతిక పరిజ్ఞానంతో పటిష్టంగానిర్మించాలి. ●


# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లకు అడ్డంకులేమిటి?



డాక్టర్ తిరునహరిశేషు

డాక్టర్ తిరునహరిశేషు

దేశంలో 50శాతం కంటే ఎక్కువ జనాభా గల వెనుకబడిన తరగతులకు విద్యా, ఉద్యోగాలలో జాతీయ స్థాయిలోనూ రాష్ట్ర స్థాయిలోనూ రిజర్వేషన్లు అమలు అవుతున్నప్పటికీ చట్టసభలలో కూడా రిజర్వేషన్లు కావాలనే వెనుకబడిన తరగతుల డిమాండ్ దశాబ్దాలుగా నెరవేరని కలగానే మిగిలిపోయింది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత వెనుకబడిన వర్గాలు చట్టసభలలో రిజర్వేషన్లు పొందలేకపోయినారు. కానీ రాష్ట్రాలలోని స్థానిక సంస్థలలో ఆయా ప్రభుత్వాల వెసులుబాటుని బట్టి రిజర్వేషన్లు కల్పించబడినాయి. మహిళలకి చట్టసభలలో రిజర్వేషన్లు కల్పించే మహిళా బిల్లు దశాబ్దాల నిరీక్షణ తర్వాత పార్లమెంటు ఆమోదం పొందిన నేపథ్యంలో చట్టసభలలో రిజర్వేషన్లు కావాలనే వెనుకబడిన తరగతుల డిమాండ్‌పై కూడా దేశవ్యాప్తంగా చర్చ మళ్లీ మొదలైంది. కానీ రెండు తెలుగు రాష్ట్రాల్లో గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిలలో ఉన్న 34 శాతం రిజర్వేషన్లు తగ్గిన నేపథ్యంలో వివాదం మళ్లీ మొదలైంది. వెనుకబడిన తరగతులకి చట్టసభలలో రిజర్వేషన్లు రాకపోగా స్థానిక సంస్థలలో బిసిలకి ఉన్న రిజర్వేషన్లు తగ్గిపోవడంతో వెనుకబడిన వర్గాలు రిజర్వేషన్ల కోసమే కాదు రిజర్వేషన్లను కాపాడుకోవడానికి కూడా పోరాడాల్సిరావడం శోచనీయం. 1994 నుండి స్థానిక సంస్థల ఎన్నికలలో 243 ఆర్టికల్ ప్రకారం బిసిలకు 34శాతం రిజర్వేషన్లను అమలు చేస్తున్నారు. కానీ 2019లో తెలంగాణరాష్ట్రంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో ముఖ్యంగా గ్రామీణపంచాయతీ జడ్‌పిటిసి, ఎంపిటిసి ఎన్నికలలో బిసిల రిజర్వేషన్లను 34శాతం నుండి 22.79 శాతానికి తగ్గించి ఎన్నికలు నిర్వహించారు. అంటే బిసిలు 11శాతం రిజర్వేషన్లు కోల్పోవటం వలన ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న బిసిల స్థానిక నాయకత్వంపై దెబ్బపడిందనే చెప్పాలి. ఈ 11 శాతం రిజర్వేషన్లు తగ్గింపు వలన తెలంగాణలోని 12,769 గ్రామపంచాయతీలలో 1404 గ్రామ పంచాయతీలను 538 జడ్‌పిటిసిలలో 58 జెడ్‌పిటిసిలను 5817ఎంపిటీసిలలో 640 ఎంపిటిసిలను బిసిలు కోల్పోయినారు. 2019లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో అప్పటి తెలంగాణ ప్రభుత్వం బిసి రిజర్వేషన్లను 34 శాతం నుండి 23 శాతానికి తగ్గించి ఎన్నికలు జరిపితే ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం బిసి రిజర్వేషన్లను 42 శాతానికిపెంచి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని హామీ ఇచ్చింది. అయితే ఇదిసాధ్యమా స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిల రిజర్వేషన్లు ఎందుకుతగ్గాయి అనేది ఒక సందేహమైతే బిసిరిజర్వేషన్ల అమలులో అనేకచిక్కుముడులున్నాయి. వాటిని విప్పకుండా స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్లను రక్షించడం కూడా సాధ్యంకాదు. 2019లో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఎస్సీ,





ఎస్టీలకు స్థానిక సంస్థలలో ఇచ్చే రిజర్వేషన్లని 16 శాతం నుండి 27.21శాతానికి పెంచడంవలన సుప్రీంకోర్టు తీర్పుకు లోబడి రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదు. కాబట్టి బిసిల రిజర్వేషన్లు 34 శాతం నుండి 22.79 శాతానికి తగ్గించారు. అంటే రాజ్యాంగంప్రకారంగా ఎస్సీ, ఎస్టీ జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెంచడం వలన, సుప్రీం కోర్టు తీర్పుప్రకారంగా రిజర్వేషన్ల పరిధి 50శాతానికి మించకూడదనే నిబంధన వలన భవిష్యత్తులో కూడా బిసిల రిజర్వేషన్లకు రక్షణలేదనే విషయాన్ని గమనించాలి. సుప్రీం కోర్టు సూచనల మేరకు సంస్థలలో ట్రిపుల్ టెస్ట్ ద్వారా కూడా బిసివర్గాల రిజర్వేషన్లను కాపాడటం సాధ్యం కాక పోవచ్చు. బిసిల వెనుకబాటుకి సంబంధించి ప్రత్యేక బిసి కమిషన్ ద్వారా లెక్కలు తీయాలి. ఆలెక్కల ఆధారంగా కోటాను నిర్ణయించాలి. కోటాను నిర్ణయించే సందర్భంలో ఎస్సీ, ఎస్టీల జనాభా ప్రకారంగా వాళ్లకు రిజర్వేషన్లు కేటాయిస్తూ 50 శాతం పరిధి దాటకుండా కోటా నిర్ణయించాలని ట్రిపుల్ టెస్ట్ చెబుతుంది. బీహారీజాతి ఆధారిత గణన తరువాత బీహార్ ప్రభుత్వం విద్యాఉద్యోగాలలో ఎస్సీ, ఎస్టీ, ఓబిసి, ఎంబిసిలకు ఇస్తున్న రిజర్వేషన్లను 46 శాతం నుండి 65 శాతానికి పెంచినది. కానీ రిజర్వేషన్ల పరిధి50 శాతానికి మించిపోయిందని పాట్నాహైకోర్టు రిజర్వేషన్ల పెంపుకి వ్యతిరేకంగా తీర్పునిస్తూరిజర్వేషన్ల పెంపును కొట్టివేసింది. అయితే బీహార్ ప్రభుత్వం పాట్నా హైకోర్టు తీర్పును చాలెంజ్‌చేస్తూ 60శాతం రిజర్వేషన్ల పెంపుని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చి రిజర్వేషన్ల పెంపును కాపాడాలని సుప్రీం కోర్టుకి వెళ్లింది. బీహార్ పరిణామాలను నిశితంగా పరిశీలిస్తే విద్యా, ఉద్యోగాలలోనైనా స్థానికసంస్థలలోనైనా రిజర్వేషన్ల పరిధి50 శాతానికి మించితే అది న్యాయపరమైన చిక్కులను ఎదుర్కొంటుందనే విషయాన్ని గమనించాలి. 2019 తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా మున్సిపాలిటీలలో కార్పొరేషన్లలో ఎస్సీ, ఎస్టీలకు చెందిన జనాభా పెద్దగా లేకపోవడం వలన బిసిలకు 34శాతం రిజర్వేషన్లు అమలు చేయగలిగినారు. కానీ ఎస్సీ, ఎస్టీ జనాభాఅధికంగా ఉన్న గ్రామపంచాయతీలలోనూ, మండల పంచాయతీల్లోనూ జిల్లా పరిషత్‌లోనూ బిసిలకుగతంలో కేటాయించిన 34శాతం రిజర్వేషన్లను అమలుచేయలేకపోయారు. రాజ్యాంగంనిర్దేశించిన ప్రకారంగా ఎస్సీ, ఎస్టీలకు వారి జనాభాప్రకారంగా రిజర్వేషన్లు కేటాయించాలి. కాబట్టి బిసిలకుఇచ్చే రిజర్వేషన్లను కాపాడటానికి రిజర్వేషన్లపైఉన్న 50శాతంపరిమితిని ఎత్తివేసి తమిళనాడు తరహాలో రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చాలి. లేదా తండాలను గ్రామపంచాయతీలుగా గుర్తించినట్లుగానే 500 ఎస్సీ జనాభా ఉన్న ప్రాంతాలను పంచాయతీలుగా గుర్తించి వాటిని రిజర్వేషన్ల పరిధిలోకి తీసుకురావడం ద్వారా బిసిలకు ఇచ్చే రిజర్వేషన్‌లను కొంతమేరకు కాపాడటానికి అవకాశాలున్నాయి. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా హిస్సేదారి న్యాయలో భాగంగా దేశ వ్యాప్తంగా కులగణన చేపడతామని రిజర్వేషన్లపైఉన్న 50శాతంపరిమితిని ఎత్తివేస్తామనికాంగ్రెస్ పార్టీ హామీఇచ్చింది. కాబట్టి ఈ హామీల ద్వారా రిజర్వేషన్ల విషయంలో బిసిల ప్రయోజనాలను కొంతమేరకు కాపాడటానికి అవకాశంఉంది. రాజ్యాంగపరమైన చట్టపరమైన చిక్కుముళ్లు ఉన్న నేపథ్యంలో స్థానికసంస్థలలో బిసిలకి గతంలో ఉన్న 34 శాతం రిజర్వేషన్లను ఎలా కాపాడగలుగుతారు. కాంగ్రెస్‌పార్టీ హామీ ఇచ్చిన మేరకు 42 శాతం రిజర్వేషన్లు ఎలా ఇవ్వగలుగుతారో వేచిచూడాల్సిందే. 10శాతం ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లకి సుప్రీంకోర్టు ఏవిధంగా రక్షణగా నిలబడిందో రిజర్వేషన్లు పెంచిన బీహార్ ప్రభుత్వానికి పెంచడానికి సిద్ధపడుతున్న తెలంగాణరాష్ట్రానికి కూడాసామాజికన్యాయం కోసం సుప్రీంకోర్టురక్షణగా నిలబడుతుందని ఆశిద్దాం. ●

# మళ్లీ మరుగుతున్న 'కావేరి'




## నేడు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసిన సిఎం స్టాలిన్!

**చెన్నై, జులై15 :** తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల మధ్య వివాదం మరోసారి ముదురుతున్నది. కావేరీ జలాల వివాదం మళ్లీ తెరపైకి వచ్చింది. ఈ విషయంలో కర్ణాటక అవలంభిస్తున్న వైఖరిపై తమిళనాడు సిఎం ఎంకే స్టాలిన్ విమర్శించారు. అంతరాష్ట్ర నదీజలాల వివాదంపై సంబంధించి ఈ నెల 16న అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈనెల 15 నాటికి కర్ణాటకలోని నాలుగు ప్రధాన డ్యామ్‌లలో నీటి నిల్వ టీఎంసీ75.586 టిఎంసిలు ఉండగా.. తమిళనాడు మెట్టూరు రిజర్వాయర్‌లో నీటి మట్టం 13.808 టిఎంసిలు మాత్రమే ఉందని తెలిపారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం.. ఈ సారి తగిన వర్షాలు కురిసే అవకాశం ఉందని.. కావేరి జలాల నియంత్రణ కమిటీ సూచనల మేరకు కర్ణాటక నీటి విడుదలకు నిరాకరించడం తమిళనాడు రైతులకు ద్రోహం చేయడమేన న్నారు. దీన్ని తమిళనాడు ఎప్పటికీ సహించదని స్టాలిన్ స్పష్టం చేశారు. తమిళనాడుకు కావేరి నది నుంచి ప్రతిరోజూ ఎనిమిది వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని కావేరీ వాటర్ రెగ్యులేషన్ కమిటీ కర్ణాటక ప్రభుత్వానికి ఆదేశించిన విషయం తెలిసిందే.

తమిళనాడుకు రాష్ట్ర అసెంబ్లీలోని అన్ని పార్టీల శాసనసభాపక్ష నేతలతో సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు సిఎం స్టాలిన్ పేర్కొన్నారు. భేటీలో వివాదంపై అనుసరించాల్సిన అంశాలపై చర్చించ నున్నారు. సమావేశం 16న ఉదయం 11 గం.లకు సచివాలయంలో జరుగునున్నది. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల మధ్య నదీ జలాల వివాదం 140 ఏళ్లకు పైగా కొనసా గుతున్నది.

కర్ణాటక నదిపై ఆనకట్టు నిర్మించాలని నిర్ణయించగా ..దాన్ని తమిళనాడు వ్యతిరేకించింది. ఈ వివాదం చాలా సంవత్సరాలు కొనసాగగా.. బ్రిటీష్ ప్రభుత్వం జోక్యం చేసుకొని రెండు రాష్ట్రాల మధ్య ఒప్పందం కుదుర్చింది. ఈ ఒప్పందం ప్రకారం .. 556 వేల మిలియన్ క్యూబిక్ అడుగుల నీటిని తమిళనాడుకు, 177 వేల మిలియన్ క్యూబిన్ అడుగుల నీరు కర్ణాటకకు మళ్లించాలని నిర్ణయించారు. కావేరి నది కర్ణాటకలోని కొడగు జిల్లాలో పుట్టి తమిళనాడు గుండా ప్రవహించి బంగాళా ఖాతంలో కలుస్తుంది. నదిలో కొంత భాగం కేరళ, పుదుచ్చేరి సైతం ఉన్నది.

1972లో ఓ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ 1976లో నదీ జలాలకు సంబంధించి నాలుగు రాష్ట్రాల మధ్య ఒప్పందం చేసుకున్న ప్పటికీ నదీ జలాల విషయంలో ఇంకా వివాదం కొనసాగుతూ వస్తున్నది. బ్రిటీష్ ఒప్పందం చేసుకున్నప్పటకీ నదీ జలాల విషయంలో ఇంకా వివాదం కొనసాగుతూ వస్తున్నది. బ్రిటీష్ కాలంలో రిగిన ఒప్పందాన్ని కర్ణాటక పరిగణలో ఇంకా వివాదం కొనసాగుతూ వస్తున్నది. బ్రిటీష్ కాలంలో జరిగిన ఒప్పందాన్ని కర్ణాటక పరిగణ లోకి తీసుకునేందుకు ఆసక్తి చూపడం లేదు. తమిళనాడుమాత్రం ఆ ఒప్పందమే సరైందన భావిస్తుంది.



కాషాయ పాలకులు తప్పు చేసినా

## వేలెత్తి చూపుతాం

### స్వామి అవిముక్తేశ్వరానంద్

**ముంబై, జులై 15:** ప్రధాని నరేంద్రమోడీతో సమావేశంపై జ్యోతిర్‌మఠ్ శంకరాచార్యస్వామి అవిముక్తేశ్వరానంద్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ తన వద్దకు వచ్చి ప్రణామం చేశా రని అన్నారు. తమ దగ్గరికి వచ్చిన వారిని ఆశీర్వదించడం తమ బాధ్యత అని చెప్పారు. అవిముక్తేశ్వరానంద్ సోమవారం ముంబైలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మోడీ తమ శత్రువేమీ కాదని అన్నారు. తాము ఆయన మేలు కోరేవారమని చెప్పారు. మోడీ ఎలాంటి తప్పు చేసినా అప్పుడు కూడా తాము వారిని వేలెత్తి చూపుతామని స్పష్టం చేశారు.

కాగా రిలయన్స్ ఇండస్ట్రీస్ అధిపతి ముఖేష్ అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీ, రాధికా మర్చంట్ వివాహ వేడుకల్లో పాల్గొనేం దుకు ప్రధాని మోడీ ముంబైకి వచ్చిన సంద ర్భంగా స్వామి అవిముక్తేశ్వరానంద్‌ను కలిశారు.



## రష్యా సైన్యానికి హాజీపూర్ బూట్లు

### భారత్ పాదరక్షలకు పెరుగుతున్న డిమాండ్

**వైశాలి, జులై 15:** రష్యా-ఉక్రెయిన్ మధ్య చాలాకాలంగా భీకర యుద్ధం కొనసాగుతోంది. అలాంటి రష్యాలో ఆ దేశ సైనికులు వేసుకునే బూట్లు భారత్‌లో తయారవుతాయన్న సంగతి అతికొద్ది మందికి మాత్రమే తెలుసు. రష్యా సైనికులు ధరించే ఈ బూట్లు బీహార్‌లోని హాజీపూర్‌లో తయారవుతున్నాయి. అసలు అయితే హాజీపూర్ నగరం.. వ్యవసాయ ఉత్పత్తులకు ప్రసిద్ధి. అలాంటి నగరం రష్యా సైనికులకు బూట్లను తయారుచేయడం ద్వారా అంతర్జాతీయ ఖ్యాతిని పొందింది. హాజీపూర్‌లోని కాంపిటెన్స్ ఎక్స్‌పోర్ట్స్ సంస్థ జనరల్ మేనేజర్ సాహిబ్‌కుమార్ రాయ్ మాట్లాడుతూ.. 2018లో ఈసంస్థద్వారా బూట్లతయారీ ప్రారంభించామని తెలిపారు. తొలుత ఈ బూట్లను రష్యాకు ఎగుమతి చేశామని తెలిపారు. ఈ బూట్లను ఆ దేశ వాతావరణానికి అనుగుణంగా తయారు చేసినట్లు వెల్లడించారు. మైనస్ 40 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలను సైతం ఈ బూట్లు తట్టుకుంటాయని చెప్పారు. ఇక ఈ బూట్ల బరువు స్వల్పంగా ఉంటాయన్నారు. వీటిని ధరించడం వల్ల జారిపడే అవకాశం ఉండద న్నారు. ఈ బూట్లకు వాడే సోల్ సైతం ప్రత్యేకత కలిగి ఉంటుందన్నారు.కాంపిటెన్స్ ఎక్స్‌పోర్ట్స్.. బిహార్‌లో ప్రపంచ స్థాయి సంస్థగా ఖ్యాతికెక్కిందన్నారు. తమ సంస్థలో 300 మంది ఉద్యోగులు ఉంటే.. వారిలో 70 శాతం మంది మహిళలే ఉన్నారని తెలిపారు. గతేడాది రూ. 100 కోట్ల విలువైన 1.5 మిలియన్‌ల జతల బూట్లను ఎగుమతి చేశామన్నారు. వచ్చే యేడాది దీనిని 50 శాతం మేర పెంచే ఉద్దేశంతో ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు.

## డికె శివకుమార్‌కు సుప్రీంలో ఎదురుదెబ్బ!

### ఆదాయానికి మించిన ఆస్తుల కేసు



**న్యూఢిల్లీ, జులై 15:** ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో కర్ణాటక ఉపముఖ్యమంత్రి డికె శివ కుమార్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను సుప్రీం కోర్టు కొట్టేసింది. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్‌కు సుప్రీం కోర్టులో ఎదురు దెబ్బ తగిలింది. ఆదాయానికి మించిన ఆస్తుల వ్యవహా రంలో తనపై నమోదైన సిబిఐ కేసును కొట్టేయా లంటూ ఆయన దాఖలుచేసిన పిటిషన్‌ను అత్యు న్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. దీనిపై కర్ణాటక హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల్లో తాము జోక్యం చేసుకోలేమని ధర్మాసనం వెల్లడించింది. డికె పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు తెలిపింది. 2013-18మధ్య అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో శివకుమార్ మంత్రిగా వ్యవహరించారు. ఆ సమయంలో డికె సంపాదనలో రూ.74 కోట్లు లెక్కకు మించిన ఆదాయం ఉందని ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలోనే ఆయన నివాసం, ఆఫీసుల్లో ఐటి శాఖ సోదాలు జరిపి కొంత మొత్తాన్ని స్వాధీనం చేసుకుంది. అనంతరం ఈ వ్యవహారంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మనీలాండరింగ్ దర్యాప్తు చేపట్టింది. ఈ విచారణ ఆధారంగా 2020 సిబిఐ ఆయనపై కేసు నమోదు చేసింది. ఈ కేసును సవాల్ చేస్తూ శివకుమార్ 2021లో కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు.

అప్పట్లో దీనిపై ఉన్నత న్యాయస్థానం కొంత కాలం మధ్యంతర స్టే విధించింది. ఈ క్రమంలోనే సిబిఐ కేసును కొట్టేయాలంటూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను గతేడాది అక్టోబరులో హైకోర్టు కొట్టేసింది. అంతేగాక.. దీనిపై దర్యాప్తు చేసి మూడు నెలల్లోగా నివేదిక అందివ్వాలని సీబీఐ ఆదేశించింది. ఈ తీర్పుపై డీకే సుప్రీం కోర్టును ఆశ్రయించగా.. ఆయనకుఎ ఎలాంటి ఉపశమనం లభించలేదు. ఆయన క్వాష్ పిటిషన్‌ను కోర్టు సోమవారం కొట్టివేసింది.

## జగన్నాధుడి ఆలయం రహస్య గదిలో పాములు?



**పూరీ, జులై 15:** పూరీ జగన్నాథ స్వామి ఆలయం రహస్య గదిలో పాములు కాపాలా ఉన్నాయంటూ జరిగిన ప్రచారంపై విశ్రాంతి జడ్జి జస్టిస్ బిశ్వనాథ్ స్పందించారు. ఒడిశాలోని విశ్వప్రసిద్ధ శ్రీ క్షేత్రంలో పూరీ జగన్నాథుని రత్న భాండాగారాన్ని అధికారులు తెరిచిన విషయం తెలిసిందే. యావత్ దేశం ఉత్కంఠంగా ఎదురు చూస్తోన్న వేళ 46ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఆలయంలోని రహస్య గది తలుపులు మెజిస్ట్రేట్ సమక్షంలో తెరిచారు. ఈ సందర్భంగా స్వామి వారికి చెందినవిలువైన వస్తువుల్ని లెక్కించేం దుకు 11 మందితో ఏర్పాటు చేసిన బృందానికి సారథ్యం వహిస్తున్న ఒడిశా హైకోర్టు విశ్రాంత జడ్జి జస్టిస్ బిశ్వనాథ్ మాట్లాడారు. మేజిస్ట్రేట్ సమక్షంలో గది తాళాలు పగులగొట్టిన తర్వాత తమ బృందం గదిలోకి ప్రవేశించిందని తెలి పారు. ఈ 'రహస్యగది' లోపల భాండాగారానికి పాములు కాపాలాగా ఉన్నాయంటూ పెద్ద ఎత్తున జరిగినప్రచారాన్ని ఆయన తోసిపుచ్చారు. తమ బృందంలో ఏడెనిమిది మంది ఆలయ మేనేజ్‌మెంట్ సభ్యులు ఉన్నారని.. వీరంతా బహుడా యాత్ర సన్నహాల్లో బిజీగా ఉన్నందున తనిఖీలకు, ఆభరణాల తరలింపు నకు తగిన సమయం లభించలేదని చెప్పారు. అందువల్ల దేవతా మూర్తుల ఆభరణాలు, విలు వైన రత్నాలను తరలింపునకు మరో తేదీని నిర్ణయిస్తామని తెలిపారు. శ్రీ జగన్నాథ్ ఆలయం పాలనాధికారి పాడిమాట్లాడుతూ.. అవుటర్ ట్రెజ రీలో భద్రపరిచిన ఆభరణాలను ఆలయం ప్రాంగణంలోపల తాత్కాలికంగా ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌కు తరలించినట్లు చెప్పారు. ఆ తర్వాత దీనికి మెజిస్ట్రేట్ సమక్షంలో సీలు వేసినట్లువెల్లడించారు.

ఇదిలాఉండగా .. పెంచిన తల్లి సన్నిధిలో జగన్నాథుని లీలలు ముగియ డంతో సోమవారం బలభద్ర, సుభద్ర, సుదర్శ నులతో కలిసి స్వామి శ్రీక్షేత్రానికి బయల్దేరారు. నందిఘోష్, తాళధ్వజ, దర్పదళన్ రథాలపై చేరుకోనున్నారు. ఈ వేడుకనే బహదా యాత్రగా పేర్కొంటారు.

## శరద్‌పవార్‌ను కలిసిన అజిత్‌పవార్ అనుచరుడు



**ముంబై, జులై 15:** మహారాష్ట్ర మంత్రి, ఎన్సీపి చీఫ్ అజిత్‌పవార్ అనుచరుడు ఛగన్ భుజ్‌బల్ ఎన్సీపి(ఎస్పీ) చీఫ్ శరద్‌పవార్‌ను సోమవారం కలిశారు. ఆయన నివాసానికి వెళ్లిన భుజ్‌జల్ మరాతా కోటా, ఒబిసి నిరసనలపై చర్చించారు. ఈ సమస్యల పరిష్కారానికి జోక్యం చేసుకో వాలని శరద్‌పవార్‌ను కోరారు. అనంతరం మంత్రి ఛగన్ భుజ్‌బల్ మీడియాతో మాటా ్లడారు. శరద్‌పవార్‌తో దాదాపు గంటన్నరసేపు సమావేశమైనట్లు తెలిపారు. మరాఠా కోటా, ఒబిసి నిరసనల నేపథ్యంలో రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో పరిస్థితులు చాలా ఉద్రిక్తంగా ఉన్నాయ న్నారు. కాగా, శరద్‌పవార్ మహారాష్ట్ర ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రంలోని ఒబిసిల సమస్యలను పరిష్కరించారని ఛగన్‌భుజ్‌బల్ తెలిపారు. అందుకే ఇప్పుడు ఆయన జోక్యాన్ని కోరినట్లుచెప్పారు. సిఎం ఏక్‌నాథ్ షిండే, రాష్ట్రం లోని ముఖ్యనేతలతో చర్చించడానికి ఆయన అంగీకరించారన్నారు. ఆయనకు ఆరోగ్యం బాగో లేదు కాబట్టి కోలుకోవడానికి రెండు రోజులు అవసరమని చెప్పారన్నారు. అలాగే శరద్‌పవార్ విశ్రాంతి తీసుకోవడంతో ఆయనను కలిసేందుకు సుమారు గంటన్నర వేచి ఉన్నానని అన్నారు. మరోవైపు శరద్‌పవార్‌ను ఛగన్‌భుజ్‌బల్ కల వడం ఎన్సీపిలో చర్చకు దారితీసింది. సీనియర్ నేత అయిన ఆయన అజిత్‌పవార్ ఎన్సీపిలో ఇమడలేకపోతున్నట్లు తెలుస్తున్నది. ఈ నేప థ్యంలో తిరిగి శరద్‌పవార్ వర్గంలో చేరేందుకు ఆయన ప్రయత్నిస్తున్నట్లు వార్తలొస్తున్నాయి.

## అసోం, ఉత్తరాదిలో భారీ వర్షాలు

### పలుచోట్ల విద్యాసంస్థలకు సెలవులు



**న్యూఢిల్లీ, జులై 15:** కేరళ, గోవా, మహారాష్ట్ర, ఒడిస్సా, మేఘాలయ, అస్సాం, పశ్చిమబెంగాల్, సిక్కిం, బీహార్, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటకతో సహా దేశంలోని చాలా ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాల కారణంగా వరదలు ముంచెత్తడం, ఈదురుగాలుల కారణంగా చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరుగుతున్నాయి. దీంతో ఆయా రాష్ట్రాల్లో అధికారులు స్కూళ్లు, కాలేజీలు సహా అన్ని విద్యాసంస్థలకు సెలవులు ప్రకటిస్తున్నారు. అంతేకాదు రానున్న రోజుల్లో భారీ వర్షాలు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించడంతో మరింత అలర్ట్ అయ్యారు. భారీ వర్షాల దృష్ట్యా కర్ణాటక, గోవా, కేరళ రాష్ట్రాల్లోవాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది. ఈ రాష్ట్రాల్లో పాఠశాలలు, కళాశాలలు సహా అన్ని విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించాయి. గోవాలోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందంటూ వాతావరణశాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది. దీంతో జులై 15,16 తేదీల్లో విద్యాసంస్థలకు అక్కడి ప్రభుత్వం సెలవులు ప్రకటించింది. కేరళలోని మలప్పురం, కన్నూర్, కాసరగోడ్‌లకు సోమవారం రెడ్ అలర్ట్ ప్రకటిం చగా ఎర్నాకులం, త్రిసూర్, పాలక్కాడ్, కోజి కోడ్, వాయనాడ్ జిల్లాల్లో ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. త్రిసూర్, మలప్పురం,కోజికోడ్, కన్నూర్, కాసరగోడ్, ఎర్నాకులం, వాయనాడ్‌తో సహా ఏడు జిల్లాల్లోని అన్ని పాఠశాలలు మూసివేశారు. ఉత్తర కన్నడ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కర్ణాటకలోని కార్వార్, అంకోలా, కుంటా, హోన్నావర్, భత్కల్, సిర్సి, సిద్ధాపూర్, ఎల్లాపూర్, దండేలి, జోయిడా తాలూకాలలోని పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటించారు.



పూరీలో సోమవారం జరిగిన 'బహుదాయాత్ర'లో జగన్నాధ రథలు తిరిగి వస్తున్న దృశ్యం

## నాలుగోసారి నేపాల్ ప్రధానిగా కెపి శర్మ ఓలి ప్రమాణం



**ఖాట్మండ్, జులై 15:** అస్థిరతకు మారుపేరైన హిమాలయ దేశం నేపాల్‌లో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. నూతన ప్రధానమంత్రిగా కెపి శర్మ ఓలి సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు 22 మంత్రులు ప్రమాణం చేశారు. కాగా, నేపాల్ ప్రధానిగా ఓలి బాధ్యతు చేపట్టడం ఇది నాలుగోసారి కావడం విశేషం. నేపాల్ ప్రధానిగా కెపి శర్మ మరోసారి నియ మితులైన విషయం తెలిసిందే. అంతకుముందు ప్రధానిగా ఉన్న పుష్పకమల్ దహల్ అలియాస్ ప్రచండ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం ఇటీవలె కుప్పకూలింది. ప్రజా ప్రతినిధుల సభలో విశ్వాస పరీక్షలో ప్రధాని పుష్పకుమార్ దహల్ ప్రచండ ఓడిపోయారు. 275 సీట్లున్న సభలో విశ్వాస తీర్మానం నెగ్గడానికి 138 సీట్లు కావాల్సి ఉండగా ప్రచండకు అనుకూలంగా 63 సీట్లు మాత్రమే వచ్చాయి. 194 ఓట్లు వ్యతిరేకంగా పడటంతో ప్రచండ ప్రధాని పదవి నుంచి వైదొలిగారు. దీంతో నేపాల్, యునైటెడ్ మార్క్సిస్ట్ లెనినిస్ట్, నేపాల్ కాంగ్రెస్‌లతో ఏర్పడిన సంకీర్ణ ప్రభుత్వంలో కొత్త ప్రధానిగా ఓలిని అధ్యక్షుడు రామ్‌చంద్ర పౌడెల్ నియ మించారు. మరోవైపు ఓలి నేతృత్వంలోని సిపిఎన్, యుఎంఎల్, మరో మాజీ ప్రధాని షేర్ బహదూర్ దేవ్‌బా సారథ్యంలోని నేపాలీ కాంగ్రెస్ కూటమి మధ్య కొన్ని రోజుల క్రితమే అధికారం పంచుకోవడంపై ఒప్పందం కుదుర్చు కున్న విషయం తెలిసిందే.

ఈ ఒప్పందం ప్రకారం తొలి 18 నెలలు ఓలి ప్రధానిగా ఉంటారు. ఆ తర్వాత పార్లమెంట్ గడువు ముగిసే వరకు దేవ్‌బా ప్రధానిగొ కొనసా గుతారు. ఓలి గతంలో మూడు సార్లు నేపాల్ ప్రధానిగా పనిచేశారు. 2015, 2016, 2018, 2021, ఆ తర్వాత కూడా కొన్ని రోజులు ప్రధానిగా పనిచేశారు. ఇప్పుడు నాలుగోసారి అధికారం చేపట్టారు.


## నేనసలు చనిపోయాననే అనుకొన్నా! : ట్రంప్



**వాషింగ్టన్, జులై 15:** కాల్పుల ఘటన తర్వాత మళ్లీ ఇలా అందరి ముందుకు వస్తానని అనుకోలేదని డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మృత్యువు నుంచి తృటిలో తప్పించుకున్నారు. ఆయన ప్రసంగిస్తుండగా ఓ వ్యక్తి కాల్పులు జరపడంతో చెవికి గాయమైన సంగతి తెలిసిందే. దీని గురించి తాజాగా ట్రంప్ స్పందించారు. ఆ దాడిలో తాను చనిపోయాననే అనుకున్నానని వ్యాఖ్యానించారు. ఈ మేరకు అమెరికన్ వార్తా సంస్థతో మాట్లాడారు.'అసలు నేను మీ ముందు ఇలా ఉండేవాడిని కాదు. కాల్పుల ఘటనలో చనిపోయాననే అనుకున్నా. ఇదొక చిత్రమైన పరిస్థితి' అని ట్రంప్ వ్యాఖ్యానించినట్లు మీడియా సంస్థ వెల్లడించింది. ఆ సమయంలో ఆయన చెవికి బ్యాండేజ్ ఉన్నట్లు పేర్కొంది. రిపబ్లిక్ నేషనల్ కన్వెన్షన్‌లో పాల్గొనేందుకు విమానంలో ప్రయాణిస్తూ మాజీ అధ్యక్షుడు ఈ విధంగా స్పందించారు. 'ఇలాంటి చర్య మనదేశంలో జరగడం నమ్మశక్యంగా లేదు. కాల్పుల శబ్దాలు వినగానే ఏదో జరుగుతోందని అర్థమైంది. నా కుడి చెవి పైభాగం నుంచి బుల్లెట్ దూసుకెళ్లింది' అని ట్రంప్ దాడి వెంటనే స్పందించిన సంగతి తెలిసిందే.

ఈ ఘటన తర్వాత అధ్యక్ష రేసు ఏకపక్షమవు తుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తు న్నారు. తూటా తాకిన వెంటనే కిందకు వంగి..తర్వాత పిడికిలి బిగించి బలంగా పైకి లేచిన ట్రంప్ తీరు పలువురుని ఆకట్టుకొంది. 'అమెరికాకు కావాల్సింది ఇలాంటి యోధుడే' అంటూ రిపబ్లికన్లు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. మరోవైపు ఆయన వ్యతిరేకులు కుట్ర సిద్ధాంతా లకు తెరతీశారని ఆరోపించారు. ఇదంతా సానుభూతి కోసమా..? ఇలాంటి నమ్మలేమని ఓ నెటిజన్లు పోస్టు పెట్టారు.

## జమ్మూ కాశ్మీర్ మాజీ సిఎం భార్యకు సుప్రీం నోటీసులు



**న్యూఢిల్లీ, జులై 15:** జమ్మూ కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా దాఖలు చేసిన విడాకుల పిటిషన్‌లో ఆయన భార్య పాయల్ అబ్దుల్లాకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. గతంలో తన భార్యతో విడాకులు కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌ను నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఒమర్ అబ్దుల్లా ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించగా తిరస్కరించింది. దీంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. జస్టిస్ సుధాన్షు దులియా, జస్టిస్ అహ్సనుదిన్ ధర్మాసనం విచా రణ జరిపి ఆరు వారాల్లో సమాధానం ఇవ్వాలని ఆయన భార్యకు నోటీసులు జారీ చేసింది.

ఒమర్ అబ్దుల్లా ఇప్పటికే 15 యేళ్ల నుంచి విడిగా ఉంటున్నారని ఆయన తరఫు న్యాయవాది కపిల్‌సిబల్ కోర్టుకు తెలియజేశారు. ఇన్ని యేళ్లపాటు విడిగా ఉన్న వారి వివాహ బంధం సజీవంగా లేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ కేసు ఆర్టికల్ 142ను ఉపయోగించి తన క్లైంట్ ఒమర్ అబ్దుల్లాకి విడాకులు మంజూరు చేయాలని కోర్టును కోరారు.

2016తో తనకు తన భార్య నుంచి విడాకులు కావాలని ఒమర్ అబ్దుల్లా ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించగా.. ఆయన చెప్పిన కారణాలు సరైనవి కాదని, నిరూపించడానికి అవకాశం లేదని విడాకుల పిటిషన్‌ను తిరస్కరించింది. అనంతరం ఆయన ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించగా.. ఫ్యామిలీ కోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించడంతో ఒమర్ అబ్దుల్లా సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు.

## ఇమ్రాన్‌ఖాన్ పార్టీ పిటిఐపై నిషేధం!

**ఇస్లామాబాద్, జులై 15:** జైలు శిక్ష అనుభవిస్తున్న తెహ్రీక్ - ఈ - ఇన్సాఫ్ చీఫ్, మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు పాకిస్థాన్‌లోని షెహబాజ్ షరీఫ్ నేతృత్వంలోని ప్రభుత్వం షాక్ ఇచ్చింది.జైలు శిక్ష అనుభవిస్తున్న తెహ్రీక్ -ఈ -ఇన్సాఫ్ చీఫ్, మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు పాకిస్థాన్‌లోని షెహబాజ్ షరీఫ్ నేతృత్వంలోని ప్రభుత్వం షాక్ ఇచ్చింది. ఇమ్రాన్ పార్టీ పిటీఐని నిషేధించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆ దేశ సమాచార, ప్రసార మంత్రి అత్తాపూర్ తరార్ సోమవారం ప్రకటించారు. దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలపై పిటిఐని నిషే ధిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడిం చినట్లు పాక్ మీడియా పేర్కొంది. పిటిఐని నిషేధించడానికి విదేశీ నిధుల కేసు, మే 9 అలర్లు, సైఫర్ ఎపిసోడ్ సహా పలు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని తాము విశ్వసిస్తున్నట్లు మంత్రి తెలిపారు. కాగా, రిజర్వ్‌డ్ సీట్ల విష యంలో పిటిఐకి, అక్రమం వివాహం కేసులో ఇమ్రాన్ ఖాన్‌కి ఇటీవలే సుప్రీంకోర్టులో ఉపశ మనం కలిగిన విషయం తెలిసిందే. సుప్రీం తీర్పు వెలువడిన రెండు రోజులకే ప్రభుత్వం ఈ నిర్ణయంతీసుకోవడం గమనార్హం. మహిళలు, మైనారిటీలకు రిజర్వు చేసిన సీట్లను కేటాయిం చేందుకు ఆ పార్టీకి అర్హత ఉందని ఆ దేశ సుప్రీం కోర్టు రెండు రోజుల క్రితం కీలక తీర్పు వెలువ రించిన విషయం తెలిసిందే. సుప్రీం తీర్పుతో జాతీయ అసెంబ్లీలో 23 రిజర్వ్‌డ్ స్థానాలను పీటీఐ దక్కించుకుంది. తద్వారా పార్టీ సీట్లు 86 నుంచి 109కి పెరిగాయి. దీంతో పిటిఐ ఆ దేశంలో అతిపెద్ద ప్రతిపక్ష పార్టీగా అవతరిం చింది. 71 ఏళ్ల ఇమ్రాన్ ఖాన్ 1996లో పీటీఐని స్థాపించారు. 2018లో ఆ పార్టీ అధికారంలోకి వచ్చింది.



అన్నే రాధాకృష్ణ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర, తదితరులు

# టిడిపి గెలుపుకోసం రాధాకృష్ణ ఎనలేని కృషి

## మంత్రి కొల్లు రవీంద్ర నివాళి

**అమరావతి, జూలై 15, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి గెలుపుకోసం అలుపెరుగక శ్రమించిన అన్నే రామకృష్ణ మరణం పార్టీకి తీరని లోటని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గొల్లపూడిలోని నివాసానికి వచ్చారు. రామకృష్ణ భౌతిక దేహానికి నివాళులర్పించారు. టిడిపి పోల్ మేనేజ్‌మెంట్ విభాగంలో అందించిన సేవల్ని కొనియాడారు. నిత్యం పార్టీ కోసం తపించే రామకృష్ణ లాంటి వ్యక్తి దూరం కావటం అత్యంత బాధాకరమని అన్నారు. పార్టీ గెలుపుకోసం నిరంతరం శ్రమించి, గెలుపు ఫలాలు ఆస్వాదించకుండా వెళ్లిపోవటం బాధగా ఉందన్నారు. రామకృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీ ఉండగా ఉంటుందని భరోసానిచ్చారు. రామకృష్ణ పవిత్రాత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్టు మంత్రి రవీంద్ర పేర్కొన్నారు.

**టిడిపి కేంద్ర కార్యాలయంలో**

రామకృష్ణ మృతికి టిడిపి జాతీయ ప్రధాన కార్యాలయంలో నాయకులు ఘనంగా నివాళులర్పించారు. టిడిపి ఎమ్మెల్సీ అశోక్‌బాబు, మాజీ ఎమ్మెల్సీ ఎఎస్ రామకృష్ణ, మాజీ ఐఎఎస్ కృష్ణయ్య, మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు, తేలపోల సూర్య (ఎన్నారై), చప్పిడి రాజశేఖర్, పార్టీ నేతలు ఏవి రమణ, పర్చూరి కృష్ణ, దేవినేని శంకర్‌నాయుడు, వీరయ్య, పార్టీ కార్యాలయ సిబ్బంది, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'మీ కోసం'లో వచ్చిన సమస్యలు వెంటనే పరిష్కరించాలి: కలెక్టర్

## గన్నవరంలో భారీ స్పందన

**గన్నవరం(కృష్ణా), జులై 15, ప్రభాతవార్త :** ప్రజసమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న మీకోసం కార్యక్రమంలో వచ్చిన వినతులు, ఫిర్యాదులపై సత్వరమే చర్యలు తీసుకోవాలని కృష్ణాజిల్లా కలెక్టర్ డికె.బాలాజీ అధికారులను ఆదేశించారు. గన్నవరం నియోజకవర్గంలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్‌తో కలిసి సోమవారం ఉదయం మీకోసం కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఎస్‌యం కన్వెషన్ సెంటర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రజల నుండి భారీ స్పందన లభించింది. గన్నవరం నియోజకవర్గంలోని గన్నవరం మండలం నుండి 975, బాపులపాడు-342, ఉంగుటూరు-353 వెరసి మొత్తం 1670 అర్జీలు వచ్చాయి. గత ఐదేళ్ళుగా పరిపాలన సక్రమంగా లేకపోవటంతో గ్రామాల్లో సమస్యలు తిష్టవేసాయి. వీటి పరిష్కారం కోసం గ్రామస్తులు అర్జీలు సమర్పించారు. వీటిలో వ్యక్తిగత అర్జీలు, రహదారులు అభివృద్ధి కోరుతూ, తాగునీటి సమస్యలు, ఇళ్ళస్థలాలు కోరుతూ తదితర అర్జీలు వచ్చాయి. వీటిని ఎమ్మెల్యే వెంకట్రావ్, కలెక్టర్ బాలాజీలు స్వయంగా తీసుకుని అర్జీదారులతో మాట్లాడారు. సమస్యల పరిష్కారానికి హామీ ఇవ్వటంతోపాటు చిన్న చిన్న సమస్యలకు స్పాట్‌లోనే పరిష్కారించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారం కోసం ఈకార్యక్రమం నిర్వహించామని, ప్రజల నుండి పెద్దసంఖ్యలో అర్జీలు వచ్చాయన్నారు. వీటిని సత్వరమే పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. పించన్‌లు, ఇళ్లస్థలాలు కోరుతూ ఎక్కువ సంఖ్యలో అర్జీలు వచ్చాయని తెలిపారు. గన్నవరం అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు వివరించారు. పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు ఇప్పటికే పలు దఫాలు పారిశ్రామికవేత్తలతో సమావేశాలు నిర్వహించానని తెలిపారు. త్వరలో మల్లవల్లిలో అశోక్‌లేలాండ్ ప్లాంట్ ప్రారంభం కానుందని తెలిపారు. గత ప్రభుత్వ వేధింపుల వల్ల అశోక్‌లేలాండ్ పరిశ్రమ నిర్మాణం పూర్తయినా ఐదేళ్ళుగా ఉత్పత్తిని ప్రారంభించలేదని మరో 20రోజుల్లో ఇక్కడ ఉత్పత్తి ప్రారంభం కానున్నట్లు తెలిపారు. కలెక్టర్ బాలాజీ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే సహించేదిలేదని హెచ్చరించారు. మీకోసం అర్జీల పరిష్కార వివరాలను ఎప్పటికప్పుడు తనకు అందించాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ దాసరి బాలవర్ధనరావు, మూల్పూరి బాలకృష్ణ, మాజీ ఎయంసి చైర్మన్ కోటగిరి వరప్రసాదరావు, పలువురు టిడిపి. జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.



ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ బాలాజి, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్

# సిఎంను కలిసిన సమాచార డైరెక్టర్

**విజయవాడ,జూలై15,ప్రభాతవార్తప్రతినిధి:** సమాచార పౌరసంబంధాల శాఖ డైరెక్టర్ హిమాన్షు కుమార్ శుక్లా సంచాలకునిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన సందర్భంలో సోమవారం ఏపీ సీఎం చంద్రబాబునాయుడిని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందించి ధన్యవాదాలు తెలిపారు. మరో వైపు హిమాన్షు కుమార్ శుక్లాను ఈ రోజు విజయవాడలోని ఐఅండ్‌పీఆర్ కార్యాలయంలో పలు పాత్రికేయ సంఘాల నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. ఎపీడబ్ల్యుయుజె నాయకులు చందు హర్షవర్ధన్, కె.జయరాజు, చావా రవికుమార్, శివ, దారం వెంకటేశ్వరరావు, ఇతర పాత్రికేయ సంఘాల నాయకులు పి.శ్రీరామ్‌యాదవ్, కలిమికొండ సాంబశివరావు(కలిమిశ్రీ), కుర్రాసురేష్. ఢిల్లీబాబురెడ్డి తదితరులు ఉన్నారు.



సీఎం చంద్రబాబుతో సమాచార పౌరసంబంధాల శాఖ డైరెక్టర్ హిమాన్షుకుమార్ శుక్లా

# కేంద్ర మంత్రి 'పెమ్మసాని' జోక్యంతో రద్దయిన రైళ్ల పునరుద్ధరణ

## స్పందించిన దక్షిణ మధ్య రైల్వే

**అమరావతి, జూలై 15, ప్రభాతవార్త ప్రతినిధి:** రైల్వే ప్రయాణికుల ఇక్కట్లను కేంద్ర గ్రామీణాభివృద్ధి , కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఒక్క లేఖతో పరిష్కరించారు. గూడూరు-విజయవాడ, విజయవాడ-గూడూరు మీదుగా ప్రయాణించే రెండు రైళ్ల రాకపోకల రద్దుపై రైల్వే అధికారులుతో మాట్లాడి తక్షణమే అందుబాటులోకి వచ్చేలా చేశారు. నూతన రైల్వే లైన్ నిర్మాణం, రైల్వే సిగ్నలింగ్ ఆధునీకరణ నేపథ్యంలో ఇటీవల 25 ప్యాసింజర్, ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దుచేస్తున్నట్టుగా రైల్వేశాఖ ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా గూడూరు-విజయవాడ, విజయవాడ-గూడూరు మీదుగా రాకపోకలు సాగించే రెండు రైళ్లను కూడా దక్షిణమధ్య రైల్వే అధికారులు తాత్కాలికంగా రద్దుచేశారు. దీంతో



ఒంగోలు-బాపట్ల-తెనాలి మీదుగా విజయవాడకు నిత్యం ప్రయాణించే కార్మికులు, ఉద్యోగులు, వ్యాపారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రయాణికుల సమస్యను దృష్టిలో ఉంచుకుని దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్‌కు కేంద్ర మంత్రి పెమ్మసాని సోమవారం లేఖ రాశారు. డాక్టర్ పెమ్మసాని జోక్యతో రైల్వే జిఎం తక్షణమే స్పందించారు. విజయవాడ-గూడూరు, గూడూరు-విజయవాడ మార్గం గుండా ప్రయాణించే 12734, 12733 రైళ్లను పునరుద్ధరిస్తూ సోమవారం సాయంత్రానికి ఆదేశాలు జారీ చేశారు. ఈ రెండు రైళ్ల రద్దుతో స్తంభించిన ప్రయాణాలు ఈ ఆదేశాలతో మళ్లీ ముందుకు కదటంతో ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేశారు.



పట్టుబడిన వజ్రకరూరు మండల తహశీల్దార్ మహమ్మద్ రఫీ,
మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న ఏసీబీ డీఎస్పీ ప్రశాంతి

# రూ.65వేలు లంచం తీసుకొని పట్టుబడ్డ తహశీల్దార్ మహమ్మద్ రఫీ

## మీడియాకు వివరాలు వెల్లడించిన ఏసీబీ తిరుపతి డీఎస్పీ జెస్సీ ప్రశాంతి

**ఉరవకొండ, జూలై 15 ప్రభాతవార్త:** భూమి మ్యుటేషన్ కోసం రైతు నుండి 65 వేల రూపాయలు ఫోన్ పే ద్వారా లంచం తీసుకొంటూ వజ్రకరూరు మండల తహశీల్దార్ మహమ్మద్ రఫీ ఏబీసీ వలలో చిక్కారు. సోమవారం సాయంత్రం తిరుపతి ఏసీబీ డీఎస్పీ జెస్సీ ప్రశాంతి బృందం వజ్రకరూరు మండల తహశీల్దార్ కార్యాలయంపై దాడులు నిర్వహించి తహశీల్దార్‌ను అదుపులోకి తీసుకొని విచారించారు. దాడులకు సంబంధించి ఏసీబీ తిరుపతి (అనంతపురం ఇంచార్జ్) డీఎస్పీ జెస్సీ ప్రశాంతి మీడియాకు తెలిపిన మేరకు వజ్రకరూరు మండలం చాబాల గ్రామానికి చెందిన వెంకటేష్ అనే రైతు అనంతపురం ఏసీబీ అధికారులను ఆశ్రయించాడన్నారు. గ్రామానికి చెందిన మల్లికార్జున (వెంకటేష్ మామ) అనే వ్యక్తి తన పేరుమీద గ్రామంలోవున్న 5.5 ఎకరాల భూమిని సరళ అనే మహిళ పేరు మీద మార్ట్‌గేజ్ చేసి రిజిస్ట్రేషన్ చేయించాడన్నారు. అయితే ఆన్‌లైన్‌లో భూమి సరళ పేరుమీద కనబడకపోవడంతో మ్యుటేషన్‌కై దరఖాస్తు చేసుకున్నామన్నారని తెలిపారు. ఈ క్రమంలోనే వెంకటేష్ మ్యుటేషన్ చేయాలని తహశీల్దార్ మహమ్మద్ రఫీను సంప్రదించగా నీ పని పూర్తి కావాలంటే అందుకోసం లక్ష రూపాయలు లంచంగా ఇవ్వాలని తహశీల్దార్ డిమాండ్ చేశారన్నారు. ఈక్రమంలోనే 70వేల రూపాయలు ఇచ్చేలా ఒప్పందం కుదిరిందన్నారు. ఈ క్రమంలోనే రైతు తమను ఆశ్రయించాడన్నారు. తహశీల్దార్‌ను సోమవారం రైతు కలవగా ఆయన తన బంధువుకు చెందిన ఒక మొబైల్ నంబర్ ఇచ్చి ఫోన్ పే ద్వారా 65వేల రూపాయలు లంచం డబ్బును ట్రాన్స్‌ఫర్ చేయించాడన్నారు. ఈ క్రమంలోనే కార్యాలయంపై దాడి చేసి తహశీల్దార్‌ను అదుపులోకి తీసుకున్నామన్నారు.

# తప్పిదాలు చేసిన వారిని ఉపేక్షించం: సిఎం

**విజయవాడ,జూలై15,ప్రభాతవార్తప్రతినిధి:** అధికారులందరిని మార్చుకుంటూ పోతే ఎలా రాష్ట్రంలో గత ప్రభుత్వ విధానాల వెనుక అధికారుల ప్రమేయం ఉందనే విషయాన్ని తాను కాదనలేనని సీఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు. దాదాపు ఆర్థిక, పరిపాలన వ్యవస్థలు మందగించడానికి పలువురు అధికారులు పరోక్షంగాను. కొందరు ప్రత్యక్షంగా సహకరించారు. వారందరిపైన తగిన చర్యలు తీసుకున్నాం, కొందరిని పద్ధతి మార్చుకోమని ఆదేశించామన్నారు. కొందరు అధికారు సాధారణ పరిపాలన శాఖ పరిధిలో ఉన్నా రన్నారు. ఇంకా అధికారులను మార్చడమంటే ఎలా కుదురుతుంది, వాళ్ళతోనే పనిచేయించుకోవాలి, మన దారిలోకి తీసుకుని రావాలన్నారు. తాను ఎవ్వరిపైనా చర్యలు ,కక్షసాధింపు పద్దతులు తీసుకోనన్నారు. తీవ్ర తప్పిదాలు చేసిన వారిని మాత్రం ఉపేక్షించేది లేదన్నారు. ఆయన సహజవనరులపై శ్వేత పత్రం విడుదల సందర్భంలో ఈ విష యాన్ని ప్రస్తావించారు. బోగాపురం ఎయిర్‌పోర్టు సమీపంలో ఇటీవల పదవి విరమణ చేసిన కీలకాధికారి ప్రమేయాన్ని గురించి కొందరు మాట్లాడుతున్నారని, తాము ఈ అంశంపై వాస్తవాలు తెలియకుండా మాట్లాడనన్నారు. గత ప్రభుత్వంపై వచ్చిన అభియోగాలన్నింటిని ధృవీకరించాల్సిన అవసరం ఉందన్నారు.

**ఆడపిల్లల జోలికి ఎవ్వరైనా రావాలంటే భయపడే విధంగా చేస్తాం**

రాష్ట్రంలో ఎవ్వరైనా సరే ఆడపిల్లల జోలికి వస్తే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. దుష్టులను చూస్తూ ఊరుకోమన్నారు. మైనర్ బాలికపై జరిగిన లైంగిక దాడి, హత్య ఘటనను ఆయన ప్రస్తావిస్తూ, ఇది తన హృదయాన్ని కలిచివేసిందన్నారు. ఈ విషయాన్ని చాలా తీవ్రంగా పరిగణిస్తున్నామన్నారు. నిందితులు మైనర్లు అయినంత మాత్రాన జాలి చూపించేది లేదన్నారు. ఇటువంటి పరిస్థితులు రాష్ట్రంలోకి వచ్చాయంటే ఇందుకు కారణం గత ప్రభుత్వ విధానాలన్నారు. గంజాయి. మాదక ద్రవ్యాలు మైనర్లును నాశనం చేసే రీతిలో గత ప్రభుత్వం ప్రోత్స హించిందన్నారు.

# కేదార్‌నాథ్ ఆలయం నుంచి 228 కిలోల బంగారం మాయం?

**ముంబయి, జులై 15:** దేశంలోని పన్నెండు జ్యోతిర్లింగ పీఠాల్లో ఒకటైన ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్ ఆలయం నుంచి 228 కిలోల బంగారం మాయమైందని జ్యోతిర్మఠం శంకరాచార్య స్వామి అవిముక్తేశ్వరానంద్ తెలిపారు. కేదార్‌నాథ్‌లో గోల్డ్ కుంభకోణం జరిగిందని మీడియాతో మాట్లాడుతూ ఆయన చెప్పారు. కేదార్‌నాథ్‌లో గోల్డ్ స్కామ్ జరిగింది. ఆ విషయాన్ని ఎందుకు ప్రస్తావించడం లేదు? అక్కడ ఒక కుంభకోణం జరిగిన తర్వాత ఇప్పుడు ఢిల్లీలో కేదార్‌నాథ్ నిర్మిస్తామని అంటున్నారు. అప్పుడు మరో స్కామ్ జరుగుతుంది. కేదార్‌నాథ్ నుంచి 288 కిలోల బంగారం మాయమైంది. దానిపై ఎలాంటి ఎంక్వయిరీ ప్రారంభం కాలేదు. దీనికి కారణం ఏమిటి? ఇప్పుడు ఢిల్లీలో మరో కేదార్‌నాథ్ నిర్మిస్తామంటున్నారు. ఇది జరక్కూడదు అని అవిముక్తేశ్వరానంద్ సరస్వతి అన్నారు. ఢిల్లీలో మరో కేదార్‌నాథ్ ఆలయ నిర్మాణానికి వ్యతిరేకంగా నిరసనలు వ్యక్తమవు తున్న నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ నిరసనల్లో కేదార్‌నాథ్ ఆలయ అర్చకులు పాల్గొన్నారు. ఢిల్లీలో జులై 10న జరిగిన ఆలయ శంకుస్థాపన కార్యక్రమానికి ఉత్తరాఖండ్ సిఎం పుష్కర్‌సింగ్ ధామి హాజరయ్యారు.

# వారాహి నవరాత్రుల పూర్ణాహుతి

## జోరు వర్షంలోనూ ఆషాడమాస సారె

### 19, 20 తేదీల్లో శ్రీ కనకదుర్గాదేవి మహిమలు ప్రవచనామృతం

**ఇంద్రకీలాద్రి, జూలై 15, ప్రభాతవార్త :** అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మ సన్నిధిలో జరుగుతున్న వారాహి నవరాత్రోత్సవాలకు సోమవారం పూర్ణాహుతి నిర్వహించారు. రుద్రహోమం నిర్వహించే యాగశాల ప్రాంగణంలో ఈ పూర్ణాహుతి నిర్వహించగా శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థాన ఇఓ కెఎస్ రామారావు, ఆయన సతీమణి కార్యక్రమంలో పాల్గొన్నారు.

**జోరున వర్షం- వెల్లువలా భక్తబృందాల ఆషాడం సారె:** ఆషాడమాసం సందర్భంగా దుర్గమ్మకు ఆషాడం సారె సమర్పించడానికి వస్తున్న భక్తజనం సోమవారం జోరుగా కురుస్తున్న వానలోనూ అదే భక్తితో సారెను సమర్పించారు. దుర్గమ్మ ఆలయంలోని కేశఖండనశాల విభాగం వారు తమ కుటుంబాలతో కలిసి దుర్గమ్మకు సోమవారం ఆషాడం సారెను అందజేశారు. ఆలయ మర్యాదలతో ఇఓ కెఎస్ రామారావు ఎదురేగి వారికి మంగళ స్వాగతం పలికి దుర్గమ్మ దర్శనానికి తోడ్కొనివెళ్ళారు. అనంతరం 6వ అంతస్తులోని దుర్గమ్మ వారివద్ద ఆషాడం సారెనుండి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేశఖండనశాల విభాగంలోని అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు వేదాశీర్వచనాలు అందించారు. అలాగే దుర్గమ్మకు సోమవారంనాడు సాయంత్రం 5 గంటలవరకు కేశఖండనశాల సిబ్బంది 150 మంది, విజయవాడకు చెందిన శ్రీకరి సేవా సమితి వారు 150 మంది బృందం, వాసవి క్లబల్ ఆదర్శ్ మహిళా సంఘం బృందం 100 మంది, కె మల్లికార్జునరావు బృందం 45 మంది, రామకృష్ణ కోలాటసంగం బృందం 30 మంది, గుడివాడ నుండి మురళి కృష్ణ కోలాటం వారి బృందం 45 మంది, నూజివీడు నుండి దుర్గా బృందం 35 మంది, గుంటూరు నుండి బాలాజీ సేవాసమితి 50 మంది బృందం, సాయినందం భక్తిబృందం 60 మంది, ఉండవల్లి సెంటర్ నుండి టి లక్ష్మి బృందం 50 మంది, శ్రీ రామభక్తబృందం 35 మంది, మరియు వివిధ ప్రాంతాలకు చెందిన మొత్తం 23 భక్తబృందాలు వారు కలిపి 1030 మంది సభ్యులు దుర్గమ్మ కు ఆషాడం పవిత్ర సారెను అందించారు. ఆషాడం సారె ను తీసుకొచ్చిన బృందాలకు , సభ్యులకు ఇఓ కెఎస్ రామారావు, అధికారులు మంగళకర స్వాగతాలు పలికి దుర్గమ్మ దర్శనానికి ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు తమ సారెను 6వ అంతస్తులోని దుర్గమ్మవారి వద్ద వుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తబృందాలకు వేదాశీర్వచనాన్ని అందించారు.



పూజలందుకుంటున్న వారాహి మాత, వారాహి నవరాత్రుల పూర్ణాహుతి నిర్వహిస్తున్న దృశ్యం

**19, 20 తేదీల్లో శ్రీ కనకదుర్గాదేవి మహిమలు ప్రవచనామృతం**

ఈనెల 19, 20 తేదీల్లో శ్రీ కనకదుర్గాదేవి మహిమలు అంశంపై బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ తమ దివ్య ప్రవచనామృతాన్ని అందజేస్తారని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. సాయంత్రం 6 నుండి 8 వరకు జరిగే ఈ ప్రవచన కార్యక్రమ ఏర్పాట్లను ఇఓ సోమవారం సమీక్షించారు. అధికారులనడిగి ఏర్పాట్ల వివరాలను తెలుసుకుని తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ భక్తులు ఈ ప్రవచనానికి విశేషంగా హాజరై దుర్గమ్మవారి ఆశీస్సులు అందుకోవాలన్నారు.




జలశక్తి అభియాన్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సృజన

# ఎన్‌టిఆర్ జిల్లాలో జలశక్తి పథకం విజయవంతంగా అమలు : కలెక్టర్ సృజన

**విజయవాడ, జులై 15, ప్రభాతవార్త :** నీటిసంరక్షణ, నీటిపారుదల సామర్థ్యాన్ని ప్రోత్స హించేందుకు చేపడుతున్న జలశక్తి అభియాన్ పథకాన్ని ఎన్‌టిఆర్ జిల్లాలో విజయవంతంగా అమలు చేస్తున్నట్లు జిల్లాకలెక్టర్ సృజన తెలిపారు. జలశక్తి అభియాన ద్వారా జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాలను డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్ డైరెక్టర్, జలశక్తి అభియాన్ సెంట్రల్ నోడల్ అధికారి బి.మాధవరావుకు, సిఎస్ఆర్ శాస్త్రవేత్త రేస్మా ఎస్ రామన్ పిళ్ళైకు విజయవాడలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సోమవరం ఉదయం పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జలశక్తి అభియాన్ కార్యక్రమాన్ని రెండు దశల్లో చేపట్టినట్లు తెలిపారు. తొలిసారిగా 2019 జులై నుండి అక్టోబర్ వరకు మొదటి దశలోనూ, నవంబర్, డిసెంబర్ నెలల్లో రెండవ దశలోనూ నిర్వహించామన్నారు. ఈకార్య క్రమంలో బాగంగా నీటిసంరక్షణ, భూగర్భజలాల పెంపుకు ఫార్మ్‌పాండ్‌లు, చెక్‌డ్యాంల నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. రైతుల పొల్లాలో పంట కుంటలు, ఊటకుంటల తవ్వకంతోపాటు. కాలువలు. నదీపరివాహక ప్రాంతాల్లో చెక్‌డ్యాంలు నిర్మించినట్లు చెప్పారు. ఇళ్ళలో ఇంకుడుగుంటలు ఏర్పాటు చేయటంతోపాటు, బోర్‌వెల్ రీచార్జిల నిర్మాణాలు చెరువులు, కాలువల్లో పూడికతీయటం, చెరువు గట్ల వెంట మొక్కలు నాటటం, వంటి కార్యక్రమాలు నిర్వహించామన్నారు. జల సంరక్షణ పై ప్రజలకు అవగాహన కల్పించినట్లు చెప్పారు. జిల్లావ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమాలను వివరించారు.

ఈకార్యక్రమంలో డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ జె.సునీత, జిల్లావ్యవసా యాధికారి ఎస్.నాగమణెమ్మ, ఉద్యానశాఖాధికారి పి.బాలాజీకుమార్, డిఆర్డీఏ పిడి కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా జలాల వివాదాల పరిష్కారం కేసు ఆగస్టు 28, 29కు వాయిదా

**హైదరబాద్, జులై 15, ప్రభాతవార్త:** కృషా జలాల వివాదాల పరిష్కారం కేసును ఆగస్టు 28,29కి కెడబ్ల్యుడిటి-2 వాయిదా వేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఆఫ్ కేస్ కౌంటర్ దాఖలు చేయడానికి ఇటీవల జరిగిన ఎన్నికలు దాని తదనంతరం రాష్ట్రప్రభుత్వంలో వచ్చిన మార్పులు అవకాశం కల్పించలేదని మరో నాలుగువారాలు వాయిదా వేయాలని కోరింది. జస్టిస్ బ్రిజేష్‌కుమార్, మెంబర్లు జస్టిస్‌లు రామ్‌మోహన్‌రెడ్డి, తాళపత్ర మాత్రం రెండు వారాలు గడువను ఇచ్చింది. మరోవైపు తెలంగాణ మాత్రం ఆంధ్రప్రదేశ్ తమ కేస్‌ఆఫ్ స్టడికి వివరణ ఇవ్వకుండా ఆంధ్రప్రదేశ్ ఉద్దేశ్య పూర్వకంగా ఉదాసీనత వ్యవహరిస్తుందని ఆరోపించింది. సుప్రీంకోర్టులో తెలంగాణకు వ్యతిరేకంగా కృష్ణానది జలాల కేసులకు హాజరవుతూ ఇక్కడకు రాకపోవడం తీవ్ర అభ్యంతరం తెలిపింది.

# ఫ్యాన్సీ నంబర్లతో తెలంగాణ రవాణా శాఖకు భారీగా ఆదాయం

## ఆన్‌లైన్ వేలంలో రూ.లక్షలు వెచ్చించి కొనుగోలు

## అదృష్టసంఖ్య, క్రేజ్ పేరుతో ఎంతైనా వెచ్చిస్తున్న వాహనదారులు

**హైదరాబాద్, జులై 16, ప్రభాతవార్త :** తెలంగాణ రవాణా శాఖకు ఫ్యాన్సీ నెంబర్లు భారీగా ఆదాయాన్ని తెచ్చిపెడుతున్నాయి. అదృష్ట సంఖ్య అని కొందరు వాహనదారులు, క్రేజ్ పేరుతో మరికొందరు ఫ్యాన్సీ నంబర్లను ఎంత భారీ మొత్తమైనా చెల్లించి కొనుగోలు చేయడానికి వెనుకాడటం లేదు. ఈ ట్రెండ్ ఇప్పటిది కాకపోయినప్పటికీ ఈమధ్య కాలంలో బాగా పెరిగింది. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత గత పదేళ్లుగా రవాణా శాఖ వాహనాల రిజిస్ట్రేషన్ టీఎస్ పేరుతో ఆన్‌లైన్ విక్రయంలో అమ్మకాలు జరిగాయి. అయితే, గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం మారి కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం టీఎస్ పేరును టీజీగా మార్చాలని నిర్ణయించింది. ఈమేరకు రాష్ట్ర మంత్రివర్గ తీర్మానాన్ని కేంద్ర రవాణా శాఖ ఆమోదించింది. దీంతో రవాణా శాఖ గ్రీన్ సిగ్నల్ ఇస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడంతో టీఎస్ పేరును టీజీగా మార్చడానికి మార్గం సుగమమైంది. ఈ నేపథ్యంలో టీజీ పేరుతో రాష్ట్రంలో వాహనాల రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయి. దీంతో ఆదాయంపై కన్నేసిన రాష్ట్ర రవాణా శాఖ ఫ్యాన్సీ నంబర్లను వేలం వేయడం ద్వారా భారీగా ఆదాయాన్ని రాబట్టాలని నిర్ణయించింది. గత మార్చి నెలలో ఖైరతాబాద్‌లోని రవాణా శాఖ ప్రధాన కార్యాలయంలో మొట్టమొదటి టిజి 09 0001 నంబర్‌కు రవాణా శాఖ వేలం నిర్వహించగా, రూ.9.61 లక్షలకు ఓ వాహనదారుడు కొనుగోలు చేశాడు. అలాగే, టిజి 09 0909, టిజి 09 0005, టిజి 09 0369, టిజి 09 0007, వరుసగా రూ.2,30 లక్షలు, రూ.2.21 లక్షలు, రూ.1.2 లక్షలు, రూ.1.07 లక్షలకు అమ్ముడుపోయాయి. తాజాగా, సికింద్రాబాద్ ఆర్టీవో కార్యాలయంలో ఓ ఫ్యాన్సీ నంబరు రవాణా శాఖకు కాసుల పంట పండించింది. టీజీ 10 9999 నంబరును వేలం వేయగా, రూ.6,00,999కి అమ్ముడు పోయింది . ఈ నంబరును చేజిక్కించుకోవడానికి మరో ఐదుగురు పోటీపడ్డారు. చివరగా అత్యధికంగా రూ.6,00, 999 రికార్డు స్థాయి లో అమ్ముడు పోయింది. ఆ తరువాత 10ఎ 0001 అలాగే, 10ఎ 0009 నంబర్లు వరుసగా రూ.3,60,000, రూ.2,61,000 ఆదాయాన్ని రవా ణా శాఖకు తెచ్చిపెట్టాయి. చివరగా టీజీ 10ఎ 0005 నంబరు కేవలం రూ.51,500కు అమ్ముడు పోయింది. టిజి 09 0909, 09 0005, 09 0002, 09 09369, 09 0007 నంబర్లు వరుసగా రూ.2.30 లక్షలు, రూ.2.21 లక్షలు, రూ.1.2 లక్షలు, రూ.1.20 లక్షలుతో పాటు రూ.1.07 లక్షలకు వేలంలో అమ్ముడు పోయాయి. కాగా, వేలం ఫ్యాన్సీ నంబర్ల విక్రయంతో మొత్తంగా తెలంగాణ రవాణా శాఖకు రూ.30,49,589 రూపాయల ఆదాయం సమకూరిందని రవాణా శాఖ అధికారులు పేర్కొంటున్నారు.

## డ్రగ్స్‌రహిత తెలంగాణ లక్ష్యంగా ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడులు ముమ్మరం

### భారీగా మత్తుమందు పౌడర్ పట్టివేత

**హైదరాబాద్, జులై 15, ప్రభాతవార్త :** తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చాలన్న సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ యంత్రాంగం ముమ్మర చర్యలు చేపట్టింది. డ్రగ్స్, గంజాయి ఇతర మత్తు పదార్థాలను ఎక్కడికక్కడ పట్టుకుంటూ అమ్మకందార్లు, వినియోగదారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నది. ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్‌టిఎఫ్ బృందాలు నిరంతరం నిఘాతో ఉక్కుపాదం మోపుతున్నాయి. ఎక్సైజ్ శాఖ కమిషనర్ ఇ.శ్రీధర్, ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి ఆదేశాలతో తాజాగా మెదక్ జిల్లాలో మత్తుమందుగా వినియోగించే పొప్పి స్ట్రా పౌడర్‌ను పట్టుకున్నారు. మెదక్ జిల్లా కొకోలే టోల్‌గేట్ వద్ద ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ వాహనాలు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఇద్దరు వ్యక్తులు రాజస్థాన్ నుంచి మత్తుమందుగా వినియోగించే 609 గ్రాముల పొప్పి స్ట్రా పౌడర్‌ను పట్టుకున్నారు. సంగారెడ్డిలో మరో కేసులో మరో 300 గ్రాముల పొప్పి స్ట్రా పౌడర్‌ను పట్టుకున్నారు. ఈ రెండు కేసుల్లో రాజస్థాన్‌కు చెందిన అనిల్ కుమార్, మిశ్రారాం అనే వ్యక్తులను అరెస్టు చేశారు. మెదక్ ఎక్సైజ్ డిటిఎఫ్, సంగారెడ్డి టీంలు దాడి చేసి పట్టుకున్నాయి. మెదక్ డిప్యూటీ కమిషనర్ హరికిషన్, అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో జరిగిన ఈ దాడిలో డీపీఈవో డా.నవీన్ చంద్రా, ఏఈఎస్ మణెమ్మ, సంగారెడ్డి ఏఈఎస్ శ్రీనివాసరావు, సీఐలు గాంధీ నాయక్, శంకర్‌తో పాటు ఎస్సైలు హన్మంతు, యాదయ్య పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న ఎత్తరి మారయ్య, ప్రభాకర్ తదితరులు

## వడ్డెర కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### రాష్ట్ర వడ్డెర సంఘం డిమాండ్

**హైదరాబాద్, జులై 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వడ్డెర కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి వెయ్యికోట్ల నిధులు కేటాయించాలని రాష్ట్ర వడ్డెర సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు ఎత్తరి మారయ్య, ప్రభాకర్‌లు మాట్లాడుతూ .వడ్డెర కులస్తులు వెనకబడిన తరగతులకు చెంది కాయకష్టం చేస్తూ జీవనం కొనసాగిస్తున్న కష్టజీవులని వారిపై ప్రభుత్వం చిన్నచూపు తగదన్నారు. తమజాతి బిడ్డలు ఎంతోమంది వృత్తిచేసుకుంటూ మరణించిన సంఘటనలు సైతం ఉంటాయన్నారు. కావున వడ్డెరుల అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్ అవసరమన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి స్పందించి మరణించిన వడ్డెర కులస్తులకు 25లక్షల భీమా అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే గతప్రభుత్వం ఇచ్చిన ఎకరా భూమి ,కోటి రూపాయలను భవన నిర్మాణం కోసం ఈప్రభుత్వం 5కోట్లకు పెంచాలని ఆ భవనానికి స్వాతంత్ర్య సమర యోధుడు వడ్డే ఓబన్న పేరు పెట్టాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు గండయ్య, శివరాత్రి వెంకటేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎప్ సెట్-2024 వెబ్‌ఆప్షన్లకు గడువు పెంపు

### 17 వరకు అవకాశం..19న సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, జులై 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల్లో బీటెక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎప్‌సెట్-2024 కౌన్సెలింగ్ ప్రక్రియలో భాగంగా సోమవారంతో ముగిసిన వెబ్ ఆప్షన్ల గడువును పొడిగించారు. ఈ నెల 17 వరకు వెబ్ ఆప్షన్లను ఇవ్వడానికి అవకాశం కల్పిస్తున్నట్టు సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అదనపు సీట్ల కేటాయింపు నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా శనివారంతో సర్టిఫికెట్ వెరిఫికేషన్ ముగియగా.. హైదరాబాద్‌లో మాత్రం ఆదివారం కూడా కొనసాగించారు. గడువు ముగిసే నాటికి సుమారు 91వేల మందికి పైగా సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయినట్టు తెలుస్తోంది. కౌన్సెలింగ్‌లో భాగంగా ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకోవడానికి శుక్రవారంతో గడువు ముగిసింది. గడువు ముగిసే సమయానికి 99,170 మంది ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్‌బుక్ చేసుకున్నారు. ఈ నెల 8 నుంచి వెబ్‌ఆప్షన్లకి అవకాశం కల్పించగా.. ఇప్పటి వరకు 93,167 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. వెబ్ ఆప్షన్ల గడువును ఈ నెల 17 వరకు కొనసాగించనున్నారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన విద్యార్థులకి ఈ నెల 19న సీట్ల కేటాయింపు చేయనున్నారు.

## అందుబాటులోకి 8 కొత్త వంగడాలు

**హైదరాబాద్, జులై 15, ప్రభాతవార్త:** తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సృష్టించిన 8 కొత్త వంగడాలు రైతులకు అందుబాటులోకి వచ్చాయి. ఈ నాణ్యమైన వంగడాల్లో వరి, మొక్కజొన్న, రాగి, జొన్న రకాలకు చెందిన వంగడాలు ఉన్నాయి. సెంట్రల్ వెరైటర్ రిలీజ్ కమిటీ, రాష్ట్రా స్థాయి వెరైటర్ రిలీజ్ కమిటీ ఆమోదంతో వీటిని యూనివర్సిటీ అధికారులు విడుదల చేశారు. వీటిలో తెగుళ్లను నిరోధించగలిగే ఆర్ఎన్ఆర్ 28361, కేఎన్ఎం 7037, డబ్ల్యూజీఎల్ 1289, ఉల్లికోడును తట్టుకోగలిగే వరంగల్ 119 వరి వంగడాలతో పాటు, మొక్కజొన్నలో హైబ్రీడ్ డీహెచ్ఎం 206, జొన్నలో మాల్దండి రకానికి ధీటుగా తాండూర్ పరిశోధనా స్థానం తయారు చేసిన ఎస్‌వీటీ 55, సజ్జలో హైబ్రిడ్ పీబీహెచ్ 1625, కాల్షియం అధికంగా ఉండే పీఆర్ఎస్ 38 రాగి వంగడాలు ఉన్నాయి.

## మహిళపై సామూహిక అత్యాచారం ఘటనలో పోలీసుల అదుపులో ఉబెర్ డ్రైవర్.. పరారీలో ఇద్దరు

**హైదరాబాద్ (అల్వాల్), జులై 15, ప్రభాతవార్త:** మహిళపై సామూహిక అత్యాచారం ఘటనలో ఉబెర్ డ్రైవర్ పోలీసులు అదుపులో ఉండగా మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారు. ఈ నెల 12వ తేదీ శుక్రవారం రాత్రి ముగ్గురు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడినట్లు జవహర్‌నగర్‌లోని యువతి (29) బొల్లారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. మహిళతో పాటుగా ఉబెర్ డ్రైవర్ అదేరోజు రాత్రి మచ్చబొల్లారం లోని ఓ కంపౌండ్‌లో కల్లు సేవించినట్లు తేలింది. యాప్రాల్‌లో ఆటో బుక్ చేసుకుని అల్వాల్ పోలీసు స్టేషన్‌కు వచ్చి భర్తపై ఫిర్యాదు చేసిన మాట కూడా వాస్తవం. ఫిర్యాదు చేసి ఇంటికి వెళుతున్న క్రమంలోనే అత్యాచార ఘటన జరిగిందని బాధితురాలు పేర్కొన్నారు. పరారీలో ఉన్న వారుగా పేర్కొంటున్న ఇద్దరు వ్యక్తులు కోసం ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి.

## తెలంగాణ ఉద్యమకారులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి

### ఉద్యమకారుల సమితి ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జులై 15, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమకారులపై పోలీసులు అక్రమంగా పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని తెలంగాణ ఉద్యమకారుల సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. సోమవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సమితి అధ్యక్షుడు సుల్తాన్ యాదగిరి అధ్యక్షతన జరిగింది. ప్రభుత్వపరంగా గుర్తించి చిన్న కుటుంబాలను ఆదుకున్నారని, అమరుల కుటుంబాలను వెంటనే ఆదుకోవాలని కోరింది. తెలంగాణ సమరయోధుల విస్తృత కమిటీని అధికారికంగా వెంటనే ఏర్పాటు చేయాలని, తెలంగాణ తొలి మలిదశ ఉద్యమకారులకు గుర్తింపుపత్రాలు ఇవ్వాలని, కాంగ్రెస్ మేనిఫెస్టోలో చేర్చిన దాని ప్రకారం ఉద్యమకారులకు 250గజాల ఇంటి స్థలంతోపాటు 4 గదుల ఇంటిని నిర్మించి ఇవ్వాలి తదితర డిమాండ్లతోపాటు అమరవీరుల స్మృతి వనం 100 ఎకరాలలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# షాద్‌నగర్ అభివృద్ధి ఇక శరవేగం

## రోడ్లు, భవనాల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

### పక్షం రోజుల్లో చటాన్‌పల్లి ఆర్‌ఓబి ప్రారంభం

**షాద్‌నగర్, జులై 15, ప్రభాతవార్త:** 44వ జాతీయ రహదారిపై ఉన్న షాద్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధి ఇక శరవేగంగా జరగనున్నదని, రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు మరో 15 రోజుల్లో ప్రారంభం కాబోతున్నాయని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు నిర్వహించే క్రమంలో హైదరాబాద్ నుంచి షాద్‌నగర్ మీదుగా వెలుతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారెడ్డిలకు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో షాద్‌నగర్ బైపాస్‌లోని పారడైస్ హోటల్ సమీపంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మంత్రికి పూలమాల శాలువ వేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలను ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ... గత కొంత కాలంగా పెండింగ్‌లో ఉన్న చటాన్‌పల్లి ఆర్వోబీ బ్రిడ్జి పనులు మరో 15 రోజుల్లో ప్రారంభం కాబోతున్నాయని ఆయన షాద్‌నగర్ ప్రజలకు శుభావార్త తెలిపారు. ఈ బ్రిడ్జి నిర్మాణానికి గతంలో 90 కోట్ల వ్యయంతో సిద్ధం చేసేందుకు ప్రణాళికలు చేశారని ఆ నిధులు సరిపోవని మీ ఎమ్మెల్యే శంకర్ చొరవతో భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని 190 కోట్లకు పెంచడం జరిగిందని ఆయన వివరించారు. అదేవిధంగా 4 కోట్ల నిధులతో స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్‌హౌస్‌ను నిర్మించబోతున్నామని ఆయన మీడియాకు తెలిపారు. హైద రాబాద్ నుంచి కర్నూల్ వరకు గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం కోసం కేంద్ర మంత్రిని కలవడం జరిగిందని తెలిపారు. ఈ పనులకు 5వేల కోట్ల రూపాయలతో అంచనాలు రూపొందించ బడ్డాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో పెద్ద ఎత్తున అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు రూపొందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ... షాద్‌నగర్ ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ద తీసుకుంటున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, షాద్‌నగర్ నియోజకవర్గ అభివృద్దే తమ ధ్యేయమని, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మంత్రి వెంట జడ్చర్ల నియోజకవర్గంలో జరిగే పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడానికి తరలి వెళ్లారు.



మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే శంకర్ తదితరులు

# నిరుద్యోగుల సమస్యలపై అఖిలపక్ష సమావేశం అవసరం

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య లేఖ

**హైదరాబాద్ (సైఫాబాద్), జులై 15, ప్రభాతవార్త:** తమ న్యాయమైన సమస్యల సాధన కోసం నిరుద్యోగులు ఉద్యమించడం సమంజసమేనని, వాటిని పరిష్కరించడానికి సిఎం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటుచేయాలని రాజ్య సభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య కోరారు. ఈ మేరకు సిఎం రేవంత్‌రెడ్డికి సోమవారం ఆర్.కృష్ణయ్య లేఖ రాశారు. ప్రభుత్వం నిరుద్యోగుల ఉద్యమాలపై నిర్బంధం విధించడం సరికాదన్నారు.

గ్రూప్-1లో మెయిన్స్‌కు పరీక్షలకు 1:100 మంది కోరుతున్నారని, బిసి, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్‌లు అమలులో అన్యాయం జరిగిందని, దీనిపైన చర్చిం చాలని, గ్రూప్-1లో 563 నుంచి 1600ల కు పోస్టులను పెంచాలని, గ్రూప్-2లో 780 నుంచి 2 వేల వరకు పోస్టులు పెంచాలని, గ్రూప్-3 పోస్టులను 1100 నుంచి 3 వేలవరకు పెంచాలని నిరుద్యోగులు కోరుతున్నారని, టీచర్ పోస్టులు 11 వేల నుంచి 25 వేలకు పెంచాలని, డిఎస్సీ రెండు నెలలు వాయిదా వేయాలని డిమాండ్ చేశారు.

పై డిమాండ్లతో ఉద్యమాలు చేస్తున్న నిరుద్యో గులతో చర్చిద్దామన్నారు. పార్లమెంట్ లోనూ 25 వేలకుపైగా పోస్టులు ఖాళీగా ఉన్నట్లు కేంద్ర విద్యామంత్రి గురు్త చేశారని ఆర్.కృష్ణయ్య తెలిపారు. పైడిమాండ్లపై సిఎం, మంత్రులు నిరుద్యోగుల నోరునొక్కే ప్రయత్నం చేయడం సరైనది కాదన్నారు.

# స్వయం ఉపాధి అవకాశాల మెరుగుదలకు కృషి

### ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్‌అలీ



సోమవారం ప్రపంచ యువజన నైపుణ్య దినోత్సవాల కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ తదితరులు

**హైదరాబాద్, జులై 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో యువతీ యువకులకు స్వయం ఉపాధి అవకా శాలను మెరుగుపర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ముందుకు సాగుతోందని ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి మహ్మద్ అలీషబ్బీర్ అన్నారు. సోమవారం ప్రపంచ యువజన నైపుణ్య దినోత్సవాలు నగరంలోని బంజారాహిల్స్‌లోని సేవాలాల్ బంజారా భవన్‌లో రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ సెట్విన్ ఆధ్వర్యంలో ఘ నంగా నిర్వహిం చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అలీషబ్బీర్ జ్యోతిని వెలిగించి కార్య క్రమాన్ని ప్రారం భించి ప్రసంగిం చారు.

సెట్విన్ ఎండి కె. వేణుగోపాలరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్య క్రమంలో సెట్విన్, పర్యా వరణ శిక్షణ సంస్థలు ఏర్పాటు చేసిన ప్రదర్శనలను అతిథులు తిలకించారు. సెట్విన్ సంస్థను అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కృత నిశ్చయం తో ఉందన్నారు. యువత సంస్కృతిని ప్రతిబింబిం చడానికి కృషి చేయడానికి తోడుగా క్రీడలు ఇతర రంగాలలో దృష్టిని సారిస్తే ఎంతో మానసిక ఉల్లాసం కలుగుతుందని, క్రీడలను అభివృద్ధి చేయడానికి క్రీడలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాజ్యసభ సభ్యుడు ఎం.అనీల్‌కుమార్ యాదవ్ రాష్ట్రప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉత్తమమైన అవకాశాలను అందించ డానికి ముందుకు సాగుతోందన్నారు. శాసనసభమండలి సభ్యురాలు సురభివాణి దేవి మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకులకు అధునాతన కోర్సులను ప్రవేశపెట్టి శిక్షణ ఇవ్వడం విశేషమన్నారు. రాష్ట్ర యువజన సర్వీసులు, పర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్యకార్యదర్శి వాణీప్రసాద్ మాట్లాడుతూ యువతీ యువకుల్లో నైపుణ్యత పెంచుకోవడానికి సెట్విన్ లాంటి సంస్థలు దోహదం చేస్తాయన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ మీరా రెహ్మత్ అలీబేగ్ ఖాద్రీ,రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ కె.శివరాంరెడ్డి మాట్లాడారు. తెలంగాణ చేనేత వస్త్రాలు పోచంపల్లి, గద్వాల్, నారాయణపేట, గొల్లభామ చీరలను ఉపయోగించి సెట్విన్‌కు చెందిన ఫ్యాషన్ డిజైనింగ్ విద్యార్థులు సంప్రదాయ ఫ్యాషన్ షోతో పాటు సంస్థ బ్యూటీషియన్ విద్యార్థులచే బ్రైడ్స్ ఆఫ్ ఇండియా షో కూడా అద్భుతంగా సాగింది.

ఈ కార్యక్రమంలో సెట్విన్ ఎకౌంట్స్ ఆఫీసర్ సురేష్‌బాబు, తెలంగాణ ఎల్పీజీ డిస్ట్రిబ్యూ టర్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జగన్మోహన్‌రెడ్డి, జువ్వాడి శ్రీచరణ్, కోశాధికారి ఐలిరెడ్డి పాల్గొన్నారు.

# టాస్క్‌ఫోర్స్‌కు పట్టుబడిన నకిలీ విద్యుత్‌వైర్లు

### వ్యాపారి అరెస్టు.. బడా కంపెనీల పేరిట కల్తీ సరుకు అమ్మకాలు

**హైదరాబాద్, జులై 15, ప్రభాతవార్త:** హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ పోలీసులకు నకిలీ కరెంటు వైర్లు అమ్ముతున్న ఓ వ్యాపారి పట్టుబడ్డాడు. ఈ సందర్భంగా ఇతని వద్ద పేరెన్నిక గల బడా కంపెనీల పేరిట వున్న 77 లక్షల రూపాయల నకిలీ కరెంటు వైర్లు పట్టుబడ్డాయ. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి సుధీంద్ర సోమవారం మీడియాకు వెల్లడించారు. రాజ స్థాన్‌కు చెందన దయారాం చౌదరి (21) కొన్నేళ్ల క్రితం హైదరాబాద్‌కు వచ్చి గౌలిగూడ ప్రాంతంలో పవన్ ఎంటర్ ప్రైజెస్ పేరిట ఒక దుకాణం తెరిచి కరెంటు వైర్లు అమ్మసాగాడు. మొదట్లో నాణ్యమైన వస్తువులు అమ్మిన ఇతను ఇందులో పెద్దగా లాభాలు లేకపోవడంతో దారి తప్పి నకిలీ ఉత్పత్తులు అమ్మసాగాడు. ఈ క్రమం లో ఇతని బావమరిది నరేంద్ర చౌదరి వెంట వుండే వాడు. గుజరాత్, ఢిల్లీ సహా మరికొన్ని ప్రాం తాల నుంచి ఫినొలెక్స్, వి గార్డ్, పా లికాబ్, అంకూర్, గోల్డ్‌మెడల్, జిఎం కంపెనీ వంటి బడా కంపె నీలకు చెందిన ఉత్పత్తులుగా నమ్మిస్తూ దొంగ సరుకును మార్కెట్లో తనకు తెలిసిన వారి ద్వారా అమ్మించసాగాడు. ఈ గోల్‌మాల్‌లో ఇతని బావ మరిది ఇతని బావమరిది నరేంద్ర చౌదరి వెంట వుండేవాడు. కాగా ఈ గోల్‌మాల్ వ్యవ హారాలపై పక్కా సమాచారం అందు కున్న సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ నేతృత్వంలోని పోలీసు బృందం ఆదివారం రాత్రి గౌలిగూడలోని దయారాం చౌదరి దుకాణంపై దాడిచేయగా 77 లక్షల నకిలీ కరెంటు వైర్లు పట్టు బడ్డాయి. ఈ కేసులో ఇతని బావమరిని నరేందర్‌చౌదరి పారిపోయాడు. ఇతని కోసం గాలిస్తు న్నారు. పట్టుబడ్డ వ్యాపారిని నకిలీ సరుకును తదుపరి విచారణ నిమిత్తం అఫ్జల్‌గంజ్ పోలీసులకు అప్పగించారు.

# రచయితల స్పర్థతోనే సాహిత్య వికాసం

### సారస్వత పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి

### వైభవంగా ఉత్తమ గ్రంథాలకు సారస్వత పరిషత్తు రాష్ట్రస్థాయి పురస్కారాలు ప్రదానం

**హైదరాబాద్ (నాంపల్లి), జులై 15, ప్రభాతవార్త :** ఉత్తమ సాహిత్యం, సాహిత్య వికాసం పరిఢ విల్లాలంటే రచయితల్లో పోటీతత్వం ఎంతో అవస రమని పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం మాజీ ఉపాధ్యక్షుడు, సారస్వత పరిషత్తు అధ్య క్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అన్నారు. పోటీ తత్వంతో సృజనశక్తిని పెంచుకుంటూ ముందుకు సాగితే తప్పక బహుమతి రావడమేకాక పాఠకుల్లో ఆదరణ పెరుగుతుందని స్పష్టం చేశారు. తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియల్లో వెలువడిన ఉత్తమ గ్రంథాలకు తెలంగాణ సారస్వత పరిషత్తు రాష్ట్రస్థాయి పురస్కారాలను అందించింది. ఈ మేరకు బొగ్గులకుంట తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రాంగణంలోని డా. దేవులపల్లి రామాను జరావు కళామందిరంలో సోమవారం రాత్రి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు, పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన జరిగిన పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమానికి పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జుర్రు చెన్నయ్య స్వాగతోప న్యాసంలో పురస్కారాల నేపథ్యాన్ని, స్వీకర్తల విశేషాలను వివరించారు. ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోప న్యాసంలో ఎంతో పారదర్శకంగా మూల్యాంకన ప్రకారం ప్రామాణికంగా పురస్కారాలకు ఎంపిక జరిగిం దని, ఎవ్వరూ అసంతృప్తితో లేరని తెలుపుతూ అందుకు సహకరిస్తున్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పరిషత్తు ఆర్థిక స్తోమతకు, నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక కార్య క్రమాలకు అనుగుణంగా సహాయ సహకారాలు అందిం చడానికి మంత్రి జూపల్లి కృష్ణారావు భరోసా ఇచ్చినందుకు ఆనందాన్ని, కృతజ్ఞతలు వెల్లడించారు. అనంతరం పరిషత్తు కార్యవర్గ సభ్యుడు రింగు రామమూర్తి నిర్వహణలో ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, డా. జె.చెన్నయ్యలు సాహిత్య విమర్శలో బండారి రాజ్‌కుమార్; కథలో డా. పసునూరి రవీందర్; ఇతరాల విభాగంలో రావుల పుల్లాచారిలను ఘనంగా సత్కరించి ఉత్తమగ్రంథ పురస్కారాలను; పోలీస్ భూమేష్ రచించిన స్వేచ్ఛకు సంకెళ్ల కవితా సంపుటికిగాను యువ పురస్కారం; పుస్తకాలతో నిమిత్తం లేకుండా సాహిత్యరంగంలో సమగ్ర కృషిని గుర్తిస్తూ ప్రతీయేటా నలుగురు ప్రముఖులకు పరిషత్తు అందజేస్తున్న వరిష్ట పురస్కారాలను సాహితీవేత్త డా. శ్రీరంగాచార్య; కవి, రచయిత జింబో; ప్రజాకవి జయరాజు; కథా నవలా రచయిత బోరి మురళీధర్‌లకు అంద జేశారు. ఉత్తమ గ్రంథ రచనలు, వరిష్ట పురస్కారాల గ్రహీతలకు పుర స్కారంతోపాటు ఒక్కొక్కరికి 20వేల రూపాయల నగదు, యువ పురస్కారానికి 10వేలతోపాటు జ్ఞాపిక, శాలువాతో ఘనంగా సత్కరించి శుభాభినందనలు తెలిపారు. చివరిగా పురస్కార గ్రహీతలు తమ స్పందన తెలిపారు.

పద్య/గేయ కవిత్వంలో రాచాలపల్లి బాబు దేవిదాసశర్మ; వచన కవిత్వంలో గోట నిర్మలారాణి; నవలలో డా. మెన్నం ఉపేందర్;



సభలో ప్రసంగిస్తున్న శివారెడ్డి, చెన్నయ్య, రామమూర్తి, పురస్కారగ్రహీతలు

## దివ్యాంగులకు తప్పని సదరం కష్టాలు

**హైదరాబాద్, జులై 15, ప్రభాతవార్త:** సదరం స్లాట్ల బుకింగ్‌కై వికలాంగులు ప్రధానంగా దివ్యాంగులు అష్టకష్టాలు పడుతున్నారు. గతంలో స్లాట్ల రిజిస్ట్రేషన్ల కోసం మీ సేవ చుట్టూ నెలల తరబడి తిరిగినా బుక్ కావడంలేదు. ప్రస్తుతం ప్రభుత్వం స్లాట్ బుకింగ్‌ను నిరంతర ప్రక్రియగా చేసినా ఫలితం లేకుండా పోయింది. స్లాట్ బుక్ అయినా ఫోన్‌కు మెసేజ్ రాకపోవడంతో తాము ఎప్పుడు హాస్పిటల్‌కు వెళ్లి టెస్ట్‌లు చేయించుకోవాలో తెలియడం లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో తమ డేట్ ఎప్పుడని ఆసుపత్రులు, డీఆర్‌డీవో, డీఎంహెచ్‌వో కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. మరోవైపు సదరం క్యాంపుల్లో డాక్టర్ల కొరత వేధిస్తోంది. జిల్లా వ్యాప్తంగా వేలాది మంది సదరం సర్టిఫికెట్ల కోసం ఎదురు చూస్తుండగా, ప్రతీ నెలా 200 నుండి 250 స్లాట్లు కూడా ఉండని పరిస్థితి ఏర్పడింది.

## ఎలాంటి నిబంధనలు లేకుండా రుణమాఫీ అమలు చేయాలి

### బిజెపిఎల్‌పి నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 15, ప్రభాతవార్త:** తెలంగాణలో ఎటువంటి నిబంధనలు లేకుండా రుణమాఫీ అమలు చేయాలని బిజెపిఎల్‌పి నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మట్లాడారు. కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని అన్నారు. రేషన్‌కార్డు అనే నిబంధన పెట్టి చాలా మందికి ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఒకే రేషన్ కార్డులో ఉన్న అన్నదమ్ములు భూములు పంచుకుని విడివిడిగా లోన్ తీసుకుంటే వారి పరిస్థితి ఏమిటన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాడి ఎనిమిది నెలలు అవుతున్నా, ఇప్పటి వరకు ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదని, కానీ ఇప్పుడు రుణమాఫీఇ మాత్రమే రేషన్‌కార్డును లింక్ చేస్తోందని విమర్శించారు. ఇంటో ఒకే రేషన్‌కార్డు మీద చాలా మంది ఉన్నారని అందులో నలుగురి మీద లోన్ ఉంటే ఒక్కరికి చిన్న ఉద్యోగం ఉన్నా కుటుంబం మొత్తానికి తెల్ల రేషన్ కార్డు తీసేస్తామని చెప్పారన్నారు.

## విమాన ఇంధన పన్ను 10 శాతానికి పెంపు!

### సర్కార్ యోచన

**హైదరాబాద్, జులై 15, ప్రభాతవార్త:** ఆదాయన్ని పెంచుకునే మార్గాలను తెలంగాణ సర్కార్ అన్వేషిస్తోంది. ఇందులో భాగంగా విమానాలకు వినియోగించే ఇంధనం (ఏటీఎఫ్) పన్నుపై దృష్టి సారించింది. విమానాల ఇంధనంపై విలువ ఆధారిత పన్ను (వ్యాట్) ప్రస్తుతం 5 శాతం ఉండగా, దాన్ని రెట్టింపు అంటే 10 శాతానికి పెంచాలని ఆలోచన చేస్తోంది. ఇందువల్ల రాష్ట్ర ఖజానాకు ఏడాదికి 300 కోట్ల రూపాయల మేర అదనపు ఆదాయం సమకూరుతుందని అంచనా వేస్తోంది.

## 8 జిల్లాల్లో పామాయిల్ ఇండస్ట్రీలు

**హైదరాబాద్, జులై 15, ప్రభాతవార్త:** తెలంగాణలోని ఎనిమిది జిల్లాల్లో పామాయిల్ ఇండస్ట్రీలను ఏర్పాటు చేయాలని ఉద్యాన శాఖ నిర్ణయించింది. ఇందుకు అనుగుణంగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో లక్ష ఎకరాల్లో ఆయిల్‌పామ్ పంటను సాగు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అనుకూలమైన జిల్లాల్లో ఆయిల్‌పామ్ సాగుకు ప్రణాళికను రూపొందించింది. అందుకు అనుగుణంగా జిల్లాల వారీగా లక్ష్యాలను నిర్ధారించింది. రాష్ట్రంలోనే అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 13 వేల ఎకరాల్లోను, అత్యల్పంగా ఆసిఫాబాద్ జిల్లాలో ఆయిల్‌పామ్ సాగును చేపట్టాలని లక్ష్యంగా కలిగి ఉంది. తెలంగాణలో అధికారులు నిర్ధారించిన ఆయిల్‌పామ్ సాగు లక్ష్యాలు ఈ విధంగా ఉన్నాయి. ఖమ్మం జిల్లాలో 13 వేల ఎకరాల్లోను, కొత్తగూడెంలో 11 వేల ఎకరాలు, నల్లగొండలో 6,700 ఎకరాలు, మహబూబాబాద్‌ల 5,000 ఎకరాలు, సిద్ధిపేట్‌లో 4,800 ఎకరాలు, సూర్యాపేట్‌లో 4,800 ఎకరాలు, నిర్మల్‌లో 4,200 ఎకరాలు, జగిత్యాలలలో 3,850 ఎకరాలు, వరంగల్‌లో 3,800 ఎకరాలు, భువనగిరిలో 3,500 ఎకరాలు, జనగామ్‌లో 3,400 ఎకరాలు, నాగర్‌కర్నూల్ జిల్లాలో 3,000 ఎకరాల్లోనూ ఆయిల్‌పామ్‌ను సాగు చేయాలని లక్ష్యాలను నిర్ణయించింది.

# 'క' టీజర్ లాంచ్ ఈవెంట్

యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న భారీ పీరియాడిక్ థ్రిల్లర్ సినిమా 'క'. నయన్ సారిక, తన్వీ రామ్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఈ సినిమాను శ్రీమతి చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో బ్యానర్‌పై చింతా గోపాల కృష్ణ రెడ్డి భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో నిర్మిస్తున్నారు. దర్శక ద్వయం సుజీత్, సందీప్ విలేజ్‌బ్యాక్ డ్రాప్ యాక్షన్ థ్రిల్లర్ కథతో రూపొందిస్తున్నారు. 'క' సినిమా త్వరలో తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకు రాబోతున్నారు. సోమవారం ఈసినిమా టీజర్ రిలీజ్ లాంచ్ కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో గ్రాండ్‌గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కో ప్రొడ్యూసర్ వినీషా రెడ్డి మాట్లాడుతూ 'క' మా అందరికీ ఎంతో స్పెషల్ ఫిల్మ్. డైరెక్టర్స్ సుజీత్, సందీప్ కొత్త కాన్సెప్ట్‌తో ఈ సినిమాను రూపొందించారన్నారు. ఆర్ట్ డైరెక్టర్ సుధీర్ మాట్లాడుతూ, హీరో కిరణ్ అన్న, నిర్మాత గోపాలకృష్ణ, డైరెక్టర్స్ సుజీత్, సందీప్ లేకుంటే 'క' సినిమా ఉండేది కాదు అన్నారు. ఎడిటర్ శ్రీ వరప్రసాద్ మాట్లాడుతూ 'క' సినిమా హీరో కిరణ్ అన్న కెరీర్‌లో బెస్ట్ మూవీ అవుతుంది. సౌండ్, విజువల్స్, ఇతర ప్రొడక్షన్ వాల్యూస్‌లో ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా చేసిన సినిమా ఇది అన్నారు. డివొపి విశ్వాస్ డేనియల్ మాట్లాడుతూ ఈ మూవీకి వర్క్ చేసేందుకు మా ప్రొడ్యూసర్ గోపాలకృష్ణ ఎంతో ఫ్రీడమ్ ఇచ్చారు. ఈ స్క్రిప్ట్ విన్న తర్వాత మెస్మరైజ్ అయ్యాను అన్నారు. డివొపి సతీష్ రెడ్డి మాట్లాడుతూ, 'క' సినిమా కథ విన్న తర్వాత మా టీమ్ అందరికీ ఇది జీవితంలో ఒకసారి దొరికే సినిమా అనిపించింది. దర్శకులు సుజీత్, సందీప్ కథను అంత బాగా రాయడమే కాదు అంతే బాగా స్క్రీన్ మీదకు తీసుకొచ్చారు అన్నారు. క్రియేటివ్ ప్రొడ్యూసర్ రితికేష్ గోరక్ మాట్లాడుతూ, మా ప్రొడ్యూసర్ నమ్మకం, డైరెక్టర్స్ విజన్, కిరణ్ కష్టం కలిస్తే మా 'క' సినిమా అన్నారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ చవన్ మాట్లాడుతూ డబ్బుతో పాటు గుండె ఉన్న ప్రొడ్యూసర్ మా గోపాలకృష్ణ. అందుకే 'క' లాంటి సినిమా చేయగలిగామన్నారు. నిర్మాత చింతా గోపాలకృష్ణ రెడ్డి మాట్లాడుతూ మూడు క లను నమ్ముకుని 'క' సినిమా నిర్మించాను. అందులో మొదటి క కథ. చాలా కథలు విన్న తర్వాత 'క' సినిమా కథలో డిఫరెన్స్, కంటెంట్ ఉన్నాయని బలంగా అనిపించింది అన్నారు. దర్శకుడు సుజీత్ మాట్లాడుతూ, మాకు 'క' సినిమాకు డైరెక్షన్ చేసే అవకాశం రావడానికి మొదటి కారణం శ్రీధర్. ఆయన ఎస్‌ఆర్ కల్యాణమండపం డైరెక్టర్. మేము చెప్పిన కథ విని కిరణ్ దగ్గరకు తీసుకెళ్లాడు. ఈ మూవీ ఇంత బాగా రావడానికి మా ప్రొడ్యూసర్ సపోర్ట్ ఎంతో ఉంది అన్నారు.



# 'శశి మధనం' సూపర్ సక్సెస్

సోనియా సింగ్, పవన్ సిద్దు లీడ్ రోల్స్‌లో వినోద్ గాలి దర్శకత్వంలో రూపొందిన వెబ్ సిరిస్ శశి మధనం. హరీష్ కోహిర్కర్ నిర్మించారు. ఇటీవలే ఈటీవీ విన్‌లో రిలీజైన ఈ వెబ్ సిరిస్ ట్రిమెండస్ రెస్పాన్స్‌తో సూపర్ హిట్ అయ్యింది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ గ్రాండ్‌గా సక్సెస్ మీట్‌ని నిర్వహించింది. సక్సెస్ మీట్‌లో హీరోయిన్ సోనియా సింగ్ మాట్లాడుతూ, నా టీవీ కెరీర్ ఈటీవీతో మొదలైంది. మళ్లీ ఓటీటీలో ఈ టీవీ విన్‌లో చేయడం చాలా ఆనందంగా వుంది. శశి మధనంను ఇంత పెద్ద సక్సెస్ చేసిన అందరికీ థాంక్స్. హరీష్ అన్న లేక పోతే ఈ ప్రాజెక్ట్ వుండేది కాదు. అలాగే నితిన్, సాయి అన్న కూడా చాలా సపోర్ట్ చేశారు. వినోద్ అద్భుతమైన స్క్రిప్ట్‌తో వచ్చారు. పవన్‌తో పాటు ఈ సిరిస్‌లో పనిచేసిన అందరికీ థ్యాంక్స్. హీరో పవన్ సిద్దు మాట్లాడుతూ, నిర్మాత హరీష్ అన్న, నితిన్, సాయి అన్న థ్యాంక్స్. శశి మధనం సక్సెస్ చాలా ఆనందాన్ని ఇచ్చింది. డైరెక్టర్ వినోద్ అద్భుతంగా తీశారు. అలాగే టీంలో అందరూ ది బెస్ట్ ఇచ్చారు. ఈటీవీ విన్‌కి కృతజ్ఞతలు. మా నుంచి వచ్చే ప్రాజెక్ట్‌కి మీ సపోర్ట్ కావాలి. సోనియా వుంది. కాబట్టే నేను ఇంకాస్త ఫ్రీగా ఎఫర్ట్స్ పెట్టగలిగాను. మిగిలిన ప్రాజెక్ట్స్‌కి కూడా సపోర్ట్ ఇవ్వాలని కోరుకుంటున్నాను. అందరికీ థాంక్ యూ సోమచ్ అన్నారు. డైరెక్టర్ వినోద్ గాలి మాట్లాడుతూ, మా డైరెక్షన్ డిపార్ట్మెంట్ అంతా చాలా హార్డ్ వర్క్ చేశారు. మా నిర్మాత హరీష్‌కి థాంక్స్. మొదటి నుంచి బలంగా నమ్మారు. నితిన్, సాయి అన్న థాంక్స్. ఈ టీవీ విన్, అందరికీ థాంక్స్. ఈ సక్సెస్‌ని రామోజీ రావుకి అంకితమిస్తున్నాం అన్నారు. ఈటీవీ విన్ కంటెంట్ హెడ్ నితిన్ మాట్లాడుతూ, శశి మధనం సక్సెస్ చాలా ఆనందాన్ని ఇచ్చింది. గత నెలలో రామోజీ రావు సర్గస్తులైన ప్పుడు, మేము అంతా దిగులుగా వున్నప్పుడు మా కొచ్చిన సక్సెస్ శశిమధనం. వి ఆర్ వెరీ వెరీ హ్యాపీ. శశిమధనం నుంచి ఎంగేజింగ్ కంటెంట్ అని నమ్మాం. మా నమ్మకం నిజమైంది. సబ్ స్క్రిప్షన్స్ వస్తున్నాయి. మేము పెట్టి ఇన్వెస్ట్మెంట్ తొలి నెలలోనే రికవరీ అయ్యింది. సీజన్ 2 వర్క్ కూడా స్టార్ట్ అయ్యింది. బాపినీడుకి, ఈటీవీ మేనేజ్మెంట్‌కి థాంక్ యూ. ఈటీవీ విన్ నుంచి చాలా అద్భుతమైన కంటెంట్ రాబోతోంది. శశి మధనం టీం అందరికీ పేరు పేరున థాంక్స్ చెప్పారు. ఈటీవీ విన్ సాయికృష్ణ మాట్లాడుతూ, శశి మధనం సక్సెస్ మీట్‌ని సెలబ్రేట్ చేసుకోవడం చాలా ఆనందంగా వుంది. డైరెక్టర్ వినోద్, నటీనటులు అందరికీ థాంక్‌యూ, సోనియా, సిద్దు సిరిస్‌ని చాలా క్యూట్‌గా మార్చేశారు. ఏడాదిలో 16 సినిమాలు నాలుగు వెబ్ సిరిస్‌లు చేస్తున్నాం. ఈ ఇరవై మంది కొత్త దర్శకులే.



# 'కన్నప్ప'లో నాథనాథుడుగా శరత్‌కుమార్

డైనమిక్ హీరో విష్ణు మంచు 'కన్నప్ప' ప్రాజెక్ట్‌మీద భారీ అంచనాలు ఏర్పడ్డాయి. రీసెంట్‌గా విడుదల చేసిన టీజర్‌తో కన్నప్ప మీద మరింత బజ్ ఏర్పడింది. సినిమాలోని యాక్షన్‌సీక్వెన్స్, విజువల్స్ గురించి అందరూ మాట్లాడుకున్నారు. కన్నప్ప ఎప్పుడెప్పుడు వస్తుందా? అని ప్రేక్షకులంతా ఎదురు చూస్తున్నారు. ఈ మధ్యే కన్నప్ప వాడిన విల్లు విశేషాలు నెట్టింట్లో ట్రెండ్ అయ్యాయి. తాజాగా కన్నప్ప చిత్రం నుంచి శరత్‌కుమార్ పాత్రకు సంబంధించిన అప్డేట్ వచ్చింది. శరత్‌కుమార్ పుట్టిన రోజు సందర్భంగా నేడు ఆయన క్యారెక్టర్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ చిత్రంలో ఆయన నాథనాథుడిగా కనిపించబోతున్నారు. తాజాగా రిలీజ్ చేసిన పోస్టర్‌లో ఆయన ఉగ్రరూపాన్ని మనం చూడొచ్చు. ఓ యోధుడిలా శరత్‌కుమార్ కనిపిస్తున్నారు. పోస్టర్‌లో ఆయన ఉగ్ర రూపాన్ని మనం చూడొచ్చు. ఓయోధుడిలా శరత్‌కుమార్ కనిపిస్తున్నారు. అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద ఈ చిత్రాన్ని పద్మశ్రీ డా. మోహన్ బాబు నిర్మిస్తున్నారు. ఈ మూవీకి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. స్టీఫెన్ దేవస్సీ సంగీతాన్ని అందిస్తున్నారు. విజువల్ ట్రీట్ ఇచ్చేలా, ఇండియన్ స్క్రీన్ మీద మునుపెన్నడూ చూడనటు వంటి గ్రాండియర్ తో కన్నప్ప చిత్రం రానుంది. మోహన్‌లాల్, అక్షయ్ కుమార్, ప్రభాస్, మోహన్‌బాబు, బ్రహ్మానందం, ప్రీతి ముకుందన్, కాజల్ అగర్వాల్ వంటి భారీ తారాగణంతో తెరకెక్కిన ఈ చిత్రం డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు రానుంది.



# దేవిశ్రీ ప్రసాద్ లైవ్ షో..

హైదరాబాద్ మహానగరంలో ప్రముఖ సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ లైవ్‌షో పర్ఫార్మెన్స్ ఉంటుందని స్వయంగా ఆయనే ప్రకటించారు. జులై 14న రాక్‌స్టార్ డీఎస్‌పీ తన సోషల్ మీడియా ఖాతాలో డిఎస్‌పి లైవ్‌ఇండియా టూర్ లో భాగంగా హైదరాబాద్‌లో ప్రదర్శన ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. దేశ వ్యాప్తంగా ఆయన మ్యూజిక్ ప్రదర్శనలు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. అందులో భాగంగా హైదరాబాద్ నుంచే ఈ వేడుక ప్రారంభం కానున్నట్లు తెలిపారు. ఈప్రకటన చూసిన సంగీతప్రియుల ఆనందానికి అవధులులేవు. 25 సంవత్సరాలుగా తాను సంగీత ప్రపంచంలో ఎన్నో విజయాలు సాధించారు. అలాంటి మొదటి సారి హైదరాబాద్‌లో డీఎస్‌పీ లైవ్‌షో ఉంటుందంటే ఎలా ఉంటుందో అని అందరూ ఎంతో సంతోషంగా ఉన్నారు. ఇన్నాళ్లు సినీ ప్రపంచంలో సంగీత రారాజుగా ఉన్నాడు. తెలుగు, తమిళ్, హిందీ ఇతర భాషల్లో సైతం సంగీతం అందించి అందరిని ఉర్రూతలూగించారు. ఇప్పుడు లైవ్‌షో ద్వారా తన సొంత ప్రజల్ని, ఆయన్ని గుండెల్లో పెట్టుకున్న అభిమానులను అలరించడానికి సిద్ధం అయ్యారు. కళ్లు మిరుమిట్లు గొలిపే లైటింగ్, స్టేజ్ సెటప్, లైవ్ కంపోజిషన్‌లలో అద్యంతం అలరించే విధంగా ఈ ఉండబోతోంది. సంగీత ప్రియులు అభిరుచికి తగ్గట్టు ఉండే వాతావరణంలో అందరిలో జోష్ నింపే మ్యూజిక్‌తో ఈ కాన్సెర్ట్ ఓ మరుపు రాని అనుభూతిగా చరిత్రలో మిగిలి పోనుంది. యుఎస్, యుకె, యూరప్, ఆస్ట్రేలియా, యుఎఇలతో పాటు ఇతర దేశాలలో విజయవంతంగా ప్రదర్శనలు ఇచ్చి ఇప్పుడు స్వదేశం తిరిగి వచ్చారు. సొంతగడ్డపై సంగీత ప్రియులను మైకంలో పడేయ్యడానికి సిద్ధం అయ్యారు. డీఎస్‌పీ మ్యూజిక్, ఎనర్జీ గురించి అందరికీ తెలుసు. అంతర్జాతీయ వేదికలపై ఆయన చేసిన ఎన్నో ప్రొగ్రామ్స్ విపరీతమైన క్రేజ్‌ను సంపాదించుకున్నాయి. ఆయన మ్యూజిక్‌కు ప్రపంచమే ఊగిపోయింది. అలాంటి డీఎస్‌పీ ఇప్పుడు మనదేశంలో ప్రదర్శనలు ఇవ్వడానికి పూనుకున్నారు. అందులో భాగంగా సొంత గడ్డ హైదరాబాద్‌లో ఆయన మొదటి ప్రదర్శనతో ఈ డిఎస్‌పి లైవ్‌ఇండియా టూర్ ప్రారంభించనున్నారు. డిఎస్‌పి లైవ్‌ఇండియా టూర్ ప్రొగ్రామ్‌ను, ఎసిటిసి అనే ఈవెంట్ సంస్థ నిర్వహిస్తోంది. ఇది కేవలం సంగీత కచేరి మాత్రమే కాదు, డ్యాన్సులతో అలరించే ఓ అద్భుతమైన సందడి కలిగించే ఈవెంట్.



# మార్వెల్ ఫ్యాన్స్ సంబురాలు..

మార్వెల్ సినిమాలు రిలీజ్‌కి రెడీ అయితే చాలు ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమాల్లో కనిపించే సూపర్ హీరోల అభిమానులకి సంబురాల్లో మునిగి తేలుతుంటారు. మార్వెల్ యూనీవర్స్ నుంచి డెడ్ పుల్ సిరీస్‌లో భాగంగా జులై 26న డెడ్ పుల్ అండ్ వాల్వరిన్ మూవీ రిలీజ్‌కి రెడీ అయిన విషయం విదితమే. ఇప్పటికే ఈ సినిమాకి సంబంధించిన ట్రైలర్ యూట్యూబ్‌లో మిలియన్స్ కొద్దీ వ్యూస్ అందుకోవడంతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న మార్వెల్ ప్యాన్స్‌లో ఉత్కంఠ రేపుతోంది.



ఈ సారి డెట్ పుల్‌తో పాటు వాల్వరిన్ కూడా వెండితెరపై అద్భుత విన్యాసాలు చేయబోతున్నాడు. ఇద్దరు సూపర్ హీరోలు ఒకేసారి అభిమానుల ముందుకు రానున్న నేపథ్యంలో డెడ్ పుల్ అండ్ వాల్వరిన్ మోస్ట్ ఫేవరేజ్ మార్వెల్ మూవీగా రికార్డులు క్రియేట్ చేస్తుంది. తాజాగా ఈ సినిమాకు ఉన్న క్రేజ్ రీత్య హైదరాబాద్‌లో మార్వెల్ సినిమాలు అభిమానులు సంబురాలు చేసుకున్నారు. ఇటీవలే డెడ్ పుల్ అండ్ వాల్వరిన్ టిక్కెట్లు బుకింగ్ మొదలైన సందర్భంగా తమ అభిమానాన్ని పెద్ద ఎత్తున సంబురాలు చేస్తూ చాటుకున్నారు. ఈ సెలబ్రేషన్ విడియోలు ప్రస్తుతం నెట్‌లో వైరల్ అవుతున్నాయి. డెడ్‌పుల్ అండ్ వాల్వరిన్‌లో ప్రధాన పాత్రదారులుగా రయన్ రెనాల్డ్స్, హుయ్ జాక్ మెన్ నటిస్తున్నారు. జులై26న ప్రపంచ వ్యాప్తంగా భారీ స్థాయిలో డెడ్‌పుల్ అండ్ వాల్వరిన్ విడుదల వ్వనుంది.

# 'సారంగదరియా' సక్సెస్ మీట్

రాజా రవీంద్ర ప్రధాన పాత్రలో సాయిజా క్రియేషన్స్ పతాకంపై చల్లపల్లి చలపతిరావు దివ్య ఆశీస్సులతో ఉమాదేవి, శరత్‌చంద్ర నిర్మాతలుగా పద్మారావు అబ్బిశెట్టి(అలియాస్ పండు) దర్శకుడిగా పరిచమైన చిత్రం'సారంగదరియా'. ఈసినిమా జులై 12న రిలీజ్ అయి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన రాబట్టుకుంది. ఈ చిత్రానికి ఆడియెన్స్ నుంచి మంచి రెస్పాన్స్ రావడం సక్సెస్‌మీట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌లో.. రాజా రవీంద్ర మాట్లాడుతూ.. 'సారంగదరియాకు మీడియా నుంచి మంచి సపోర్ట్ లభిస్తోంది. మాకు మంచి థియేటర్లు దొరికాయి. ఆడియెన్స్‌నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది. టీం చాలా కష్ట పడింది. నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు థాంక్స్' అని అన్నారు. నిర్మాత శరత్ మాట్లాడుతూ, 'సారంగదరియా విడుదలై అన్ని థియేటర్లలో బాగా ఆడుతోంది. ఇంతరెస్పాన్స్ చూస్తూ ఉంటే నాకు సంతోషంగా ఉంది. ఇంత మంచి సక్సెస్‌ను అందించిన ఆడియెన్స్‌కు థాంక్స్' అని అన్నారు. దర్శకుడు పద్మారావు అబ్బిశెట్టి మాట్లాడుతూ, 'సారంగదరియా సినిమాకు ఇంత మంచి రెస్పాన్స్ వస్తుండటం ఆనందంగా వుంది. సినిమా మీద ఫ్యాషన్‌తో సినిమా ఇండస్ట్రీలోకి వచ్చాను. మోయిన్, మోహిత్, యశస్విని చక్కగా నటించారు. రాజా అద్భుతంగా నటించారు. మా సినిమాను ఇంత ఆదరిస్తున్న ప్రేక్షకులకు థాంక్స్' అని అన్నారు. ఎగ్జిక్యూటివ్ నిర్మాత మహేష్ మాట్లాడుతూ.. 'సారంగదరియా సినిమాకు మంచి రెస్పాన్స్ వస్తోంది. కలెక్షన్లు పెరుగుతున్నాయి. హౌస్ ఫుల్ అవుతున్నాయి. ఇంత మంచి రెస్పాన్స్ ఇస్తున్న ఆడియెన్స్‌కు థాంక్స్' అని అన్నారు. ఆదిత్య మ్యూజిక్ నిరంజన్ మాట్లాడుతూ, 'రాజా రవీంద్ర అద్భుతంగా నటించారు. డెబ్యూ దర్శకుడిని నమ్మి ఆయన సాహసం చేశారు. సినిమాకు మంచి రెస్పాన్స్ వస్తోంది. సినిమాను ఆదరిస్తున్న ప్రేక్షకులకు థాంక్స్' అని అన్నారు. డిస్ట్రిబ్యూటర్ విశ్వనాథ్ మాట్లాడుతూ, 'సారంగదరియా విడుదలైన అన్ని థియేటర్లలో హౌస్ ఫుల్ నడుస్తోంది. సోమవారం నుంచి మరిన్ని స్క్రీన్‌లు పెంచుతున్నాం. మౌత్ టాక్‌తో సినిమాకు కలెక్షన్లు పెరుగుతున్నాయి. చూడని వాళ్లంతా మా సినిమాను చూడండి' అని అన్నారు. మోహిత్ మాట్లాడుతూ, 'సినిమాకు మంచి రెస్పాన్స్ వస్తోంది. అన్ని పాత్రలకు జనాల నుంచి మంచి ఆదారణ దక్కుతోంది. అందరూ నాకు ఎంతో సపోర్ట్ చేశారు. అందుకే అంత బాగా నటించగలిగాను. సినిమాను ఇంత పెద్ద హిట్ చేసిన వారందరికీ థాంక్స్' అని అన్నారు. యశస్విని మాట్లాడుతూ, 'సారంగదరియా టీం వర్క్. అందరం కలిసి పనిచేయడం వల్లే ఈ సక్సెస్ వచ్చింది. ఆర్టిస్టులం తెరపైకి కనిపిస్తాం. కానీ టెక్నీషియన్లు కనిపించరు. అన్ని పాత్రలకు మంచి రెస్పాన్స్ వస్తోంది. రాజా సర్ నటనకు ఆడియెన్స్ కనెక్ట్ అయ్యారు. ఇంత మంచి చిత్రంలో పార్ట్ అయినందుకు ఆనందంగా వుంది. సాయిజా ప్రొడక్షన్స్ పెద్ద బ్యానర్‌గా మారాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. మోయిన్ మాట్లాడుతూ, 'మా చిత్రంలో ఏ స్టార్ లేక పోయినా.. మీడియా నుంచి చాలా సార్లు వచ్చాయి.



## కృతి శెట్టి నయా లుక్



# సిద్ధార్థ్ 40వ మూవీ కోసం బ్లాక్ బస్టర్ టీంతో జత

హీరో సిద్ధార్థ్ తన 40వ సినిమా కోసం బ్లాక్ బస్టర్ టీంతో చేతులు కలిపారు. ఈ అప్ కమింగ్ ప్రాజెక్ట్‌కు '8 తొట్టక్కల్' ఫేం శ్రీ గణేష్ దర్శకత్వం వహిస్తున్నారు. బ్లాక్ బస్టర్ హిట్ మావీరన్ నిర్మాత అరుణ్ విశ్వ, శాంతి టాకీస్‌పై తెలుగు-తమిళ్‌లో ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. తాజాగా ఈ ప్రాజెక్ట్ నుంచి ఓ సర్‌ప్రైజింగ్ అనౌన్స్‌మెంట్ వచ్చింది. ఈ చిత్రంలో స్టార్ యాక్టర్ శరత్ కుమార్, యాక్ట్రెస్ దేవయాని కీలక పాత్రల్లో నటిస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. వీరి క్యారెక్టర్స్ కథలో చాలా క్రూషియల్‌గా ఉండబోతున్నారు. సిద్ధార్థ్40 కోసం డైరెక్టర్ శ్రీ గణేష్ పవర్‌ఫుల్ స్క్రిప్ట్‌ని సిద్ధం చేశారు. హై బడ్జెట్, టాప్ ప్రొడక్షన్ వాల్యూస్‌తో ఈ సినిమా రూపొందబోతోంది. ఈ చిత్రానికి సంబంధించిన ఇతర నటీనటులు, టెక్నికల్ టీమ్ వివరాలు మేకర్స్ త్వరలో తెలియచేస్తారు.



# 'బచ్చల మల్లి' ఫస్ట్ సింగిల్

హీరో అల్లరి నరేష్ తన అప్ కమింగ్ మూవీ 'బచ్చల మల్లి'లో ఇంటెన్స్ రోల్‌లో కనిపించబోతున్నారు. సోలో బతుకే సో బెటర్ ఫేమ్ సుబ్బు మంగదేవి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. సామజవరగమన, ఊరు పేరు భైవరకోన వంటి బ్లాక్ బస్టర్ చిత్రాలను అందించిన హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, బాలాజీ గుత్తా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రీసెంట్‌గా రిలీజ్ చేసిన హీరో నరేష్ మాస్-అప్పీలింగ్ బర్త్ డే గ్లింప్స్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు మేకర్స్ మ్యూజిక్ ప్రమోషన్స్‌ని కిక్ స్టార్ట్ చేస్తున్నారు. 'బచ్చలమల్లి' ఫస్ట్ సింగిల్' ఫస్ట్ సింగిల్ మా ఊరి జాతరలో జులై 16న విడుదల కానుంది. సీతారామం ఫేం విశాల్ చంద్రశేఖర్ ఈ సినిమా కోసం చార్ట్ బస్టర్ ఆల్బమ్ కంపోజ్ చేశారు. ఈ మూవీలో నరేష్ ఇంతకు ముందు ఎన్నడూ చేయని మాస్ క్యారెక్టర్‌లో ఆదరగొట్టబోతున్నారు. డైరెక్టర్ సుబ్బు నరేష్‌ని మును పెన్నడూ చూడని అవతార్‌లో ప్రెజెంట్ చేస్తున్నారు. ఈ క్రేజీ ప్రాజెక్ట్ కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అల్లరి నరేష్ సరసన అమృత అయ్యర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో రోహిణి, రావు రమేష్, అచ్యుత్ కుమార్, బలగం జయరామ్, హరి తేజ, ప్రవీణ్, వైవా హర్ష తదితరులు ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. మానాడు, రంగం, మట్టి కుస్తి వంటి చిత్రాలకు పనిచేసిన రిచర్డ్ ఎం నాథన్ డివొపిగా చేస్తున్నారు. ఛోటా కెప్రసాద్ ఎడిటర్, బ్రహ్మ కడలి ప్రొడక్షన్ డిజైనర్. కథ, డైలాగ్స్ సుబ్బు స్వయంగా అందించగా, విప్పర్తి మధు స్క్రీన్‌ప్లే, ఎడిషనల్ స్క్రీన్‌ప్లే విశ్వనేత్ర అందించారు.



నటీనటులు: అల్లరి నరేష్, అమృత అయ్యర్, రోహిణి, రావు రమేష్, అచ్యుత్ కుమార్, బలగం జయరామ్, హరి తేజ, ప్రవీణ్, వైవా హర్ష తదితరులు. కథ, మాటలు, దర్శకత్వం: సుబ్బు మంగదేవి, నిర్మాతలు: రాజేష్ దండా, బాలాజీ గుత్తా, బ్యానర్: హాస్య మూవీస్, స్క్రీన్‌ప్లే: విప్పర్తి మధు, ఎడిషనల్ స్క్రీన్‌ప్లే: విశ్వనేత్ర, సంగీతం: విశాల్ చంద్రశేఖర్, డివొపి: రిచర్డ్ ఎం నాథన్, ఎడిటింగ్: ఛోటా కె ప్రసాద్, ప్రొడక్షన్ డిజైన్: బ్రహ్మ కడలి, పిఆర్వో: వంశీ-శేఖర్, మార్కెటింగ్: ఫస్ట్ షో.

# ఫేస్ వ్యాక్సింగ్ సహజ పద్ధతులే మేలు



అవాంఛిత రోమాలు మహిళల అందాన్ని దెబ్బ తీస్తుంటాయి. ముఖ్యంగా పై పెదవి, గడ్డం, కొంత మందికి బుగ్గల పైనా ఇవి పెరుగుతుంటాయి. ఈ అసౌకర్యాన్ని దూరం చేసుకోవడానికి చాలామంది వ్యాక్సింగ్ పద్ధతిని ఆశ్రయిస్తుంటాం. అయితే ముఖంపై వ్యాక్సింగ్ చేయడం వల్ల కొందరిలో పలు దుష్ప్రభావాలు ఎదురవుతూఉంటాయంటున్నారు నిపుణులు. అందుకే సహజసిద్ధమైన పద్ధతుల్లోనే ముఖంపై అవాంఛిత రోమాల్ని తొలగించుకోవడం మేలంటున్నారు.

**సహజమే మంచిది!..** ఫేస్ వ్యాక్సింగ్ వల్ల కోరి సమస్యలు కొని తెచ్చుకోవడం కంటే కొన్నిన సహజసిద్ధమైన చిట్కాలతో ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు. వీటితో నొప్పి తెలియకుండానే శాశ్వత పరిష్కారం దొరికే అవకాశం ఎక్కువంటున్నారు.



+ రెండు టేబుల్‌స్పూన్ల చొప్పున చక్కెర, నిమ్మరసానికి.. పది టేబుల్‌స్పూన్ల నీళ్లు వేసి కలుపుకోవాలి. ఇది కాస్త చిక్కపడే దాకా మరిగించుకొని చల్లార్చుకోవాలి. సమస్య ఉన్న చోట ఈ మిశ్రమాన్ని అప్లై చేసుకొని.. అరగంటయ్యాక గుండ్రంగా రుద్దుతూ తొలగించుకోవాలి.

+ రెండు టేబుల్‌స్పూన్ల చొప్పున చక్కెర, నిమ్మరసం తీసుకొని.. దానికి టేబుల్‌స్పూన్ తేనె కలుపుకోవాలి. దీన్ని ఐదు నిమిషాల పాటు వేడి చేస్తే చిక్కబడుతుంది. ముందు వెంట్రుకలు ఉన్న చోట కార్న్‌స్టార్చ్ అప్లై చేసుకొని.. చల్లారిన చక్కెర మిశ్రమాన్ని వెంట్రుకలు మొలిచే దిశలో అప్లై చేసుకోవాలి. అరగంటయ్యాక ఒక కాటన్ క్లాత్ సహాయంతో గుండ్రంగా రుద్దుతూ తొలగించుకోవాలి.

+ బాగా పండిన అరటిపండును రెండు టేబుల్‌స్పూన్ల ఓట్‌మీల్‌తో కలిపి పేస్ట్‌లా మిక్సీ పట్టుకోవాలి. ఈ మిశ్రమాన్ని సమస్య ఉన్న చోట అప్లై చేసి.. పదిహేను నిమిషాల పాటు మర్దన చేయాలి. ఆపై చల్లటి నీటితో ముఖం కడిగేసుకోవాలి.

+ టేబుల్‌స్పూన్ చొప్పున తేనె, నిమ్మరసం తీసుకొని.. దానికి ఐదు టేబుల్‌స్పూన్ల బంగాళాదుంప రసం కలుపుకోవాలి. మరోవైపు రాత్రంతా నానబెట్టిన శెనగపప్పును పేస్ట్ చేసుకోవాలి. వీటన్నింటినీ కలుపుకొని సమస్య ఉన్న చోట అప్లై చేసుకోవాలి. అర గంట తరవాత చల్లటి నీటితో కడిగేసుకుంటే సరిపోతుంది.

+ టేబుల్‌స్పూన్ చొప్పున కార్న్‌స్టార్చ్, చక్కెర తీసుకొని.. అందులో గుడ్డులోని తెల్లసొన కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని సమస్య ఉన్న చోట అప్లై చేసుకొని ఆరనివ్వాలి. తద్వారా ఇది ఒక పొర మాదిరిగా ఏర్పడుతుంది. ఆపై తొలగించు కుంటే సరిపోతుంది. అయితే ఇన్ని చిట్కాలు పాటించినా సమస్య నుంచి విముక్తి పొందకపోయినా, ఈ క్రమంలో ఇతర దుష్ప్రభావాలేమైనా ఎదురైనా.. ఆలస్యం చేయకుండా నిపుణుల్ని సంప్రదించి తగిన చికిత్స తీసుకోవడం మంచిది. □

# వేషం మార్చుకొని క్రీడపై పట్టు..



హరియాణా.. ఆడపిల్లలపై ఆంక్షలు ఎక్కువగా ఉండే రాష్ట్రమిది. అమ్మాయిలు చదువుకోకూడదు. ఆటల్లో రాణించకూడదు అనే నియమాలు ఉంటాయిక్కడ. అయినా సమాజాన్ని ఎదిరించి తనకు నచ్చిన క్రీడలో రాణించాలనుకుందో అమ్మాయి, ఆడపిల్ల అంటూ ఆట నేర్పడానికి నిరాకరిస్తే.. అబ్బాయిలా వేషం మార్చుకొని మరీ క్రీడపై పట్టు పెంచుకుంది. ఈ పట్టుదలే ఇప్పుడు ఆమెను ప్రపంచంలోనే ది బెస్ట్ విమెన్ క్రికెటర్లలో ఒకరిగా నిలబెట్టింది. రెండు పదుల వయసులోనే భారతీయ మహిళల క్రికెట్‌లో సంచలనంగా మారిన షఫాలీ వర్మ. తాజాగా మరో అరుదైన మైలురాయిని అందుకుంది. టెస్టుల్లో అత్యంత వేగంగా డబుల్ సెంచరీ చేసిన తొలి మహిళా క్రికెటర్‌గా చరిత్రకెక్కిందామె. మిథాలీ తర్వాత ఈ ఘనత సాధించినరెండో భారతీయ మహిళా క్రికెటర్‌గా నిలిచింది షఫాలీ. ఈ నేపథ్యంలో ఈ యువ మహిళా ప్లేయర్ గురించి కొన్ని ఆసక్తికర విశేషాలు తెలుసుకుందాం..

ఒక మ్యాచ్.. రెండు ఘనతలు... చెన్నైలోని ఎంఎ చిదంబరం స్టేడియంలో భారత్-దక్షిణాఫ్రికా మహిళా జట్ల మధ్య తొలి టెస్ట్ మ్యాచ్ జరుగుతోంది. ఇందులో భాగంగా ఓపెనర్ షఫాలీ వర్మ తన అద్భుత బ్యాటింగ్ విన్యాసంతో ప్రత్యర్థిపై విరుచుకుపడింది. ఆట మొదలైన తొలి రోజే 197 బంతుల్లో 205 పరుగులు చేసి.. టెస్టుల్లో అత్యంత వేగంగా డబుల్ సెంచరీ చేసిన తొలి మహిళా క్రికెటర్‌గా ఆవిర్భవించింది షఫాలీ. అంతేకాదు.. మిథాలీ రాజ్ తర్వాత ఈ ఘనత సాధించిన రెండో భారతీయ మహిళా క్రికెటర్‌గానూ నిలిచిందీ యంగ్ క్రికెటర్. 22 ఏళ్ల క్రితం మిథాలీ ఇంగ్లండ్‌పై 407 బంతుల్లో 214 పరుగులు చేసింది. అయితే ప్రస్తుత టెస్టులో షఫాలీకి జత కలిసిన స్మృతి కూడా 149 పరుగులతో విజృంభించడంతో మన జట్టు ఒక్క రోజులోనే 525 పరుగులు చేసింది. ఇలా టెస్టుల్లో ఒక్క రోజులో ఎక్కువ పరుగులు చేయడం కూడా మహిళల టెస్టు క్రికెట్లో ఒక రికార్డు కావడం మరో విశేషం. గత మూడు వన్డేల్లో పెద్ద స్కోర్లు సాధించలేక పోయా. కానీ ఈ మ్యాచ్‌కు ముందు నా బలాబలాల్ని ఓసారి పునశ్చరణ చేసుకున్నా. ఇవే నేను డబుల్ సెంచరీ చేసే శక్తినిచ్చాయి. రోజంతా ఆడాలనుకున్నా.. ఆడాను! అంటూ తన బ్యాటింగ్ సీక్రెట్‌ని బయటపెట్టిందీ యువ బ్యాటర్.

**అబ్బాయిలతో కలిసి ఆడా !..** మనసు పెట్టి చేసే ఏ పనైనా మనకు జీవితాన్నిస్తుంది. చిన్నతనం నుంచి నేను నమ్మే సిద్ధాంతమిదే! నిజానికి క్రికెట్‌లోకి రావాలని కానీ, వస్తానని కానీ నేను ఎప్పుడూ అనుకోలేదు. కానీ నా పదేళ్ల వయసులో మా సొంతూరు రోహ్‌తక్‌లో కొంతమంది అబ్బాయిలు క్రికెట్ ఆడడం చేశా. వాళ్లు కొట్టే బౌండరీలు చూస్తుంటే నాకు ముచ్చటేసింది. ఎలాగైనా ఈ ఆట నేర్చుకోవాలనిపించింది. కానీ మా ప్రాంతంలో అమ్మాయిల్ని ఇలాంటి ఆటలు ఆడనిచ్చే వారు కాదు. అయినా ధైర్యం చేశా. నా మనసులోని కోరికను మా నాన్నతో పంచుకున్నా. తనూ ప్రోత్సహించాడు. భారత మహిళల జట్టులో చోటు సంపాదించాలంటే నీకంటూ ఓ ప్రత్యేకత ఉండాలి. అదే నీకు అవకాశాలు తెచ్చిపెడుతుంది. అంటూ వెన్నుతట్టాడు. నాన్న మాటలు నాలో మరింత స్ఫూర్తి నింపాయి. ఈ క్రమంలోని నాకు ఇష్టమైన బ్యాటింగ్‌పై దృష్టి పెట్టా. అయితే ఆ సమయంలో రోహ్తక్‌లో అమ్మాయిల కోసం ప్రత్యేకంగా తరగతులు లేకపోవడం, ఆడప్లిలకు ఈ క్రీడలో ట్రైనింగ్ ఇవ్వడానికి నిరాకరించడంతో అబ్బాయిగా వేషం మార్చుకొని అబ్బాయిలతో క్రికెట్ సాధన చేసేదాన్ని.

**జుట్టు కత్తిరించుకున్నా!** నేను చిన్నతనం నుంచే ఎత్తు ఎక్కువగా ఉండేదాన్ని. క్రికెట్‌ను కెరీర్‌గా ఎంచుకునే క్రమంలో ఇది కూడా నాకు బాగా కలిసొచ్చింది. అంతేకాదు.. మొదట్లో నాజుట్టు చాలా పొడవుగా ఉండేది. నడుస్తుంటే నా నడుమును తాకే నాజుట్టును చాలా ఇష్టపడేదాన్ని కానీ అబ్బాయిలతో ఆడే క్రమంలో ఇదే నాకు అడ్డుగా అనిపించింది. అందుకే జుట్టు కత్తిరించుకున్నా. ఆ సమయంలో ఇది నా గుర్తింపును దాచి ఉంచడమే కాదు.. ఆడే క్రమంలో సౌకర్యాన్నీ అందించింది. అందుకే అప్పట్నుంచి ఇదే హెయిర్ స్టైల్‌ని కొనసాగిస్తున్నా. జుట్టు విషయంలోనే కాదు. నా వేషాన్నీ అబ్బాయిలా మార్చుకున్నా. మొదట్లో నా డ్రస్సింగ్ చూసి కొంతమంది వింతగా చూసేవారు. ఎవరెలా చూసినా, ఎమనుకున్నా నాకు నచ్చినట్లుగా నేను ఉండాలనుకున్నా. ఈ మనస్తత్వమే నాకు నచ్చిన రంగంలో నన్ను నిలబెట్టంది. ఇక ట్యాటూలంటే నాకు చాలా ఇష్టం. మొదట్లో అమ్మానాన్న



ఏమంటారోనన్న భయంతో దుస్తులు కవరయ్యే ప్రదేశాల్లో మాత్రమే ట్యాటూలు వేయించుకునేదాన్ని కానీ ఆ తర్వాత నా ఇష్టాని మా ఇంట్లో వాళ్లూ గౌరవించడంతో మరిన్ని ట్యాటూలు వేయించుకున్నా

**అప్పుడంతా మారిపోయింది !!...** ఆడపిల్లలన్న కారణంతో చిన్నతనంలో సమాజం నుంచి ఎంతో వివక్షను ఎదుర్కొన్నా. క్రికెట్‌లోకి వస్తానన్నప్పుడూ చాలామంది నన్ను నిరుత్సాహ పరచాలని చూశారు. కానీ నేను మాత్రం వెనక్కి తగ్గలేదు. మా నాన్న చిన్న జ్యుయలరీ షాప్ నడిపేవారు. మొదట్లో ట్రైనింగ్ కోసం, పోటీల్లో పాల్గొనడానికి ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చినప్పుడు ఆర్థికంగా పలు సవాళ్లు ఎదురయ్యాయి. అయినా నాన్న ప్రోత్సాహంతో ముందుకు సాగాను. ఫిట్‌నెస్ కోసం రోజూ రొట్టె సబ్జీ తప్పకుండ తీసుకునేదాన్ని. నడక, పరుగు, జాగింగ్, వంటి వ్యాయామాలు చేసేదాన్ని. ఈ కష్టానికి ప్రతిఫలంగా నా 15 ఏళ్ల వయసులో భారతమహిళల జట్టులో చోటు దక్కింది. అన్ని ఫార్మాట్లలో కలిపి అతి పిన్న వయసులో భారత దేశానికి ప్రాతినిథ్యం వహించిన తొలి క్రీడాకారిణిని కూడా నేనే అని గర్వంగా చెబుతా. నేను ఆటలో రాణించడం చేశాక మా ఊళ్లో నన్ను చూసే దృష్టి కోణం మారింది. నన్ను ఈ క్రీడలోకి వద్దన్న వారే. ఇప్పుడు తమ కూతుళ్లకు నన్ను స్ఫూర్తిగా తీసుకోమని సలహా ఇస్తుంటే సంతోషంగా అనిపిస్తుంటుంది. ఏదేమైనా గతేడాది అండ్-19 టి 20 మహిళల ప్రపంచకప్ నెగ్గం, ఆ జట్టుకు నేను కెప్టెన్‌గా వ్యవహరించడం మర్చిపోలేని అనుభూతి. ఆ సమయంలో నన్ను అభినందించడానికివచ్చిన అతిథులతో మా ఇల్లు నిండిపోయింది, అది చూసి మా అమ్మానాన్నల హృదయం ఉప్పొంగింది. ఒక కూతురిగా నాకు అంతకంటే ఇంకేం కావాలి.! □

# మంచి నీరు ఇలా తాగండి !



శరీరం చురుకుగా ఉండాలన్నా.. అందమైన మేని సొంతం అవ్వాలన్నా రోజూ తగినన్ని నీటిని తీసుకోవడం తప్పని సరి. ఒకసారి పనిలో పడితే చాలు. తలమున్నకలైపోతారు మనలో చాలామంది. ఇక నీళ్లేం గుర్తుంటాయి. మీరూ ఇదే బాపతా? అయితే ఇలా ప్రయత్నించి చూడండి.

+ ఇంట్లో ఉన్నా, ఎక్కడికైనా వెళుతున్నా.. వెంట వాటర్ బాటిల్ తప్పనిసరి అన్న నియమం పెట్టుకోండి. అది కళ్ల ముందు ఉంటే అదే మీకు నీళ్లు తాగాలన్న విషయానినన గుర్తుచేస్తుంది. దాన్నీ గమనించుకోవట్లేదు అనిపిస్తోందా? అయితే ఎన్నిగంటలకు ఎన్ని నీళ్లు తాగాలో సూచించే బాటిళ్లు వస్తున్నాయి. వాటిని కొనుక్కోండి ఫిట్‌నెస్ యాప్‌ని వేసుకుంటే సరి. ఓ రిమైండర్ పెట్టుకుంటే అదే గుర్తుచేస్తూ ఉంటుంది.

+ అస్లమానూ నీళ్లేతాగాలంటే బోర్ కొట్టడం కాయం. దానిలో నారింజ, నిమ్మ, కీర, ఖర్జూర, ఎండుద్రాక్ష వంటివాటిల్లో నచ్చినవి వేసి ఉంచండి. కావాల్సిన పోషకాలు అందడమే కాదు.. తాగాలనే ఉత్సాహం కలుగుతుంది. మజ్జిగ, పాలు, జ్యూస్, కొబ్బరినీళ్లు.. ఇలా ప్రయత్నించినా మంచిదే.

+ పుచ్చకాయ, కీర బత్తాయి, నారింజ, వంటి నీరు సమృద్ధిగా ఉండే పండ్లను తీసుకోండి ఇవీ శరీరానికి కావాల్సిన నీళ్లని భర్తీ చేస్తాయి. □

# కస్టర్ పౌడర్



ఇంట్లోనే.. మనందరికీ చాలా ఇష్టమైన వాటిల్లో కస్టర్డ్ ఒకటి. మార్కెట్లో దొరికే కస్టర్డ్ పౌడర్ కస్టర్డ్ చేసుకుంటాం కదా! నిజానికి ఆ పౌడర్ కూడా కొనకుండా ఇంట్లోనే చేసుకోవచ్చు. అందుకు పావు గంట సమయం కూడా పట్టదంటే అతిశయం కాదు. ఏమేం కావాలో, ఎలా చేయాలో చూడండి. కప్పు పంచదార, చెంచా వెనీలా ఎక్స్‌ట్రాక్ట్, అర కప్పు చొప్పున మొక్కజొన్న పిండి, పాలపొడి, పావు చెంచా ఫుడ్ కలర్ అవసరమౌతాయి. మిక్సీ జార్‌లో పంచదార, మొక్కజొన్న పిండి వేసి.. మెత్తగా గ్రైండ్ చేయాలి. ఏ మాత్రం బరకగా ఉండకూడదు కనుక, జల్లెడ పట్టాలి. అందులో వెనీలా ఎక్స్‌ట్రాక్ట్, పాలపొడి, ఫుడ్ కలర్ కలిపి.. తడి లేని పొడి సీసాలో భద్రం చేసుకుంటే.. కావాలనుకున్నప్పుడు కస్టర్డ్ చేసుకోవచ్చు. అందులో మామిడి, అరటి, కర్బూజ, ద్రాక్ష.. ఇలా ఆయా కాలాల్లో దొరికే తాజా పండ్ల ముక్కలు కలపాల్సి ఉంటుంది. పండ్లు అందుబాటులో లేకుంటే డ్రైఫ్రూట్స్ వేయొచ్చు. నాలుగు కప్పుల పాలకు 3 టేబుల్ స్పూన్ల కస్టర్నడ పౌడర్, పిస్తా, జీడిపప్పు, బాదం, ఖర్జూరాలు ఒక్కోటీ ఐదు చొప్పున, రెండు టేబుల్ స్పూన్ల కిస్‌మిస్ అవసర మౌతాయి. □

# బ్రేకప్ చెబుతున్నారా? ..




చిన్నప్పుడి నుంచి ఇద్దరు స్నేహితులు స్నేహం ప్రేమగా మారడంతో పెళ్లితో ఒకటవ్వాలను కుడారు. అయితే అప్పటి వరకు ఏ విషయాన్నైనా ఒకేలా ఆలోచించే వాళ్లిద్దరూ వివాహం చేసుకోవాల నేటప్పటికి భిన్న ధ్రువాలుగా మారారు. విభేదాలు పెరగడంతో బ్రేకప్ చెప్పు కొన్నారు. అలాగే ప్రేమ వివాహంతో ఒక్కటైనా.. జంట ఏడాదిలోపే దూరమయ్యారు. బ్రేకప్ చెప్పడం లేదా విడిపోవడంపై నిపుణులేం చెబుతున్నారంటే.. ప్రేమబంధంలో ఉన్నప్పుడు అభిప్రాయభేదాలు లేనట్లు కనిపిస్తుంది. ఎదుటివారూ చెప్పే ప్రతిదాన్నీ ఆమెదిస్తారు. తీరా అది వైవాహిక బంధంగా మారేటప్పటికి అప్పటివరకు స్నేహితులుగా ఉన్నవారిద్దరి ఆలోచనాతీరుపై పరిస్థితుల ప్రభావం పడుతుంది. స్నేహంలో ఇద్దరే ఉంటారు. బాధ్యతలుండవు. అయితే పెళ్లి అనేసరికి ఇరు కుటుంబాలు, వేరు వేరు సంప్రదాయాలతో ముడిపడి ఉంటుంది. కొత్త బాధ్యతలొస్తాయి. తల్లి దండ్రులూ, తోబుట్టవుల అభిప్రాయాలనూ ఆ ఇద్దరూ గౌరవించాల్సి ఉంటుంది. పెళ్లికాకుండానే ఇవన్నీ వారి ఆలోచనాతీరును మారుస్తాయి. స్నేహంగా ఉన్నప్పుడు అవతివ్యక్తి తీరు ఒకలా కనిపించడం ఎదుటి వారిని ఇబ్బంది పెడుతుంది. ఇప్పుడే ఇలా ఉంటే పెళ్లైన తర్వాత మరెన్ని సమస్యలొస్తాయో అనే భయం ఆ ఇద్దరినీ ఏడుదుగులు వేయకుండానే విడిపోయేలా చేస్తుంది.

**పెళ్లైతే...** వైవాహికబంధంలోకి అడుగుపెట్టేటప్పుడు నూతన దంపతులు భవిష్యత్తును రంగులప్రపంచంగా ఊహించుకుంటారు. ఎలాంటి సమస్య వచ్చిన కలిపి పరిష్కరించుకుందామని కలలు కంటారు. అలాంగే అనుకోని సమస్యలెదురైనప్పుడు దంపతుల్దిరూ కలిసి సమన్వయం చేస్తా. అయితే ఆ సమస్యలెక్కువైనప్పుడు మాత్రం బరువు మెయాలేకపోతారు. తాము ఊహించిన జీవితం అది కాదనే నిరాశకు లోనవుతారు. అక్కడితో ఆ బంధం నుంచి బయటపడాలనుకుంటారు. అలాకాకుండా ఇరువులో ఏ ఒక్కరైనా సరైన రీతిలో ఆలోచించి సమన్వయం చేయడానికి ప్రయత్నిస్తే వివాహబంధాన్ని కలకాలం నిలుపుకోవచ్చు అంటున్నారు నిపుణులు. పెళ్లిముందు ఉన్న స్నేహాన్ని కొనసాగిసూనత ఒకరిని ఒకరు గౌరవించుకుంటే చాలు. ఏ మసస్య అయినా ఆశాశ్వతమే అవుతుంది. సహనాన్ని పాటిస్తే, ఊహించినట్లుగా జీవితాన్ని తీర్చి దిద్దుకోవచ్చు. బ్రేకప్‌కు అవకాశం లేకుండా చేయొచ్చు. □

# వెండి ఆభరణాలు జాగ్రత్తగా..

సీజన్ ఏదైనా స్టైలిష్‌గా మెరిసిపోవాలనుకునే అమ్మాయిలు ప్రస్తుతం సిల్వర్ జ్యుయలరీకే ఓటేస్తున్నారు. వి సింపుల్‌గదా ఉంటూనే. అమ్మాయిలను ఫ్యాషనబుల్‌గా మార్చేయడమే ఇందుకు కారణం. అయితే వర్షాకాలంలో గాల్లో తేమ ఎక్కువగా ఉంటుంది. కాబట్టి వెండి తరహా మెత్తని లోహాలు గాల్లో ఉండే తేమ కారణంగా మెరుపు తగ్గిపోయే అవకాశాలుంటాయి. కాబట్టి ఇలా జరగకుండా ఉండాలంటే.. వర్షాకాలంలో వీటి విషయంలో శ్రద్ధ తీసుకోవడం తప్పనిసరి అంటున్నారు నిపుణులు.



**ఇవి గుర్తుంచుకోండి...**

+ పూర్తిగా రెడీ అయిన తర్వాతే.. అంటే మేకప్, పెర్ఫ్యూమ్ స్ప్రే చేసుకోవడం.. పైర్తైన తర్వాతే సిల్వర్ యాక్సెసరీస్ ధరించాలి. లేదంటే వీటిలోని రసాయనాలు ఆభరనాల మెరును దెబ్బతీస్తాయి.

+. వర్షం పడుతున్నప్పుడు సిల్వర్ జ్యుయలరీ వేసుకోకపోవడమే ఉత్తమం. ఒకవేళ అనుకోకుడా అవి తడిసినా ఇంటికి చేరిన వెంటనే ముందుగా వాటిని పొడిలో ఆరబెట్టుకోవాలి. అవసరమైతే వాటికి మరోసారి మెరుగు పెట్టించినా మంచిదే.

+ ఇంటి పనులు చేసేటప్పుడు స్విమ్మింగ్ చేసేటప్పుడు, అధిక సూర్యదర్శిలోకి వెళ్లేటప్పుడు..కూడా ఈ ఆభరణాలను ధరించకూడదు.

+ సిల్వర్‌తో తయారు చేసిన ఆభరళణాలను శుభ్రం చేయడానికి లిక్విడ్ రూపంలో ఉన్న క్లీనర్లను ఉపయోగించకూడదు. ఎందుకంటే ఇవి ఆభరణాల సందుల్లో చేరి.. జ్యుయలరీ త్వరగా పాడైపోయేలా చేస్తాయి. కాబట్టి ఇంట్లో లభించే వెనిగర్, బేకింగ్ సోడా.. వంటి న్యాచురల్ క్లీనర్స్‌తో వీటిని శుభ్రం చేయడం మంచిది.



+ పెట్టుకుననన ప్రతిసారీ వెండి ఆభరణాల్ని శుభ్రం చేయాల్సిన అవసరం లేదు. అంఉకే తీసిన వెంటనే వాటిని కాటన్ లేదా మస్లిన్ వస్త్రంతో శుభ్రంగా తుడవాలి. తద్వారా వాటిపై చేరిన దుమ్ము, ధూళి తొలగిపోతాయి. తేమ ఉన్నా ఈ క్లాత్ పీల్చేసుకుంటుంది.

**భద్రంగా ఇలా....** 1. సిల్వర్ జ్యుయలరీని గాలి తగలని, పొడి ప్రదేశంలో భద్రపరచాలి. అలాగే ఇతర ఆభరనాలతో కాకుండా వీటిని విడిగా భద్రపరచాలి. 2. ఈ ఆభరనాలు ఉంచే ప్రదేశం మరింత పొడి ఉండేందుకు ఆ ప్రాంతంలో ఒక చాక్‌పీస్ లేదా సిలికా జెల్ సాచెట్‌ని ఉంచవచ్చు. ఇవి గాలిలోని తేమని పీల్చుకోవడం ద్వారా ఆభరణాల మెరుపు తగ్గకుండా కాపాడతాయి. 3. జిప్‌లాక్ సౌకర్యం ఉండే ప్లాస్టిక్ బ్యాగ్‌లో వీటిని భద్రపరచడం ద్వారా ఈ ఆభరణాల మెరుపు అధిక కాలం మన్నలా జాగ్రత్తపడచ్చు. 4. ఈ జ్యుయలరీని భద్రపరిచే బ్యాగ్ లోపల రెండు వైపులా దూది, మెత్తని కాటన్ లేదా మస్లిన్ వస్త్రాన్ని ఉంచితే అవి వంగిపోకుండా, డ్యామేజ్ కాపాడుకోవచ్చు. □

# సాయం మరవని స్వామీజీ !



ఆధ్యాత్మికం

తన ఆధ్యాత్మిక ప్రసంగాలతో ప్రపంచ ప్రఖ్యాతి పొందిన తర్వాత.. స్వామి వివేకానంద స్వదేశానికి తిరిగి వచ్చారు. కొన్నాళ్లకు ఆళ్వారుకు చెందిన కొందరు ప్రముఖులు ఆయనను విందుకు ఆహ్వానించారు. కానీ స్వామీజీ ప్రపథమంగా ఓ పేద వృద్ధురాలి ఆహ్వానాన్ని మన్నించారు. వివేకానంద అతి సాధారణమైన వ్యక్తిలా, పాదచారిగా దేశమంతా పర్యటిస్తున్నప్పుడు సమయానికి భోజనం కూడా లభించేది కాదు. ఆయన ఆర్థిక పరిస్థితి కూడా అంతంత మాత్రమే! అలాంటి సమయంలో ఆ వృద్ధురాలు స్వామీజీ ఆకలిని గుర్తించి ప్రేమగా చపాతీలు తెచ్చి ఇచ్చేది. ఆమె కారుణ్యాన్ని ఆయన మర్చిపోలేదు. ఆళ్వారుకు రాగానే.. గతంలో తాను తిన్న చపాతీలను, వాటిని వడ్డించిన ఆ వృద్ధురాలిని గుర్తుచేసుకున్నారు. ఆ కబురు విన్న వృద్ధురాలి ఆనందానికి అవధుల్లేవు. ఆమె మునుపటిలా ఎంతో భక్తి శ్రద్ధలతో చపాతీలు చేసి వివేకానందకు వడ్డించింది. స్వామీజీ ఆ చపాతీలను తృప్తిగా ఆరగించి సోదర సాధువులతో 'ఈ పెద్దావిడ చూపించే మాతృవాత్సల్యం మరవ లేనిది. ఆమె ప్రేమతో పెట్టే ఆహారం ఎంత పవిత్రమైందో కదా! అన్నారు. అంతేకాదు వివేకానంద సెలవు తీసుకొని వెళ్ల బోతూ.. ఆ ఇంటి యజమానిని దగ్గరకు పిలిచారు. కొంత డబ్బు ఆయన చేతిలో పెట్టి.. ఆ వృద్ధురాలికి గోప్యంగా ఇవ్వమని చెప్పారు. □

# తిన్నాకా ఆకలా?



**'అరె.. ఇందాకే తిన్నా కదా! అయినా ఆకలి అనిపిస్తోందేంటి? అంటూ ఏదో ఒక తినుబండారం కోసం వెతకడం! తీరా తిన్నాక మరీ ఎక్కువగా తినేస్తున్నా, బరువు పెరుగుతున్నా అని బాధపడటం. ఇలా మీకూ జరుగుతోందా? దానికి కారణాలేంటో తెలుసా?**

- మనకు ఎక్కువ మొత్తంలో ప్రొటీన్, తక్కువ కార్బోహైడ్రేట్స్, కొవ్వులు అవసరమవుతాయి ప్రొటీన్.. గ్లూకగాన్ వంటి హార్మోను విడుదలకు కారణమవుతుంది. దీంతో కడుపు నిండినట్లుగా అనిపించి, ఆకలి భావనను దరిచేరనీయదు. అదే అది తగినంత పరిమాణంలో శరీరానికి అందకపోతే ఇలాంటి భావన కలుగుతుంది. కాబట్టి, ప్రొటీన్ సరిగా అందుతోందా అన్నది చెక్ చేసుకోండి.
- పీచు ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకుంటున్నారా? ఇది నెమ్మదిగా జీర్ణమవుతుంది. దీంతో చాలా సేపు కడుపు నిండుగా ఉన్నట్లు అనిపిస్తుంది. అంతేకాదు ఆహారంపైకి మనసు మళ్లకుండానూ చూస్తుంది. శరీరానికి ఇది తగినంత అందకపోయినా ఇలా ఆకలి అనిపిస్తుంది. అందుకే ఫైబర్ అధిక మోతాదులో అందించే ఆహారాన్ని తీసుకోవాలి.
- డైట్ అంటే చాలామందికి తక్కువ మోతాదులో తినడమే!క ఆనీ మన శరీరంలో స్ట్రెచ్ రెసెప్టార్స్ ఉంటాయి. ఇవి తీసుకుని పరిమాణం బట్టే కడుపు నిండిందా లేదా అన్న అంచనాకి వస్తాయి. నిండకపోతే మెదడుకి ఆకలి సంకేతాలను పంపిస్తాయి. కాబట్టి , కడుపు నిండా తినండి.. కాకపోతే కెలోరీలు తక్కువ ఉండేలా చూసుకుంటే చాలు. కడుపై, మనసూ రెండూ నిండిపోతాయి.
- .మన శరీరంలో ఉండే ప్రధాన హార్మోన్లలో లెప్టిన్ కూడా ఒకటి. ఇది కడుపు నిండిందన్న సంకేతాన్ని మెదడుకు చేరవేస్తుంది. ఇది సరిగా ఉత్పత్తి కాకపోతేనే ఇదిగో ఇలా ఎంత తిన్నా మనసు ఆహారంకేసి లాగేస్తుంది. కాబట్టి, హార్మోనుల్లో అసమతుల్యత ఉండేమో చెక్ చేసుకోవాలి. లేదంటే బరువూ అదుపులో ఉండదు. ఒత్తిడి కూడా అతిగా ఆహారం ముఖ్యంగా స్వీట్లు, జంక్ ఫుడ్‌వైపు మనసు మళ్లేలాచేస్తుంది. కాబట్టి, దీన్నీ చెక్ చేసుకోవాలి.
- సరిగా నిద్రపోతున్నారా? నిద్రలో శరీరం తనని తాను రిపేర్ చేసుకుంటుందని తెలుసుగా? కానీ ఇంటి పనులు, కుటుంబానికి అన్నీ అమర్చాలని మన దాన్నే నిర్లక్ష్యం చేస్తాం. కానీ తగినంత నిద్రలేకపోతే జీవక్రియలన్నీ కుంటుపడతాయి. హార్మోనుల్లో సమస్యలు ఏర్పడి అతిగా ఆకలేస్తుంది. కాబట్టి, రోజులో 7 గంటలు నిద్రకు కేటాయించడ తప్పనిసరి. □

# మీరు రాకుంటే.. మేమూ రాలేం

## ఛాంపియన్ ట్రోఫీకి భారత్ నిరాకరిస్తే.. శ్రీలంక టి 20 వరల్డ్ కప్‌కు రానన్న పాక్



### భారత్‌కు స్పష్టం చేసిన పాకిస్థాన్

### ఈ ట్రోఫీకి టీమిండియా ఇక దూరమే

**ఢిల్లీ:** తమ దేశంలో జరగబోయే ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఛాంపియన్ ట్రోఫీ-2025లో పాల్గొనేందుకు భారత్ నిరాకరించడంపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పిబిసి) తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఈ టోర్నీలో ఆడేందుకు భారత్ జట్టు పాకిస్థాన్‌కు రాకపోయినట్లయితే తాము కూడా అది పద్దతిని అవలంబిస్తామని తెలిపింది. ఇందులో భాగంగా ప్రధానంగా భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇచ్చే టీ 20 వరల్డ్ కప్ టోర్నీలో తాము అక్కడి వచ్చి ఆడబోమని హెచ్చరించింది. అంతేకాకుండా ఛాంపియన్ ట్రోఫీలో హైబ్రిడ్ మోడల్‌లో భారత్‌తో మ్యాచ్ ఆడేందుకు తాము అంగీకరించబోమని స్పష్టం చేసింది. ఐసీసీ ఛాంపియన్ ట్రోఫీకి సంబంధించిన టోర్నీ మొత్తం మ్యాచ్‌లన్నీ పాకిస్థాన్‌లోనే జరగాలని పాక్ క్రికెట్ బోర్డు పట్టుపడుతోంది. కాగా ఛాంపియన్ ట్రోఫీపై భారత్, పాకిస్థాన్ క్రికెట్ బోర్డులను ఏ విధంగా సమన్వయం చేసుకోవాలనేదానిపై ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ మల్లగుల్లాలు పడుతున్నట్లు సమాచారం. ఇక ఈనెల 19వ తేదీ నుండి 22వ తేదీ వరకూ శ్రీలంక వేదికగా ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ వార్షిక సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో భారత్, పాకిస్థాన్ మధ్య ఛాంపియన్ ట్రోఫీ మ్యాచ్‌ల సమస్యకు ఒక పరిష్కారం దొరికే అవకాశం ఉంది. కాగా పాక్ క్రికెట్ బోర్డు ఐసీసీకి పంపిన ఛాంపియన్ ట్రోఫీ ముసాయిదా షెడ్యూల్ ప్రకారం భారత్, పాకిస్థాన్ మధ్య హై ఓల్టేజ్ మ్యాచ్‌లు జరగనున్నాయి. వచ్చే ఏడాది జరిగే ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా ఈ రెండు జట్ల మధ్య 15 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇండో పాక్ మ్యాచ్‌కు జరిగే ఈ మ్యాచ్‌లన్నీ పాకిస్థాన్‌లోని లాహోర్, కరాచీ,రావల్పిండిలో జరుగుతాయి. ఈ మేరకు ఈ ట్రోఫీకి సంబంధించి పిసిబి ప్రణాళికను రూపొందించింది.ఇందులో లాహోల్‌లో 7మ్యాచ్‌లు, కరాచీలో 3 మ్యాచ్‌లు, రావల్పిండిలో 5 మ్యాచ్‌లు నిర్వహించేందుకు అందులో ప్రతిపాదించింది. ఈ ఇండో పాక్ మ్యాచ్‌లకు పాకిస్థాన్‌లోని లాహోర్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఓపెనింగ్‌తో పాటు, రెండు సెమీ ఫైనల్స్ మ్యాచ్‌లు కరాచీ, రావాల్పిండిలో జరుగుతాయి. ఫైనల్ మాత్రం లాహోర్‌లో నిర్వహించనుంది. ఇక పాకిస్థాన్ చివరిసారిగా 1996లో ఐసీసీ వన్డే వరల్డ్ కప్‌నకు ఆతిథ్యమిచ్చింది. ఆ తర్వాత 2009 ఛాంపియన్స్ ట్రోఫీ, 2011 వరల్డ్ కప్ నిర్వహించే అవకాశం వచ్చింది. కానీ 2009లో లాహోర్‌లో శ్రీలంక ప్లేయర్లపై ఉగ్రదాడి జరగడం వల్ల భద్రతా కారణాల రీత్యా ఆ రెండు ఈవెంట్‌లను అక్కడి నుండి తరలించారు. చివరిసారిగా 2012-2013లో టీమ్ ఇండియా పాకిస్థాన్ మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లు జరిగాయి. ఆ సమయంలో పాకిస్థాన్ క్రికెట్ టీమ్ భారత్‌లో పర్యటించింది. కానీ ఆ తర్వాత నుండి ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ప్రధానంగా ఇరు దేశాల మధ్య సరిహద్దు, ఇతర సమస్యల కారణంగా ఇండో పాక్ జట్లు ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడటం లేదు. ఐసీసీ ఈవెంట్‌లలో మాత్రమే తలపడుతున్నాయి. గత ఏడాది పాకిస్థాన్ వేదికగా జరగాల్సిన ఆసియా కప్‌ను కూడా హైబ్రిడ్ మోడల్‌లోనే నిర్వహించారు. అప్పుడు కూడా టీమ్ ఇండియాను పాకిస్థాన్‌కు పంపేందుకు భారత్ ప్రభుత్వం నిరాకరించడంతో చివరకు హైబ్రిడ్ మోడల్‌లో ఆసియా కప్‌ను నిర్వహించారు. అయితే తాజాగా పాక్ హైబ్రిడ్ మోడల్‌ను వ్యతిరేకించడంతో ఇక భారత్ ఈ టర్నీకి దూరంగా ఉండే అవకాశాలు స్పష్టంగా కన్పిస్తున్నాయి.

## ఇంగ్లండ్, స్కాట్లాండ్ టూర్‌కు ఆసిస్ రెడీ

### జట్టును ప్రకటించిన ఆస్ట్రేలియా




**ఢిల్లీ:** ఇంగ్లండ్, స్కాట్లాండ్‌తో పరిమితి ఓవర్ల సిరీస్‌లకు ఆస్ట్రేలియా సిద్ధమవుతోంది. ఇందుకలో భాగంగా ఈ రెండు దేశాలతో తలపడే జట్లను ఆస్ట్రేలియా ప్రకటించింది. ఈ మేరకు వీటికి సంబంధించి రెండు వేర్వేరు జట్లను క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటించింది. ఓవరాల్‌గా యునైటెడ్ కింగ్‌డమ్ టూర్‌కు కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్ దూరమయ్యాడు. అతడికి సెలక్టర్లు విశ్రాంతి ఇచ్చారు. కంగారులు యూకె పర్యటనలో భాగంగా తొలుత స్కాట్లాండ్‌తో 3 మ్యాచ్‌ల టీ 20 సిరీస్ ఆడనుంది. సెప్టెంబరు 2వ తేదీన ఈ సిరీస్ ప్రారంభం కానుంది. ఆ తర్వాత ఆసిస్ ఇంగ్లండ్‌తో 3 టీ 20లు, 5 వన్డేల సిరీస్ ఆడనుంది. ఆస్ట్రేలియా జట్టు ఇంగ్లండ పర్యటన సెప్టెంబరు 11న ప్రారంభం కానుంది. కాగా ఇరు జట్లతో టీ 20 సిరీస్‌కు సీనియర్ ఆటగాళ్లు మిచెల్ స్టార్క్, గైన్ మాక్స్‌వెల్, స్టీవ్ స్మిత్‌కు ఆసిస్ సెలక్టర్లు రెస్ట్ ఇచ్చారు. అయితే వీరు ముగ్గుర వన్డే జట్టులో భాగమయ్యారు. ఈ టూర్‌కు ఆసిస్ వన్డే, టీ 20 జట్టుకు స్టార్ ఆల్ రౌండర్ మిచిల్ మార్ష్ సారథ్యం వహించనున్నాడు. కాగా యువ ఆటగాడు కూపర్ కొన్నోలీకి తొలిసారి ఆస్ట్రేలియా జట్టులో చోటు దక్కింది. అదేవిధంగా యువ సంచలనం ఫ్రైజర్ మెక్‌గర్క్‌కు వన్డే, టీ 20 జట్టులో చోటు దొరికింది. కాగా స్కాట్లాండ్, ఇంగ్లండ్‌తో టీ 20లకుగాను ప్రకటించిన ఆస్ట్రేలియా టీమ్‌లో మిచిల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్‌లెట్, కూపర్ కొన్నె లీ, టీమ్ డేవిడ్, నాథన్ ఎల్లిస్, జేక్ ఫ్రిజర్-మెక్‌గుర్క్, కామెరాన్ గ్రీస్, ఆరోన్ హార్డీ, జోష్ హాజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, స్పెన్సర్ జాన్సన్, మార్కస్ స్టోయినిస్, ఆడమ్ జంపా ఉన్నారు. ఇక ఇంగ్లండ్‌తో వన్డేలకు ప్రకటించిన ఆస్ట్రేలియా జట్టులో మిచ్ మార్ష (కెప్టెన్), సీస్ అబాట్, అలెక్స్ కారీ, నాథన్ ఎల్లిస్, జేక్ ఫ్రేజర్-మెక్‌గుర్క్, ఆరోస్ హార్డీ, కామెరాన్ గ్రీస్, జోష్ హాజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, స్పెన్సర్ జాన్సన్, మార్కస్ లాబుస్చాగ్నే-గ్లెస్ మాక్స్‌వెల్, మాథ్యూ షార్ట్, స్టీవ్ స్మిత్, మిచెల్ స్టార్క్, ఆడమ్ జంపా ఉన్నారు.

## ఆస్ట్రేలియా పర్యటనకు మహిళా టీమ్ ఖరారు

### భారత్ జట్టులో తెలుగు ప్లేయర్స్ షబ్నమ్, యశశ్రీ

ఢిల్లీ: వచ్చే నెలలో ఆస్ట్రేలియాలో పర్యటించనున్న టీమిండియా మహిళల ఎ జట్టు ఖరారైయింది. ఆస్ట్రేలియా ఎ మహిళల క్రికెట్ జట్టుతో సిరీస్‌లో పాల్గొనే భారత్ మహిళల ఎ జట్టును భారత్ క్రికెట్








కంట్రోల్ బోర్డుకు చెందిన సెలక్టర్లు ప్రకటించారు. 18 మంది సభ్యులతో కూడిన భారత్ ఎ జట్లుకు కేరళకు చెందిన ఆఫ్ స్పిన్నర్ మిన్ను మణి కెప్టెన్‌గా వ్యవహరించనుంది.

ఈ ఎ జట్టులో హైదరాబాద్ అమ్మాయి సొప్పదండి యశశ్రీ, ఆంధ్రప్రదేశ్ పేస్ బౌలర్ షబ్నమ్ షకీల్‌కు స్థానం కల్పించారు. అగస్టు 7వ తేదీ నుండి 25వ తేదీ వరకూ జరిగే ఈ సిరీస్‌లో ఆస్ట్రేలియా మహిళల ఎ జట్టుతో టీమిండియా మహిళల ఎ జట్టు 3 టీ 20లు, 3 వన్డేలు, 1 నాలుగు రోజుల మ్యాచ్ ఆడనుంది. భారత ఎ మహిళల జట్టులో మిన్న మణి (కెప్టెన్), శ్వేత సెహ్రావత్ (వైస్ కెప్టెన్), ప్రియా పూనియా, శుభ సతీశ్, తేజల్ హసబ్నస, కిరణ్ నవ్‌గిరే, సజన, ఉమా చెత్రి (వికెట్ కీపర్), శిప్రా గిరి (వికెట్ కీపర్), రాఘవి బిష్త్, సైకా ఇషాక్, మన్నత్ కశ్యప్, తనుజా కన్వర్, ప్రియా మిశ్రా, మేఘన సింగ్, సయాలీ సట్గరే, షబ్నమ్ షకీల్, యశశ్రీ ఉన్నారు.

ఆట



## కోపా అమెరికా కప్ విజేత అర్జెంటీనా

**ఢిల్లీ:** కోపా అమెరికా ఫుట్ బాల్ టోర్నీ-2024 విజేతగా అర్జెంటీన నిలిచింది. భారత కాలమానం ప్రకారం సోమవారం ఉదయం జరిగిన ఫైనల్లో కొలంబియాను 1-0 తేడాతో ఓడించిన అర్జెంటీనా, 16వ సారి కోపా అమెరికా కప్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. ఈ మ్యాచ్ ఆఖరి వరకూ ఉత్కంఠ భరితంగా సాగింది. నిర్ణీత సమయంలో మ్యాచ్ ఫలితం తేలకపోవడంతో 30 నిముషాలు అదనపు సమయం కేటాయించారు. ఎక్స్‌ట్రా సమయం కూడా ముగుస్తుండడంతో ఈ మ్యాచ్ ఫెనాల్టీ షూట్ అవుట్‌కు దారి తీస్తుందని అందరూ భావించారు. సరిగ్గా ఇదే సమయంలో అర్జెంటీనా సబ్‌స్టిట్యూట్ స్ట్రైకర్ లౌటారో మార్టినెజ్ అద్భుతం చేశాడు. 112వ నిముషంలో గోల్ కొట్టిన మార్టినెజ్ తన జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు. మిగిలిన 8 నిముషాల్లో కొలంబియా గోల్ సాధించలేకపోవడంతో అర్జెంటీనా టైటిల్‌ను ఎగరేసుకుపోయింది. కాగా అర్జెంటీనా ఫుట్ బాట్ స్టార్, కెప్టెన్ లియోనెల్ మెస్సీకి ఇదే ఆఖరి కోపా అమెరికా కావడం గమనార్హం. దీంతో అతడికి తన సహచరులు అద్భుతమైన విజయంతో వీడ్కోలు పలికారు. ఈ మ్యాచ్‌లో గాయపడిన మెస్సీ మ్యాచ్ మధ్యలోనే మైదానాన్ని వీడాడు. అనంతరం కన్నీరు పెట్టుకున్నాడు.



## యూరో ఛాంపియన్స్‌గా స్పెయిన్

### నాల్గోసారి ముద్దాడిన ట్రోఫీ.. 2-1 తేడాతో ఇంగ్లండ్ ఓటమి

**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక యూరో ఫుట్ బాల్ కప్-2024 ఛాంపియన్స్‌గా స్పెయిన్ జట్టు నిలిచింది. చివరి వరకూ ఉత్కంఠ భరితంగా సాగిన ఈ ఫైనల్స్‌లో ఇంగ్లండ్‌ను 2-1 తేడాతో స్పెయిన్ జట్టు ఓడించింది. దీంతో నాలుగో సారి యూరో కప్ టోర్నీని ముద్దాడిన టీమ్‌గా స్పెయిన్ నిలిచింది. ఈ విజయంలో ప్రధానంగా మైకెల్ ఓయర్జాబల్ కీలక పాత్ర పోషించాడు. ఆఖరి నిముషం వరకూ హై ఓల్టేజ్ స్థాయిలో సాగిన ఫైనల్ పోరులో 86వ నిముషంలో గోల్ కొట్టిన ఓయర్జాటల్ స్పెయిన్‌కు అద్భుతమైన విజయాన్ని అందించాడు. ఈ ఫైనల్ మ్యాచ్ ఫస్ట్ హాఫ్ నీవా నేనా అన్నట్లు సాగింది. ఇరు జట్లు కూడా తొలి అర్థ భాగంలో ఒక్క గోల్ కూడా సాధించ లేకపోయాయి. ఫస్ట్ హాఫ్ ముగిసే సమయానికి స్పెయిన్, ఇంగ్లండ్ జట్లు 0-0గా నిలిచాయి.ఆ తర్వాత సెకండనహాఫ్‌లో 46వ నిముషంలో నికో విలియమ్స్ అద్భుత మైన గోల్‌తో స్పెయిన్ ఖాతా తెరిచాడు. ఇంగ్లండ్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నప్పటికీ గోల్ సాధించడంలో విఫమైంది. ఈ క్రమంలో మ్యాచ్ 60వ నిముషంలో ఇంగ్లండ్ కెప్టెన్ హ్యారీ కేన్ బయటకు వెళ్లిపోయాడు. అతడి స్థానంలో ఎమీ ఫైనల్ హీరో వాట్కిన్స్ వచ్చాడు. అతడు వచిచనా కూడా ఫలితం మాత్రం మారలేదు. ఇంగ్లీష్ జట్టు నిరాశలో కూరుకుపోయిన వేళ మిడ్ ఫీల్డర్ కోల్ పామర్ 73వ నిముషంలో సంచలన గోల్‌తో తమ జట్టుకు తొలి గోల్‌ను అందించాడు. దంతో ఇరు జట్ల స్కోర్లు 1-1తో సమమయ్యాయి. మళ్లీ ఇంగ్లండ్ కమ్‌బ్యాక్ ఇవ్వడంతో స్పెయిన్ కాస్త ఒత్తిడికి గురైంది. అయితే సెకెండ్ హాఫ్ సమయం ముగుస్తున్నప్పటికీ గోల్ మాత్రం ఇరు జట్లు సాధించ లేకపోయాయి. దీంతో ఫెనాల్టీ షూటౌట్ తప్పదని అంతా భావించారు. కానీ మ్యాచ్ 86వ నిముషంలో ఓయర్జాబల్ సూపర్ గోల్‌తో స్పెయిన్‌కు చారిత్రాత్మక విజయాన్ని అందించాడు. స్పెయిన్‌కు ఇది నాలుగో యూరో కప్ టైటిల్ కావడం విశేషం. కాగా 1964, 2008, 2012 యూరో కప్ టైటిల్స్‌ను స్పెయిన్ సొంతం చేసుకుంది.

# బడ్జెట్‌పైనే వేతన జీవుల ఆశలు..

**న్యూఢిల్లీ, జులై 15:** ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్10 (13ఎ) ప్రకారం వేతన జీవులు మునుపటి సంవత్సరంలో చెల్లించిన ఇంటి అద్దెపై పన్ను మినహాయింపును కోరే అవకాశం ఉంది. వేతనంలో హెచ్‌ఆర్‌ఎ భాగమై ఉంటేనే దీనికి అర్హులు. ఆదాయపు పన్ను నిబంధనలు 1962 లోని రూల్ 2ఎ ప్రకారం హెచ్‌ఆర్‌ఎ మినహాయింపు మొత్తాన్ని నిర్ణయిస్తారు. ప్రస్తుత హెచ్‌ఆర్‌ఎ మినహాయింపు పరిమితిని చాలా కాలం క్రితం నిర్ణయించారు. మెట్రో, మెట్రోయేతర నగరాల్లో అద్దె చెల్లింపులు విపరీతంగా పెరగడం వల్ల ఈ మినహాయింపును ఈ సారి కేంద్ర బడ్జెట్లో క్రమబద్ధీకరించాలని వేతన జీవులు కోరుతున్నారు. ప్రస్తుతం మెట్రో నగరాలైన చెన్నై,




ముంబై, కోల్‌కతా, ఢిల్లీలో మూల వేతనంలో 50 శాతంపై హెచ్‌ఆర్‌ఎ మినహాయింపు కోరవచ్చు. బెంగళూరు, అహ్మదాబాద్, పుణె వంటి ఇతర పెద్ద నగరాల్లో ఇది 40శాతంగా కొనసాగుతోంది. అద్దె భారం భారీగా పెరిగిన నేపథ్యంలో 50శాతం పరిమితిని అన్ని నగరాలకు వర్తింపచేయాలనే డిమాండ్ బలంగా వినిపిస్తోంది. మరోవైపు అద్దె చెల్లింపుల నుంచి మూల వేతనంలో 10శాతాన్ని తీసివేయగా వచ్చిన మొత్తాన్ని మినహాయింపు వర్తించే మొత్తం పెరుగుతుంది. వీటితో పాటు కొత్త పన్ను విధానంలోనూ హెచ్‌ఆర్‌ఎ మినహాయింపును అనుమతించాలని కోరుతున్నారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ఈ నెల 22 నుంచి ఆగస్టు 12 వరకు జరగనున్నాయి. 23న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. 22న ఆర్థిక సర్వేను సభకు సమర్పిస్తారు. ఈ యేడాది ఎన్నికల సంవత్సరం కావడంతో ఫిబ్రవరి 1న 2024-25కి సంబంధించిన ఓటాన్ అకౌంట్ ప్రవేశపెట్టారు. ఇప్పుడు పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. భారత్‌ను ప్రపంచ దేశాలతో పోటీపడేలా ముందుకు నడిపించడమే ఈ సారి తన లక్ష్యమని ప్రధాని మోడీ ఇప్పటికే ప్రకటించిన నేపథ్యంలో కొత్త బడ్జెట్‌పై అన్ని వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

## రుణ వడ్డీరేట్లు పెంచిన ఎస్‌బిఐ

**న్యూఢిల్లీ, జులై 15:** దేశీయ అతిపెద్ద బ్యాంకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా నిధుల వ్యయం ఆధారిత రుణ వడ్డీరేట్లను పెంచుతున్నట్లు సోమవారం వెల్లడించింది. కొన్ని కాలపరిమితులపై ఎంసిఎల్‌ఆర్‌ను 10 బేసిస్ పాయింట్ల వరకు పెంచింది. సవరించిన రేట్లు సోమవారం నుంచే అమలయ్యాయి. యేడాది కాలవ్యవధి గత ఎంసిఎల్‌ఆర్‌ను 8.75శాతం నుంచి 8.85శాతానికి, ఆరు నెలల కాలవ్యవధికి 8.65 శాతం నుంచి 8.75 శాతానికి, రెండేళ్లకు 8.85 శాతం నుంచి 8.95 శాతానికి, మూడేళ్ల కాలపరిమితి 8.95శాతం నుంచి 9 శాతానికి ఎస్‌బిఐ పెంచింది. దీంతో ఎంసిఎల్‌ఆర్ ఆధారిత లోన్ల ఇఎంఐలు మరింత భారం కానున్నాయి. ఎస్‌బిఐ ఆటో రుణాలు ఒక సంవత్సరం, వ్యక్తిగత రుణాలు 2 సంవత్సరాల ఎంసిఎల్‌ఆర్‌కు అనుసంధానించి ఉన్నాయి. ఎంసిఎల్‌ఆర్ అనేది ప్రామాణిక రుణ రేటు. నిధుల సేకరణకు బ్యాంకులకు అయ్యే వ్యయం, నిర్వహణ వ్యయం, క్యాష్ రిజర్వు రేషియో (సిఆర్‌ఆర్), కాలపరిమితి, ప్రీమియంలను పరిగణలోకి తీసుకుని ఎంసిఎల్‌ఆర్‌ను లెక్కిస్తారు. బ్యాంకులు ఎంసిఎల్‌ఆర్ కంటే తక్కువకు రుణం అందించే అవకాశం ఉండదు. వివిధ కాలపరిమితులకు ఎంసిఎల్‌ఆర్ వేర్వేరుగా ఉంటుంది. ఎస్‌బిఐ ప్రస్తుతం గృహ రుణాలను ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్ లెండింగ్ రేట్స్ ఆధారంగా ఇస్తోంది. దీంట్లో మాత్రం ఎలాంటి సవరణలు చేయలేదు. ప్రస్తుతం ఈ ఇబిఎల్‌ఆర్ 9.15శాతం ప్లస్ సిఆర్‌పి ప్లస్ బిఎస్‌పి వద్ద స్థిరంగా ఉంచింది. ప్రస్తుతం ఎస్‌బిఐ హోంలోన్ వడ్డీరేటు 8.50శాతం నుంచి 9.65శాతం మధ్య కొనసాగుతోంది. సిబిల్ స్కోర్ సహా ఇతర అర్హతలను బట్టి ఇది మారుతుంది.

## రిటైల్ డిజిటల్ చెల్లింపులు రూ.584 లక్షల కోట్లు!




**న్యూఢిల్లీ, జులై 15:** దేశవ్యాప్తంగా డిజిటల్ చెల్లింపులు అత్యంత వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో రిటైల్ డిజిటల్ చెల్లింపు 2030 నాటికి ప్రస్తుతం కంటే రెట్టింపు స్థాయిలో ఏడు లక్షల కోట్ల డాలర్లు అంటే రూ.584.6 లక్షల కోట్లకు చేరుకునే అవకాశం ఉందని కెయిర్నె, అమెజాన్ పే సంయుక్త అధ్యయనం పేర్కొంది. 'హౌ అర్బన్ ఇండియాపేస్' పేరుతో విడుదల చేసిన నివేదికలో డిజిటల్ చెల్లింపుల అవకాశాలు వినియోగదారుల కొనుగోళ్ల ధోరణిలో సమగ్ర మార్పులకు ఎలా దారి తీశాయనే అంశాలను పేర్కొంది. డిజిటల్ చెల్లింపుల పెరుగుదల కారణంగా ఇ-కామర్స్ రంగం 2022లో రూ.6.3 లక్షల కోట్ల నుంచి 2030 నాటికి రూ.6.7 లక్షల కోట్లకు చేరనుంది. డిజిటల్ చెల్లింపుల మద్దతుతో ఈ రంగం యేటా 21 శాతం పెరుగుతుందని అంచనా. గడచిన ఐదేళ్లలోనూ రిటైల్ డిజిటల్ చెల్లింపులు గణనీయంగా పుంజుకున్నాయి. 2012-18లో రూ.25 లక్షల కోట్ల నుంచి 2023-24లో రూ.300 లక్షల కోట్లకు పెరగడం విశేషం. 2030 నాటికి ఇది రూ.584 లక్షల కోట్లను దాటనుందని నివేదిక అంచనా వేస్తోంది. దీనికి యుపిఐ వ్యవస్థ కీలక మద్దతుగా ఉండనుంది. ముఖ్యంగా కార్డులు, డిజిటల్ వ్యాలెట్ సహా ఇతర సాధనాలు ఎక్కువ వినియోగంలోకి రానున్నాయి. ప్రస్తుతం ఇవి డిజిటల్ లావాదేవీల్లో 10శాతం వాటా కలిగి ఉన్నాయి. ముఖ్యంగా డిజిటల్ చెల్లింపులు ఇప్పుడు చిన్న పట్టణాలకు కూడా విస్తరించాయి. ఈ పట్టణాల్లోని ప్రజలు తమ రోజు వారీ లావాదేవీల్లో 65శాతం డిజిటల్‌గానే జరుగుతున్నాయని చెబుతున్నారు. పెద్ద నగరాల్లో ఇది 75శాతం వరకు ఉంది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 15:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండో సెషన్‌లో లాభాలను దక్కించుకున్నాయి. విదేశీ ఇన్వెస్టర్లు పెట్టుబడులు, దిగ్గజ రంగాల షేర్లలో కొనుగోళ్లతో సోమవారం ఆద్యంతం సూచీలు లాభాల్లోనే కదలాడాయి. అయితే త్రైమాసిక ఫలితాల సీజను మొదలు కావడంతో పాటు టోకు ద్రవ్యోల్బణ గణాంకాలపై దృష్టిపెట్టిన ఇన్వెస్టర్లు కొంత అప్రమత్తత పాటించారు. దీంతో సూచీలు స్వల్ప లాభాలకే పరిమితమయ్యాయి. చివరికి సెన్సెక్స్ 145.52 పాయింట్ల లాభంతో 80,664.86 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 84.50 పాయింట్లు పెరిగి 24,586.70 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 9 పైసలు తగ్గి రూ.83.60గా ముగిసింది. ఐటి మినహా దాదాపు అన్ని రంగాల షేర్లు రాణించాయి. నిఫ్టీలో ఒఎన్‌జిసి, శ్రీరామ్‌ఫైనాన్స్, ఎస్‌బిఐలైఫ్ ఇన్సూరెన్స్, బజాజ్ ఆటో, ఎస్‌బిఐ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎల్‌టిఐ మైండ్‌ట్రీ, ఏసియన్ పెయింట్స్, గ్రాసిమ్ ఇండస్ట్రీస్, టాటా స్టీల్, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.



## శాన్‌స్టార్ రూ.510 కోట్ల సమీకరణ..

**ముంబై, జులై 15:** శాన్‌స్టార్ లిమిటెడ్ ఐపిఒ ఈ నెల 19-23 తేదీల్లో జరగనుంది. రూ.510.15 కోట్లు సమీకరించాలన్నది లక్ష్యం. 4.18 కోట్ల కొత్త షేర్ల జారీ ద్వారా రూ.397.10 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ (ఒఎఫ్ఎస్)లో 1.19 కోట్ల షేర్ల విక్రయం ద్వారా రూ.113.05 కోట్లు సేకరించనుంది. ఈ ఇష్యూకు ధరల శ్రేణి రూ.90-05. రిటైల్ ఇన్వెస్టర్లు రూ.14,250తో కనీసం 150 షేర్లకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ ఐపిఒ ద్వారా సమీకరించిన నిధుల్లో రూ.181.55 కోట్లు కంపెనీ తయారీ సామర్థ్యం పెంపునకు కావాల్సిన మూలధన వ్యయం కింద ఉపయోగించుకోనున్నట్లు శాన్‌స్టార్ లిమిటెడ్ తెలిపింది. మరో రూ.100 కోట్లు రుణ చెల్లింపులకు వినియోగించుకోనుంది. మరికొన్ని నిధులను సాధారణ కార్పొరేట్ అవసరాలకు వాడుకోనుంది. అహ్మదాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీ మొక్కల ఆధారిత ప్రత్యేక ఉత్పత్తులను తయారుచేస్తోంది. ఆహార పదార్థాల్లో అదనపు రుచి, పోషకాల కోసం కావాల్సిన స్టెబిలైజర్లు, స్వీటెనర్లు, థికెనింగ్ ఏజెంట్లు సహా వివిధ రకాల వస్తువులను అందచేస్తుంటుంది. మహారాష్ట్రలోని ధూలె, గుజరాత్‌లోని కచ్ ప్రాంతంలో శాన్‌స్టార్ లిమిటెడ్‌కు తయారీ కేంద్రాలున్నాయి. రోజు 1100 టన్నుల తయారీ సామర్థ్యం ఉంది. కంపెనీ తమ ఉత్పత్తులను ప్రపంచవ్యాప్తంగా 49 దేశాలకు ఎగుమతి చేస్తోంది. భారత్‌లో 22 రాష్ట్రాల్లో పంపిణీ చేస్తోంది. 2021-22లో రూ.504.40 కోట్లుగా ఉన్న కంపెనీ కార్యకలాపాల ఆదాయం 2023-24 నాటికి రూ.1067.27 కోట్లకు పెరిగింది. అదే సమయంలో పన్నేతర లాభం రూ.15.92 కోట్ల నుంచి రూ.66.77 కోట్లకు చేరింది. ఈ కంపెనీ షేర్లు బిఎస్ఇ, ఎన్ఎస్ఇ ఎక్స్ఛేంజీల్లో నమోదు కానున్నాయి.




# వాణిజ్యం

## జొమాటో, స్విగ్గీ ప్లాట్‌ఫామ్ ఫీజు పెంపు

**న్యూఢిల్లీ, జులై 15:** ఫుడ్ డెలివరీ యాప్‌లు జొమాటో, స్విగ్గీ ప్లాట్‌ఫామ్ ఫీజును పెంచాయి. ఢిల్లీ, బెంగళూరు వంటి డిమాండ్ ఉన్న నగరాల్లో ఇకపై రూ.6వసూరు చేయనున్నాయి. ఇప్పటి వరకూ ఈ ఫీజు రూ.5గా ఉంది. దీంతో 20శాతం పెంచినట్లయింది. బెంగళూరులో ప్లాట్‌ఫామ్ ఫీజును స్విగ్గీ రూ.7గా పేర్కొంది. రాయితీ తర్వాత దాన్ని రూ.6కు తగ్గించింది. జొమాటో, స్విగ్గీ ఇలా ప్లాట్‌ఫామ్ ఫీజులను పెంచడం ఇది తొలిసారేమీ కాదు. ఈ రెండు కంపెనీలు ఈ తరహా ఫీజును 2023లో ప్రవేశపెట్టాయి. రూ.2తో దీన్ని ప్రారంభించాయి. క్రమంగా పెంచుతూ వచ్చాయి. ఏప్రిల్‌లో జొమాటో 25శాతం పెంచి రూ.5 చేసింది. ఢిల్లీ, బెంగళూరు, ముంబై, హైదరాబాద్, లక్నో నగరాలకు ఈ పెంపును




వర్తింపచేసింది. వేగవంతమైన డెలివరీ కోసం ప్రియారిటీ ఫీజు పేరిట జొమాటో ప్రత్యేక రుసుమును కూడా వసూలు చేస్తోంది. ఒక్కో ఆర్డర్‌పై పొందే ఆదాయాన్ని పెంచుకోవడం కోసం ఫుడ్ డెలివరీ యాప్‌లు ఈ ఫీజును ప్రవేశపెట్టాయి. ప్రస్తుతం మార్కెట్లో జొమాటో, స్విగ్గీలదే పైచేయి. ఈ నేపథ్యంలో క్రమపద్ధతిలో ఫీజును పెంచుతూ మార్కెట్ వర్గాల స్పందనను పసిగడుతున్నాయి. తద్వారా ఆదాయంతో పాటు లాభాలను పెంచుకునేందుకు యత్నిస్తున్నాయి. జొమాటో, స్విగ్గీలకు చెందిన క్విక్ కామర్స్ వేదికలైన బ్లింకిట్, ఇన్‌స్టామార్ట్ కూడా హ్యాండ్లింగ్ ఛార్జీల పేరిట ఫీజు వసూలు చేస్తున్నాయి. బెంగళూరులో బ్లింకిట్ ఒక్కో ఆర్డర్‌పై రూ.4, ఇన్‌స్టామార్ట్ రూ.5 వసూలు చేస్తోంది. ఢిల్లీలో ఈ ఛార్జీలు వరుసగా రూ.16, రూ.5గా ఉన్నాయి.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.